నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 120

శనివారం | 24 ఫిబ్రవరి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, శుక్ల పక్ష తిథి : నవమి రా.7.57, రోహిణి ఉ.9.15, వర్జ్యం మ.2.27 నుంచి 3.57 వరకు, రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.6.00 నుంచి 7.36 వరకు, సూర్యోదయం : ఉ.6.42 గం; సూర్యాస్తమయం: సా. 6.17 గం.

ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

• కెనడా, భారత్ కలసి ఉగ్రవాదంపై పోరాడాలి: మోడీ • ప్రాంతీయ సమగ్రతను సవాలు చేస్తే సహించం • ట్రూడోను చూడగానే ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న మోడీ • తుది దశకు ట్రూడో పర్యటన • న్యూఢిల్లీలో కాలు పెట్టిన కెనడా ప్రధాని • స్వాగతం పలికిన ప్రధాని • 'మై డియర్ ఫ్రెండ్' అంటూ ఎల్లా గ్రేస్‌ను దగ్గరకు తీసుకున్న నరేంద్ర మోడీ • రాష్ట్రపతి భవన్ వద్దకు కెనడా పీఎం • జస్టిన్ ట్రూడోకు సైనిక వందనం • ఆయన పిల్లలందరికీ షేక్ హ్యాండ్ ఇచ్చిన నరేంద్ర మోడీ • ఆపై గ్రూప్ ఫోటో • సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడిన ప్రధానులు



ప్రధాని నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక చర్చల అనంతరం ఇరువురు నేతలు సంయుక్త మీడియా కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కెనడా, భారత్ రెండు దేశాలకూ ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని మోడీ అన్నారు. ఇరు దేశాలు కలసి ఉగ్రవాదంపై పోరా డాలని పేర్కొన్నారు.



న్యూఢిల్లీ : అలాగే తమ దేశ సార్వభౌ మత్వాన్ని, ప్రాంతీయ సమగ్రతను సవాలు చేసే వారిని ఏమాత్రం సహించబోమని మోడీ నొక్కి చెపా రు. ఖలిస్థాన్ ఉగ్రవాది జస్పాల్ అత్వాల్‌ను ట్రూడో తో విందుకు ఆహ్వానించిన నేపథ్యంలో మోడీ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. రాజకీయ లక్ష్యాల కోసం మతాన్ని దుర్వినియోగం చేయడాన్ని ఏమాత్రం ఆమోదించ బోమని, అలాంటి వాటికి ఇక్కడ స్థానం లేదని మోడీ వెల్లడించారు. ప్రత్యేక ఖలిస్థాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న సిక్కు ఉగ్రవాదులకు కెనడా ఆశ్రయమిస్తోందని భారత్ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మోడీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ట్రూడో మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం కొనసాగాలని కోరుకుంటున్నానని చెప్పారు. వాణిజ్య సహకారంలో కెనడాకు భారత్ నమ్మకమైన భాగస్వామి అని, సరిహద్దులు దాటి కొత్త వ్యాపార అవకాశాల కోసం ఎదురుచూస్తున్నామని మిగతా 6లో


విజయవంతమైన ధనుష్



• అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన ధనుష్ • బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన భారత్ • ఒడిశా తీరంలో 'ధనుష్' పరీక్ష

వివరాలు 6లో

ఐదేళ్ల చిన్నారులకు బాల ఆధార్



• బయోమెట్రిక అవసరం లేదు • స్పష్టం చేసిన యూఐడీఏఐ • ఐదేళ్ల తరువాతే ఐరిస్

వివరాలు 5లో

కమల్ పార్టీ విధి విధానాలు ఖరారు



• ఓట్లకు ఎన్నటికీ నోట్లివ్వం • ప్రమాదకరంగా రాజకీయ వ్యవస్థ • మీడియాతో మాట్లాడిన కమల్ హాసన్

వివరాలు 11లో

రాజ్యసభ ఎన్నికలకు మోగిన నగారా

• రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల • 16 రాష్ట్రాల్లో 58 స్థానాలకు ఎన్నికలు • ఏపీ, టీఎస్‌లలో ముగియనున్న ముగ్గురు సభ్యుల సభ్యుల పదవీ కాలం • ఉత్తర ప్రదేశ్‌లో అత్యధికంగా 9 స్థానాలు ఖాళీ • ఈ స్థానాల భర్తీకి మార్చి 23న ఓటింగ్ • అదే రోజున ఓట్ల లెక్కింపు • మార్చి 5న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ • 12 వరకూ దరఖాస్తుల స్వీకరణ • 15లోగా దరఖాస్తుల ఉపసంహరణ



న్యూఢిల్లీ: రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను శుక్రవారం ప్రకటించింది. మొత్తం 16 రాష్ట్రాల్లో 58 స్థానాలకు ఎన్నికల నిర్వహణకు వీలుగా ఈసీ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఏపీ, తెలంగాణల్లో ముగ్గురు సభ్యుల పదవీ కాలం త్వరలోనే ముగియనుంది. ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 9 స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఈ స్థానాలను భర్తీ చేయడానికి మార్చి 23న ఓటింగ్ నిర్వహించనున్నారు. అదే రోజున ఓట్ల లెక్కింపు జరగనుంది. మార్చి 5న ఇందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. మార్చి 12 వరకూ దరఖాస్తులను స్వీకరిస్తారు. మరుసటి రోజు దరఖాస్తులను పరిశీలిస్తారు. మార్చి 15లోగా దరఖాస్తులను ఉపసంహరించుకునే వీలుంది. పదవీ కాలం ముగిసిన 58 స్థానాలతోపాటు గతేడాది పదవికి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన కేరళ ఎంపీ వీరేంద్రకుమార్ స్థానానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. తెలంగాణలో 3 స్థానాలు, ఏపీ 3, బీహార్ 6, ఛత్తీస్‌గఢ్ 1, ఉత్తరాఖండ్ 1, పశ్చిమబెంగాల్ 5, ఒడిశా 3, జార్ఖండ్ 2, గుజరాత్ 4, హర్యానా 1, హిమాచల్‌ప్రదేశ్ 1, కర్ణాటక 4, మధ్యప్రదేశ్ 5, మహారాష్ట్ర 6, ఉత్తరప్రదేశ్‌లో 10 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. పదవీకాలం ముగుస్తున్న రాజ్యసభ సభ్యుల్లో తెలంగాణ నుంచి రాపోలు ఆనందభాస్కర్(కాంగ్రెస్), సీఎం రమేష్ (టీడీపీ) ఉండగా, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి (కాంగ్రెస్) మృతితో మరో స్థానంలో ఖాళీగా ఏర్పడింది. ఏపీ నుంచి చిరంజీవితో పాటు దేవేందర్ గౌడ్, రేణుకాచౌదరి ఉన్నారు.

ఆధార్ ఉంటేనే పాస్‌బుక్

• దేశంలో మరెక్కడా లేని విధంగా • తెలంగాణలో భూ రికార్డుల ప్రక్షాళన జరిగింది • మార్చి 11 రోజునే పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ చేయాలి • ఎలాంటి పొరపాట్లూ లేకుండా కొత్త పాస్ పుస్తకాలు • పాస్ పుస్తకాలు ఆధార్‌తో అనుసంధానం చేయాలి • ఆధార్ లింక్ చేయడానికి కొంత మంది ముందుకు రావడం లేదు • ఇప్పటికైనా వారు ఆధార్ నమోదు చేయించుకోవాలి • లేనట్లయితే అట్టి భూములను బినామీ ఆస్తులుగా గుర్తించాల్సి వస్తుంది • సాధ్యమైనంత త్వరగా పంపిణీ చేపట్టాలి • పాస్ పుస్తకాల పంపిణిపై ప్రగతి భవన్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేసిన సీఎం కేసీఆర్



ఎటువంటి పొరపాట్లు లేకుండా కొత్త పాస్ పుస్తకాలను పట్టాదారులకు అందించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశిం చారు. ఇతర పట్టాదారులతో పాటుగానే అసైన్డ్ భూములు కలిగిన వారికి కూడా ఖచ్చితంగా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఆదేశించారు. అసలు లబ్దిదారుల స్వాధీనంలో ఉన్న భూములను గుర్తించి, వాటి యాజమా న్యంపై స్పష్టతనివ్వాలని, వారి పేరు మీద పాస్ పుస్తకాలు తయారు చేయాలని ఆదేశించారు. కొత్త పాస్ పుస్తకాల పంపిణీపై ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించారు.

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. కొత్త పాస్ పుస్తకాల పంపిణీపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పాస్ పుస్తకాల్లో ఎలాంటి పొర పాట్లు లేకుండా ప్రతీ ఎంట్రీని ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి తొందరపాటు అవసరం లేదని సిఎం చెప్పారు. వ్యవసాయ భూమి కలిగిన రైతుకు అదే గ్రామంలో వ్యవసాయేతర భూమి ఉంటే, ఆ వివరాలు కూడా పాస్ పుస్తకంలో నమోదు చేయాలని, అందుకోసం అదనపు కాలమ్ పెట్టాలని సిఎం ఆదేశించారు. పాస్ పుస్తకానికి ఆధార్ కార్డు నెంబరు కూడా ఖచ్చితంగా అను సంధానం చేయాలని చెప్పారు. మార్చి 11 రోజునే పట్టాదారు పాస్‌పుస్తకాలన్నీ పంపిణీ చేసి తీరాలనే తొందరలో పొరపాట్లు జరగ డానికి ఏమాత్రం ఆస్కారం ఇవ్వవద్దని, అసైన్డ్ దారులకు సంబంధించిన పాస్ పుస్తకాల ముద్రణ కూడా పూర్తి కావడంతో పాటు, పాస్ పుస్తకంలో నమోదయ్యే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడానికి కొంత సమయం తీసుకున్నా అభ్యంతరం లేదని సిఎం స్పష్టం చేశారు. భూ రికార్డులకు ఆధార్ కార్డు లింక్ చేయడానికి కొంతమంది ముందుకు రావడం లేదని, ఇప్పటికైనా వారు ఆధార్ కార్డు నెంబర్ నమోదు చేయించుకోవాలని, లేనట్లయితే అట్టి భూములను బినామీ ఆస్తులుగా గుర్తించాల్సి వస్తుందని సిఎం వెల్లడించారు. దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళన జరిగింది. ఈ అనేక పీటముడులున్న ఈ క్లిష్టమైన పనిని రెవెన్యూ అధికార యంత్రాంగం రేయింబవళ్లు ఎంతో శ్రమకోడ్చి విజయవంతం చేశారు. వారికి ప్రత్యేక అభినందనలు. రికార్డుల ప్రక్షాళన తర్వాత వచ్చిన వివరాలన్నీ ధరణి వెబ్ సైట్ లో నమోదు చేసే పని జరుగుతున్నది. ఆ వివరాల ఆధారంగా కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. స్వంత భూమి కలిగిన రైతులతో పాటు ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమిని సాగు చేసుకుంటున్న రైతుల వివరాలు కూడా సేకరించాలి. వారికి కూడా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి. ఇందుకోసం మిగతా 6లో

2 నుంచి సినిమా హాళ్ల బంద్




11లో

• రేటు తగ్గింపుపై డీఎస్‌పీలతో చర్చలు విఫలం • వీపీఎఫ్ తగ్గింపునకు ససేమిరా అన్న డీఎస్‌పీలు • డైలమాలో కొత్త చిత్రాలు

సినీ ప్రియులకు ఇది తప్పకుండా చేదు వార్తే అవుతుంది. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు (డీఎస్‌పీలు) క్యూబ్, యూఎఫ్‌ఓ సంస్థల ప్రతినిధులతో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన సినీ నిర్మాతల జెఏసి శుక్రవారం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో మార్చి 2నుంచి సినిమా థియేటర్లు మూసివేయాలని నిర్మాతలు నిర్ణయించారు.

కాళేశ్వరానికి తొలగిన అడ్డంకి



• కాళేశ్వరం ప్రాజెక్టుపై దాఖలైన పిటిషన్ కొట్టివేత • స్వయంగా వెళ్లి వాదనలను పర్యవేక్షించిన హరీశ్ రావు • పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ తిరస్కరణ • సుప్రీంకోర్టు తీర్పుపై హరీష్‌రావు హర్షం

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : ఉత్తర తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను భారత అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. పిటిషన్‌ను దాఖలు చేసిన పిటిషనర్‌ను కోర్టు మందలించింది. ముంపు గ్రామాల్లో సరైన చర్యలు చేపట్టకుండా పనులు చేస్తున్నారని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై సుప్రీం శుక్రవారం విచారణ చేపట్టింది. చెన్నై బెంచ్ నుంచి ఢిల్లీకి ఎందుకు వచ్చారని పిటిషనర్‌ను కోర్టు ప్రశ్నించింది. ఫోరం హంటింగ్ చేస్తున్నారా అంటూ పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దాఖ లులోనే ఆలస్యం చేశారని కోర్టు పేర్కొంది. ఒక చోట కాకపోతే మరో చోటికి వస్తారా అంటూ చురకలంటించింది. కేసు విచారణకు అర్థం కాదంటూ, పిటి షనర్ ఆలోచన సరిగా లేదంటూ పిటిషన్‌ను కోర్టు మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

అంతా ఇంతే!



ఆయన కోదండరామ్ కదా అందుకే బాణం అడుగుతున్నాడేమో!

పడకేసిన సంక్షేమం



• బీసీ కార్పొరేషన్‌కు నిధుల కరవు? • ఆర్థికంగా చేయూతనిచ్చే పథకానికి • తూట్లు పొడుస్తున్న తెలుగు ప్రభుత్వాలు • ఫెడరేషన్లనూ పట్టించుకోని ప్రభుత్వాలు • ఏడాదిగా ఎదురు చూస్తున్న బీసీలు • సబ్సిడీ శాతాన్ని పెంచి చేతులెత్తేసిన తెలంగాణ సర్కార్ • అరకొర నిధుల విడుదలతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏపీ ప్రభుత్వం • తెలుగు ప్రభుత్వాల తీరుపై బీసీల ఆగ్రహం • వెంటనే నిధులిచ్చి ఆదుకోవాలని బీసీ సంఘాల డిమాండ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: బడుగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చర్యలు చేపడుతున్నామని చెబుతోన్న తెలుగు ప్రభుత్వాల మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయిందని బీసీ సంఘాలు మండిపడుతున్నాయి. ఇటు తెలంగాణలోనూ అటు ఆంధ్రప్రదేశ్ లోనూ సబ్సీడీ రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న లక్షలాదిమందిని ఆందోళనకు గురిచేసే విధంగా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎందుకంటే బీసీ కార్పొరేషన్, ఫెడరేషన్‌ల ద్వారా అందించే సబ్సీడీ రుణాల కోసం ధరఖాస్తు చేసుకొని ఏడాది గడిచినా, ఇంకా వాటిని విడుదల చేయకపోవడంతో బీసీలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు బీసీ కార్పొరేషన్‌లో నిధులు లేవంటూనే, మరోవైపు ప్రాజెక్టులకోసం వేల కోట్లు మంజూరు చేయడం పట్ల మండిపడుతున్నారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఏ పథకానికి మళ్లించారో? వెల్లడించాలని వారు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. పేదల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధిగా అభివర్ణించి, ఎన్నికల్లో హామీల వర్షం గుప్పించి, అధికారం చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం, తమ సామాజిక వర్గానికి చేసిందేమీ లేదని మండిపడుతున్నాయి. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మిగతా 6లో

ప్రత్యేక హోదాతో ఒరిగేది లేదని బాబు చెప్పిన మాటలేగా నేను చెప్పిన

విజయవాడ,సూర్యబ్యూరో: ప్రత్యేక హోదాతో ఒరిగేదేమీ లేదని ఆనాడు చంద్రబాబునాయుడు చెప్పిన మాటలనే తానిప్పుడు చెబుతున్నానని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యానించారు. హోదా అవసరం లేదని చెప్పిన చంద్రబాబు, ఆ మాటెత్తితే జైలుకు పంపుతానని అనలేదా? అని ప్రశ్నించారు.శుక్రవారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడిన ఆయన, హోదా వస్తే రూ. 3 వేల కోట్ల మేరకు మాత్రమే లబ్ధి కలుగుతుందని చంద్రబాబు స్వయంగా చెప్పారని గుర్తు చేస్తూ, అప్పట్లో హోదా ఉన్న రాష్ట్రాలకన్నా ఏపీకే ఎక్కువ వచ్చాయని కూడా చంద్రబాబు అన్నారని, ఇప్పుడు తాను అవే మాటలు చెబుతుంటే విమర్శిస్తున్నారని దెప్పిపొడిచారు. ఎందుకు మాట మారుస్తున్నారని చంద్రబాబును ప్రశ్నించలేని తెలుగుదేశం నేతలు, ఇప్పుడు తనపై విరుచుకుపడుతున్నారని సోము వీర్రాజు విమర్శించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులన్నీ సకాలంలోనే వచ్చాయని, వస్తున్నాయని, అయినా ఇప్పుడు కావాలనే బీజేపీపై విమర్శలు గుప్పిస్తున్నారని అన్నారు.అప్పట్లో విలేకరులే మమ్మల్ని కొట్టాలని చూశారు. ఓ వైపు సమన్యాయం, మరో వైపు సమైక్యవాదం అంటూ చంద్రబాబునాయుడు ఏపీ బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. నాడు విభజనకు తాను అనుకూలమేనని కేంద్రానికి చంద్రబాబు రాసిన లేఖను చూపించి పలు విమర్శలు గుప్పించారు. అప్పట్లో బీజేపీకి తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలు ఉన్నారే తప్ప, ఏపీలో ఒక్క ప్రజా ప్రతినిధి కూడా లేని పరిస్థితి ఉందని గుర్తు చేశారు. ఏపీ విభజనకు ముందున్న పరిస్థితిని గుర్తు చేసిన ఆయ న, చంద్రబాబువి ఏంటీ డబుల్ స్టాండర్డ్స్? కానీ, మేము... మీరందరూ మమ్మల్ని కొట్టడానికి సిద్ధపడ్డారు. పత్రికా మిత్రులు అందరూ కూడా.. ఎవరయ్యా మీరు? మీకు ఏముంది ఇక్కడ? మీరు వచ్చి విడిపోదామంటారా? అంటూ పడ్డారు.



పరిశ్రమలకు అత్యంత అనుకూలం

- మన విధానాన్ని భాగస్వామ్య సదస్సులో చాటుదాం
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చేవారికి రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా సత్వరం అనుమతులు ఇస్తున్న విధానాన్ని, మౌలిక వసతులు కల్పిస్తున్న తీరును ప్రపంచానికి తెలిసేలా విశాఖ భాగస్వామ్య సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. కియా కార్లు నుంచి ఫాక్స్‌కాన్ సెల్‌ఫోన్లు వరకు రాష్ట్రంలో తయారవుతున్న వివిధ ఉత్పత్తులను ఈసారి సదస్సులో ప్రదర్శించాలని చెప్పారు. ఈ 24 నుంచి 26 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆటోమైబైల్, ఏరోస్పేస్, డిఫెన్స్ పరిశ్రమల నమూనా ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్మార్ట్ పవర్ గ్రిడ్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, డిజరప్టివ్ టెక్నాలజీ, సోలార్ స్టోరేజ్ రంగాలకు చెందిన వారిని సదస్సులో భాగస్వాముల్ని చేయాలని నిర్దేశించారు. మన వంటలను, ఆహార పదార్థాలను, అరకు కాఫీని ప్రమోట్ చేసుకోవాల్సిన సమయం ఇదేనని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. సదస్సుకు విచ్చేసే అతిధులకు నేచురల్ ఫార్మింగ్ ఫుడ్ అందించడం ద్వారా రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని చెప్పారు. పెట్టుబడి లేని సహజ వ్యవసాయం గురించే దావోస్‌లో అంతా మాట్లాడారని, విశాఖ భాగస్వామ్య సదస్సు గురించి అలానే



చెప్పుకోవాలని అన్నారు. మన కూచిపూడి నృత్యంతో ఆహుతులను ఆకట్టుకోవాలని చెప్పారు. ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యానాయుడు చేతులమీదుగా సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభం కానుంది. మొత్తం జరిగే తొమ్మిది ప్లీనరీ సెషన్లకు కేంద్రమంత్రులు సురేష్ ప్రభు, ఎంజె అక్బర్, నితిన్ గడ్కరీ, అశోక్ గజపతిరాజు, వైఎస్ చౌదరి, ధర్మేంద్ర ప్రదాన్, హర్షవర్ధన్, రవిశంకర్ ప్రసాద్, విజయ్ గోఖలే, మనోజ్ సిన్హా, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అజయ్ కుమార్, నీతి ఆయోగ్ సీఈవో అమితాబ్ ఖాన్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ హాజరుకానున్నారు. అలాగే బంగ్లాదేశ్, కెనడా, జపాన్, జోర్డాన్, మయన్మార్, మారిషస్, మొరాకో, సింగపూర్, శ్రీలంక, టాంజానియా, థాయిల్యాండ్, యూఏఈ, జాంబియా దేశాలకు చెందిన మంత్రులు పాల్గొంటారు. 36 దేశాలకు చెందిన పారిశ్రామిక, వాణిజ్య ప్రముఖులు సదస్సుకు హాజరవుతారని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫిబ్రవరి 24వ తేదీ ఉదయం 10 గంటల నుంచి భాగస్వామ్య సదస్సులో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభంకానుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు చార్టింగ్ ఇండియాస్ గ్లోబల్ ఇంటిగ్రేషన్ స్ట్రాటజీ అంశంపై ప్రారంభ సదస్సు జరుగుతుంది. సాయంత్రం 4.45 గంటలకు సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ పేరుతో ప్లీనరీ సెషన్-1 నిర్వహిస్తుండగా, ఈ సెషన్‌లో మంత్రి నారా లోకేష్ ప్రారంభోపన్యాసం చేస్తారు. దీనికి ప్యానలిస్టులుగా ఏడీబీ కంట్రీ డైరెక్టర్ కెనిచి యొకోయామా, కియా మోటర్స్ ప్రెసిడెంట్ కుక్ హూన్ షిమ్ వ్యవహరిస్తారు. చివరి రోజు కార్యక్రమానికి సింగపూర్ మంత్రి ఎస్ ఈశ్వరన్, యూకే హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు బారోనెస్ సందీప్ వర్మ అతిధిగా రానున్నారు. అదే రోజు జరిగే స్పెషల్ ప్లీనరీలో ప్యానలిస్టుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు పండిట్ రవిశంకర్ పాల్గొంటారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో ఆటోమొబైల్, టూరిజం, ఏరోస్పేస్-డిఫెన్స్, టెక్స్‌టైల్స్, పునరుత్పాదక విద్యుత్, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్య పరికరాలు, ఎలక్ట్రానిక్స్ రంగాలపై సెషన్లు నిర్వహించడంతో పాటు కొరియా, జపాన్ దేశాల కోసం ప్రత్యేక సెషన్లు వున్నాయి. ఈసారి సెషన్ల నిర్వహణకు మొత్తం మూడు హాళ్లు సిద్ధం చేస్తుండగా, ఇందుకు సంబంధించి ఆకృతులను ముఖ్యమంత్రి పరిశీలించారు.

ప్రభుత్వంలో ఉంటూనే ముఖ్యమంత్రిని విమర్శిస్తారా?

సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



విజయవాడ,సూర్యబ్యూరో: తెలుగుదేశం ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూనే ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడమనేది ముమ్మాటికీ మోసమేనంటూ బీజేపీ నేతలపై సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాం మాధవ్ చెప్పినట్టు రాష్ట్ర బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఏపీకి ప్రత్యేక హోదా సాధన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ మంత్రులపై ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశానికి బీజేపీ చాలా అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. భారతదేశ పటంలో ఏపీని లేకుండా చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. దమ్ముంటే ఏపీ కేబినెట్ లో ఉన్న బీజేపీ మంత్రులు ఇద్దరూ వైదొలగాలని డిమాండ్ చేశారు.

తెలుగు జాతి ప్రతిష్ఠను జగన్ అంతర్జాతీయ స్థాయిలో మంటగలిపారు

టీడీపీ ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్



అమరావతి,సూర్యబ్యూరో: వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై టీడీపీ నేత, ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని పెంచేందుకు ప్రయత్నిస్తుంటే, జగన్ తెలుగు జాతి ప్రతిష్ఠను అంతర్జాతీయంగా మంటగలుపుతున్నారని ఆరోపించారు. తెలుగు జాతికి జగన్ తీవ్ర తలవంపులు తీసుకొచ్చారని విరుచుకుపడ్డారు. విశ్వసనీయత గురించి జగన్ ఉపన్యాసాలు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ప్రజా జీవితానికి ఆయన అనర్హుడని, ఆయన అవినీతికి అంతేలేదన్నారు. తవ్వినకొద్దీ ఆయన అవినీతి బయటపడుతూనే ఉందన్నారు. అటువంటి వ్యక్తి నీతి సూత్రాలు వల్లించడం, విశ్వసనీయత గురించి మాట్లాడడం సిగ్గుచేటైన విషయమన్నారు. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నాయుడు అహరహం కష్టపడుతుంటే జగన్ అడ్డుకోవడానికి చూస్తున్నారని పయ్యావుల దుయ్యబట్టారు.

పార్లమెంట్‌లో ఉండే పోరాడతాం

ఎంపీ తోట నరసింహం

రాజమహేంద్రవరం,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం చేయకపోతే పార్లమెంట్ సమావేశాల్లో గట్టిగా నిలదీస్తామని ఎంపీ తోట నర్సింహం స్పష్టం చేశారు. సాధారణ ఎన్నికలకు ఏడాదిలోపైతే ఉప ఎన్నికలు రావని అందుకే ఏప్రిల్‌లో వైసీపీ ఎంపీలు రాజీనామా చేస్తామంటున్నారని ఆయన విమర్శించారు. తాము పార్లమెంట్‌లో ఉండే పోరాటం చేస్తామని తోట నరసింహం వెల్లడించారు

ఏపీ ఆత్మాభిమానం కేంద్రం వద్ద తాకట్టు

వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



కడప,సూర్యబ్యూరో: చంద్రబాబు కొన్ని పార్టీలతో కుమ్మక్కై జగన్‌ను కేసుల్లో ఇరికించారని వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఏపీ ఆత్మాభిమానాన్ని కేంద్రం వద్ద తాకట్టుపెట్టుపెట్టారని మండిపడ్డారు. టీడీపీ హయాంలోని ఈ నాలుగేళ్ల కాలంలో ఏపీకి ఒరిగిందేమీలేదన్నారు. అమరావతి రాజధాని పేరుతో ప్రజలను మోసం చేసి బ్యాంకు బ్యాలెన్స్ పెంచుకుంటున్నారని శ్రీకాంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

శృంగేరి పీఠాధిపతి రాష్ట్ర పర్యటన ఖరారు

★మార్చిన గద్వాల చేరుకోనున్న స్వామిజీ

★స్వామిజీని రాష్ట్ర ముఖ్య అతిథిగా ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: శృంగేరి పీఠాధిపతి శ్రీ విధుశేఖరభారతి స్వామి మార్చి మొదటివారంలో తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. స్వామి పర్యటన ఖరారవడంతో ఆయనను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు స్వామికి ఘనస్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు. స్వామి గద్వాలకు చేరుకోగానే దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, దేవాదాయ కార్యదర్శి శివశంకర్, శృంగేరిపీఠం ఆస్థాన విద్వాంసులు బాచంపల్లి సంతోషకుమారశాస్త్రి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతారు.

హాల్ టికెట్లు ఇవ్వకపోతే చర్యలు

ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఫీజుల పెండింగ్‌పేరుతో హాల్‌టిక్కెట్లు ఇవ్వకుండా వేధిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు హెచ్చరించారు. ఏ విద్యార్థికీ హాల్‌టికెట్ల సమస్య రానీయొద్దని కళాశాలల యాజమాన్యాలకు సూచించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై ఆయన శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జేడీలు, ఆర్ఐవోలకు పలు సూచనలు చేశారు. ఈసారి ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రం వివరాలను తెలిపే విధంగా ఓ యాప్‌ను రూపొందించినట్టు వివరించారు. ఎలాంటి ఇబ్బందులు పడకుండా కంట్రోల్‌రూమ్‌ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలిపారు. ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు జరిగే ఇంటర్‌పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు.

28 నుంచి ఇంటర్ పరీక్షలు : ఈనెల 28వతేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఆయా జిల్లాల విద్యాశాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 1423 పరీక్షా కేంద్రాలు, 48 సెల్ఫ్ సెంటర్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అలాగే 10,26,891 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. కాగా 116 సమస్యాత్మక కేంద్రాలను ఏర్పాటుచేశామని ఈ కేంద్రాలతోపాటు అన్ని పరీక్షా కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అలాగే సందేహాల కోసం ఓ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, ఫోన్ నెం: 0866-2974130కు సందేహాలున్నవారు ఫోన్ చేయవచ్చన్నారు. అంతేగాక పరీక్షా కేంద్రాలను సులువుగా తెలుసుకునేందుకు అందుబాటులోకి ఐపీ సెంటర్ లొకేటర్ యాప్ రూపొందించినట్లు మంత్రి తెలిపారు. ఫీజులు చెల్లించలేదన్న కారణంతో హాల్‌టికెట్లు నిలిపివేస్తే సహించమని మంత్రి తెలిపారు.

ప్రజా సంక్షేమానికే పెద్దపీట

బడ్జెట్ కసరత్తుపై మంత్రి యనమల సమీక్ష

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : నవ్యాంధ్ర 2018-19 రాష్ట్రబడ్జెట్‌లో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు కొత్త పథకాలను బడ్జెట్‌లో ప్రవేశపెడతామన్నారు. శుక్రవారం తన నివాసంలో ఆర్థిక శాఖ అధికారులతో 2018-19 బడ్జెట్ కసరత్తుపై యనమల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమం, వ్యవసాయం, యువత, మహిళలు, విద్య, గ్రామీణాభివృద్ధి తదితర అంశాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్టు చెప్పారు. వ్యవసాయంలో అభివృద్ధి రేటు బాగుందని, పారిశ్రామిక రంగం, సేవా రంగాల్లో వృద్ధిరేటు పెరిగితే రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బడ్జెట్ కసరత్తుపై మంత్రి యనమల రామకృష్ణుడు సమీక్ష నిర్వహించారు. కొత్త పథకాలను బడ్జెట్‌లో ప్రవేశపెడతామని మంత్రి చెప్పారు. సంక్షేమం, వ్యవసాయం, విద్య, గ్రామీణాభివృద్ధి, యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. వ్యవసాయంలో వృద్ధి రేటు బాగుందని, పన్నేతర ఆదాయం అశించిన స్థాయిలో లేదన్నారు. మైన్స్ అండ్ మినరల్స్ పాలసీ ప్రవేశపెడతామన్నారు. రెవిన్యూ లోటు, ఈఏపీ ప్రాజెక్టుల నిధులు రాలేదని ఆయన చెప్పారు. ఈ సంవత్సరం పోలవరానికి రూ.7 వేల కోట్లు వస్తాయనుకుంటే రూ. 2 వేల కోట్లు మాత్రమే వచ్చాయని వివరించారు. ఏపీకి 16వేల కోట్లు రెవిన్యూ లోటు ఉందని కాగ్ తెలిపిందన్నారు. ప్రత్యేక హోదాకు సమానంగా ప్యాకేజీ, ఈఏపీ ప్రాజెక్టుల నిధులు కేంద్ర పథకాల కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 90:10 శాతంగా ఇస్తామంటేనే ప్యాకేజీకి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని యనమల వెల్లడించారు.

బడ్జెట్లోసంక్షేమానికిప్రాధాన్యత...: 018-19 బడ్జెట్‌లో సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు కొత్తపథకాలను బడ్జెట్లో ప్రవేశపెట్టాలని రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు అధికారులకు సూచించారు. బడ్జెట్ కసరత్తుపై ఆర్థికమంత్రి నివాసంలో ఆర్థికశాఖ అధికారులతోసమీక్షించారు. బడ్జెట్లోసంక్షేమానికి, వ్యవసాయానికి, యువతకు, మహిళలకు, విద్యకు, గ్రామీణభివఎద్ధికిప్రాదాన్యత ఇవ్వాలనిఆర్థిక మంత్రి తెలియజేసారు. వ్యవసాయంలో గ్రోత్ రేట్ బాగుందని, పారిశ్రామిక రంగం, సర్వీస్ సెక్టార్లలో గ్రోత్ రేట్ పెంచాలని , దీనివలన రాష్ట్రానికి ఆదాయం



పెరుగుతుందన్నారు. ఆదాయఆర్జనలో దేశంలోఉన్న గ్రోత్ రేటుతో పోల్చితే మన రాష్ట్రం వెనకబడి ఉందన్నారు. నాన్‌స్టాక్స్ ఆదాయం ఆశించినంత స్థాయిలో లేదని, ఫారెస్ట్ ఆదాయం తగ్గిందని, ఇచ్చిన టార్గెట్లో మైన్స్ అండ్ మినరల్స్ ఆదాయం వచ్చింది కానీ ఇంకా ఆదాయం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మైన్స్ అండ్ మినరల్స్‌లో కొత్త పాలసీను ప్రవేశపెడతామని మంత్రి తెలిపారు. రవాణా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, రెవెన్యూ శాఖల ఆదాయం బాగుందన్నారు. రెవిన్యూలోటు, ఈఏపీ ప్రాజెక్టులకు రావాల్సిన నిధులు రాలేదని అధికారులు మంత్రికి తెలిపారు. ఈ సంవత్సరం పోలవరం ప్రాజెక్టుకు రూ.7వేలకోట్లు వస్తాయనుకుంటే రూ. 2 వేలకోట్లు మాత్రమే వచ్చాయని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు రూ.16వేలకోట్లు రెవిన్యూలోటు ఉందని తెలిపిందని మంత్రి గుర్తుచేసారు. ప్రత్యేకహోదాకు సమానంగా ప్యాకేజీ ఇస్తామని కేంద్రం తెలిపిందని, ఈఏపీ ప్రాజెక్టుల నిధులు, కేంద్ర పథకాల కింద కేంద్ర, రాష్ట్ర పభ్రుత్వాల వాటా 90:10శాతంగా ఇస్తామని కేంద్రప్రభుత్వం తెలియజేయడంతో ప్యాకేజీకి రాష్ట్రపభుత్వం అంగీకరించందని మంత్రి తెలిపారు. ప్రత్యేకహోదా ఇస్తున్న రాష్ట్రాలకు 2017 సంవత్సరం తర్వాత పేరుపెట్టకపోయినా ఉత్తర రాష్ట్రపభుత్వాలకు కొనసాగిస్తున్నారని మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. ఈ సమావేశంలోఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి, కార్యదర్శి, ఆర్థికశాఖ అధికారులు పాల్గొన్నారు.

భాగస్వామ్య సదస్సుకు సర్వం సిద్ధం

- హాజరయ్యే ప్రతినిధుల కోసం భారీ ఏర్పాట్లు
- నేడు ప్రారంభించనున్న వెంకయ్య నాయుడు
- హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- సర్వాంగ సుందరంగా పెట్టుబడుల తోట
- 3వేల మంది ప్రతినిధుల కోసం 5 సమావేశ మందిరాలు
- ప్రత్యేక ఆకర్షణగా అదానీ సోదరులు
- జపాన్, కొరియా పారిశ్రామిక బృందాల రాక

(విశాఖపట్నం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి): సాగరతీరం విశాఖలో మరోసారి పెట్టుబడుల పండగ ప్రారంభం కానుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగంలో నూతనోత్సాహాన్ని నింపేలా వ్యవసాయం, పరిశ్రమలు, సేవల మూడు రంగాలూ మూడు పూవులుగా విలసిల్లేలా.. వాటి నుంచి లాభాల తేనెను జుర్రుకునేలా దార్శనికతతో ఏర్పాటుచేస్తోన్న భాగస్వామ్య సదస్సుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మన వనరులను ఆవిష్కరిస్తూ మనదైన ఆతిథ్యాన్ని రుచిచూపిస్తూ ఈ నేలతో అనుబంధాన్ని పెంచుకోమని అతిథులకు ఆత్మీయ ఆహ్వానం పలికేలా విశాఖ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. దిగ్గజ పారిశ్రామిక వేత్తలు, వారి ప్రతినిధి బృందాలు హాజరయ్యే విశాఖ భాగస్వామ్య సదస్సుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దేశ, విదేశాల నుంచి 3 వేల మంది ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యే అవకాశముంది. దీని కోసం ప్రధాన వేదికతో పాటు అయిదు సమావేశమందిరాలను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. దిగ్గజ పారిశ్రామిక వేత్తలు ఆశీనులయ్యేందుకు అనువుగా ఫర్నిచర్, సౌకర్యవంతమైన కుర్చీలను ఏర్పాటు చేశారు. ఎటు చూసినా ప్రాంగణం మొత్తం పచ్చదనంతో కళకళలాడేలా తీర్చి దిద్దారు. విస్తృత తనిఖీలు, సీసీ కెమెరాల నిఘా నడుమ సదస్సు జరగనుంది. పది ఎకరాల విస్తీర్ణంలో తాత్కాలిక సమావేశమందిరాలు, చర్చలు జరిపేందుకు ప్రత్యేక గదులు, ఒప్పందాలు కుదుర్చుకోవడానికి వేదికలు, జాతీయ, అంతర్జాతీయ మీడియా కోసం కంప్యూటర్లు, ఇంటర్‌నెట్ సౌకర్యంతో పాటు అన్ని రకాల వసతులను కల్పిస్తున్నారు. ఆయా ఏర్పాట్లను చేయడంలో అధికారులు నిమగ్నమయ్యారు.

సదస్సులో విదేశీయుల సందడి: జపాన్, కొరియా దేశాల నుంచి ప్రత్యేకంగా పారిశ్రామిక బృందాలు వస్తున్నాయి. దుబాయి, యూఏఈ వంటి అరబ్ దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు ప్రతినిధులు తరలివస్తున్నారు. దాదాపు 2వేల మంది వరకు విదేశీ ప్రతినిధులు వస్తారని, వారంతా నగరంలో మూడు రోజుల పాటు ఉండనున్నారని ఈ వర్గాలు వివరిస్తున్నాయి. విదేశాలకు చెందిన 18మంది మంత్రులు, పదిమంది అంబాసిడర్లు తరలివస్తున్నారు.

హాజరుకానున్న పలువురు ప్రముఖులు: ఈ సారి సదస్సుకు అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ సోదరుల బృందం రానుంది. జీఎంఆర్ అధినేత మల్లికార్జునరావుతో పాటు మరికొంతమంది పారిశ్రామిక ప్రముఖులు రానున్నారు. కేంద్ర మంత్రులు సురేష్‌ప్రభు, నితిన్ గడ్కరీతో పాటు



మరికొందరు రానున్నారు. రాష్ట్ర మంత్రులు 26 మంది సదస్సుకు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 24వ తేదీ ఉదయం విశాఖకు రానున్నారు. సీఎం పోర్టు అతిథిగృహంలోను, మిగతా రాష్ట్ర, కేంద్రమంత్రులు, ప్రభుత్వ విప్‌లు, సలహాదారులతో సహా మొత్తం 90 మంది ప్రొటోకాల్ పరిధిలో ఉండే ప్రముఖులకు నోవాటెల్ హోటల్లో బస ఏర్పాటు చేస్తారు.

ఆతిథ్యం అదిరేలా ఏర్పాట్లు: ప్రముఖులకు సీనియర్ అధికారులను లైజాన్ అధికారులుగా నియమించారు. ప్రతీ వేదిక వద్ద సీనియర్ అధికారులను బాధ్యులుగా పెట్టారు. హోటళ్ల వద్ద ప్రముఖులకు ఆహ్వానం పలికేందుకు వీలుగా ముగ్గురేసి అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు. అతిథుల రాకపోకలకు 160 వాహనాలను సిద్ధం చేశారు. ఈ నెల 24, 25 తేదీల్లో జరగనున్న రాత్రి విందు భోజనాల ఏర్పాట్ల పరిశీలనకు సీనియర్ అధికారులను బాధ్యులుగా నియమించారు. గతంలో మాదిరిగా ఈసారి వేదిక లోపలకు ఎవరుపెడితే వారు వెళ్లడానికి వీలు లేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. విమానాశ్రయం, రైల్వే స్టేషన్ వద్ద ముగ్గురేసి అధికారులతో కూడిన హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేశారు. 24 నుంచి 26వ తేదీ వరకూ హార్బర్ పార్కు రోడ్డులోని ఏపీఐఐసీ మైదానంలో జరుగునున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు



నేపథ్యంలో ఆ వైపు వాహనాలను మళ్లిస్తున్నట్లు అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ తెలిపారు. భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్, ముఖ్యమంత్రి,కేంద్ర మంత్రులు, విదేశీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్న సందర్భంగా ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు వివరించారు. ఆయా రోజుల్లో పెదవాల్తేరు బస్‌డిపో కూడలి నుంచి కోస్టల్ బ్యాటరీ కూడలి వరకూ బీచ్‌రోడ్డులో ఎలాంటి వాహనాలను నిలపకూడదన్నారు. వాహన ప్రయాణాలను కూడా నిషేధించామన్నారు. స్థానిక నివాసితులంతా రాకపోకలు సాగించేందుకు బీచ్‌రోడ్డు కాళీమాత ఆలయం వద్ద ఉన్న పోలీస్ అవుట్‌పోస్టు కార్యాలయంలో గుర్తింపు కార్డులు చూపించి పాసులు పొందాలని కోరారు. 24న మధ్యాహ్నం 2.30 గంటలకు సదస్సును ఉపరాష్ట్రపతి ప్రారంభిస్తారు. లులూ గ్రూపు ఆధ్వర్యంలో నిర్మించనున్న అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌కు భూమిపూజ చేయనున్నారు.

భాగస్వామ్య సదస్సుకు ఏర్పాట్లు: భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ)తో కలిసి నిర్వహిస్తోన్న భాగస్వామ్య సదస్సుకు గతం కంటే భిన్నంగా ఈసారి ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. కలెక్టర్ ప్రవీణ కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, పరిశ్రమల శాఖ అధికారులు, సీఐఐ ప్రతినిధులతో కలిసి మంత్రి గంటా శ్రీనివాసరావు ఏపీఐఐసీ మైదానాన్ని సందర్శించారు. వేదిక, సమావేశమందిరాలు, సీఎం, కేంద్రమంత్రులు ఉండే గదుల ఏర్పాట్లను పరిశీలించారు. తాగునీటి సరఫరా, పరిశుభ్రత తదితర అంశాల్లో రాజీపడవద్దని మంత్రి ఆదేశించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న సీఐఐ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో పాటు విదేశీ మంత్రులు, పారిశ్రామిక దిగ్గజాలు హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో రూ. 3 లక్షల కోట్ల మేర ఒప్పందాలు జరిగే అవకాశం ఉందన్నారు. గత ఏడాది జరిగిన సదస్సులో 876 ఒప్పందాలు, రూ. 11 లక్షల కోట్ల పెట్టుబడులు, 22 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. 2016లో జరిగిన ఒప్పందాలను నాలుగు కేటగిరీలుగా విభజించి అమలు చేస్తున్నామన్నారు. లూలూ గ్రూపు ఆధ్వర్యంలో చేపడుతున్న కన్వెన్షన్ సెంటర్, ఇతర భారీ కట్టడాలకు ఈనెల 24న ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేస్తారన్నారు. 26న జీవీఎంసీలో ఏర్పాటు చేస్తోన్న కమాండ్ కంట్రోలు రూమ్‌కు ప్రారంభోత్సవం చేస్తారని మంత్రి వివరించారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశాఖ నగరంలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఈనెల 24న హాజరు కానున్నారు. పర్యటనలో భాగంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను 26న ప్రారంభించనున్నారు. శుక్రవారం విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ఇతర నగరంలోనూ లేని విధంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రూ.120కోట్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సీబీఐ కోర్టులో ముగిసిన జగన్ విచారణ

విచారణ కోసం హైదరాబాద్‌లో జగన్

తదుపరి విచారణ వచ్చేనెల 9కి వాయిదా

నేటి నుంచి తిరిగి కొనసాగనున్న పాదయాత్ర



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రజా సంకల్ప యాత్ర పేరిట వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేస్తోన్న పాదయాత్ర ప్రకాశం జిల్లాకు చేరుకున్న విషయం తెలిసిందే. గురువారం కనిగిరి నియోజకవర్గంలోని పీసీ పల్లి, కనిగిరి మండలాల్లో పాదయాత్ర కొనసాగించిన జగన్ శుక్రవారం అక్రమ,ాస్తుల కేసులో హైదరాబాద్‌లో సీబీఐ కోర్టుకు హాజరై విచారణ ఎదుర్కొన్నారు. ఈ కేసులో తదుపరి విచారణను వచ్చేనెల 9కి వాయిదా వేస్తున్నట్లు సీబీఐ కోర్టు పేర్కొంది. జగన్ హైదరాబాద్ నుంచి తిరిగి ప్రకాశం జిల్లాకు బయలుదేరారు. శనివారం నుంచి మళ్లీ తన పాదయాత్ర కొనసాగిస్తారు.

96వ రోజు పాదయాత్ర షెడ్యూల్ విడుదల

ప్రతిపక్షనేత,వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్ర 96వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. ఈమేరకు పాదయాత్ర షెడ్యూల్‌ను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం విడుదల చేశారు. శనివారం ఉదయం వైఎస్ జగన్ నైట్ క్యాంపు నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు. కాంతంవారి పల్లి క్రాస్,చినఎర్లపాడు క్రాస్,పేరంగుంట కొత్తపల్లి క్రాస్, చింతల పాలెం చేరేకుంటారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు శంఖవరం చేరుకుని,భోజన విరామం తీసుకుంటారు.

'దేశంలో రోజుకో అవినీతి కుంభకోణం'

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: దేశంలో రోజుకో భారీ అవినీతి బయటపడుతుందని, అక్రమార్కులు విచ్చలవిడిగా దేశాన్ని దోచుకుంటున్నారని మాజీ ఎంపీ, ఏఐసీసీ కార్యదర్శి వి.హనుమంతరావు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అక్రమార్కులకు అండగా నిలబడి సామాన్య ప్రజలను, పేదలను నట్టెటా ముంచుతున్నారని విమర్శించారు. శుక్రవారం గాంధీభవన్‌లో వీహెచ్ విలేకరులతో మాట్లాడుతూ 2014లో బిజెపి అధికారంలోకి వస్తే నల్ల ధనాన్ని వెలికి తీసి ప్రతి పేద ఖాతాదారునికి 15 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పిన మోదీ, ఇప్పుడు నల్ల కుబేరులకు అండగా నిలిచి పేదల డబ్బులను వారికి దోచి పెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలను చేపట్టిన తరువాత అంబానీలతో అంటగాగుతూ వారి చెప్పినట్టు పెద్ద నోట్లను రద్దు చేసి వారి నల్లధనాన్ని మొత్తం తెల్లధనంగా మార్చుకునే వెసులుబాటు కల్పించారని ఆరోపించారు. ఆర్.బి.ఐ గవర్నర్‌గా అంతకుముందు పనిచేసిన రఘురాంరాజన్ లాంటి ప్రముఖ ఆర్థిక వేత్త స్థానంలో గతంలో రిలయన్స్ కంపెనీలో పనిచేసిన ఉర్జిత్ పటేల్‌ను ఆర్.బి.ఐ గవర్నర్‌గా నియమించి అంబానీలకు తాను దన్నుగా ఉన్నానన్న సంకేతాలనిచ్చారని విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, జి.ఎస్.టి అమలు ద్వారా దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలను నట్టేట ముంచారని వీహెచ్ అన్నారు. నేడు రోజుకో బ్యాంకు కుంభకోణాలు బయటపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల డబ్బులను బ్యాంకులు వేయమని చెప్పిన మోదీ. ఆ డబ్బులను నల్లకుభేరులకు ఇస్తూ వారు చేసే మోసాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. నేడు నీరవ్ మోదీ, నిన్న విజయ్ మాల్యా లాంటి వాళ్ళు దేశాన్ని దోచు కొని విదేశాలకు పారిపోయినా కూడా మోదీ ప్రభుత్వం ఏమి చేయలేకపోయిందని విరుచుకుపడ్డారు.



ఇంటర్ పరీక్షలకు భారీ ఏర్పాట్లు

• ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు • పరీక్ష రాసే విద్యార్థులు 10.26 లక్షల మంది • ఈ ఏడాది నుంచి గ్రేడ్ విధానం • పరీక్ష కేంద్రం తెలుసుకోవడం కోసం నూతన యాప్ • కాపీ కొడితే 8 పరీక్షల వరకు డిబార్ • సమస్యలు తెలియజేయడానికి టోల్ ఫ్రీ నంబర్: 18002749868 • ఫీజు పేరుతో హాల్ టికెట్ ఆపితే చర్యలు: ప్రైవేట్ కాలేజీలకు హెచ్చరిక



వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఇంటర్ బోర్డు కమిషనర్ బి.ఉదయలక్ష్మి చెప్పారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ నెల 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కలిపి మొత్తం 10,26,891 మంది పరీక్షకు హాజరవుతారన్నారు. పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. ఒక రోజు మొదటి సంవత్సరం వారికి, తరువాత రోజు రెండవ సంవత్సరం వారికి జరుగుతాయన్నారు. విద్యార్థులు ఉదయం 8.30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోమని సలహా ఇచ్చారు. హాల్ టికెట్లను వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చిని తెలిపారు. డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌ను సంబంధింత కళాశాల ప్రిన్సిపాల్ చేత ధృవీకరించాలని, దానిని తీసుకుని పరీక్షా కేంద్రానికి వెళ్లాలని వివరించారు. ఫీజులు చెల్లించలేదన్న పేరుతో విద్యార్థుల హాల్ టికెట్లను ధృవీకరించని ప్రైవేటు కాలేజీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్హత ఉన్న విద్యార్థులందరికీ హాల్ టికెట్లు ధృవీకరించాలని ఆమె చెప్పారు. విద్యార్థులు చదువుకునే కాలేజీ కాకుండా జంబ్లింగ్ విధానంలో మరో కాలేజీని పరీక్షా కేంద్రంగా నిర్ణయించినందున, వాళ్లు పరీక్షా కేంద్రాలను తెలుసుకోవడానికి ఇబ్బంది పడకుండా ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ సెంటర్ లోకేటర్ అనే నూతన యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ ఉన్నవారు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ యాప్‌ని డౌన్ లోడ్ చేసుకుంటే, అది కోడ్ నెంబర్ అడుగుతుందని, ఆ స్థానంలో విద్యార్థులు హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేస్తే పరీక్షా కేంద్రాన్ని చూపుతుందని వివరించారు. యాండ్రాయిడ్ సెల్ ఫోన్ లేనివారు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాన్ని చూసుకోవడం మంచిదని సలహా ఇచ్చారు. పరీక్ష రోజు ఉదయం కేంద్రాన్ని వెతుక్కోవడానికి ఎక్కువ సమయం కేటాయించకుండా, హడావుడి లేకుండా విద్యార్థులు తల్లిదండ్రులు కూడా పిల్లలకు తగిన జాగ్రత్తలు చెప్పాలన్నారు. మొత్తం 1423 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాటిలో 116 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించినట్లు చెప్పారు. కాపీయింగ్ జరగకుండా గట్టి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కాపీ చేస్తూ పట్టుబడితే విద్యార్థిని 8 పరీక్షల వరకు డిబార్ చేస్తామన్నారు. విద్యార్థులు కాపీ చేసే అవకాశం లేకుండా, వారు డీబార్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద, అవకాశం ఉన్న మేరకు ప్రతి గదిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయమని, సమస్యాత్మక కేంద్రాలలో తప్పనిసరిగా ప్రతి గదిలో ఏర్పాటు చేయమని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. థియరీ పరీక్షలను కూడా పకడ్బంధీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రతి పది పరీక్షా కేంద్రాలకు ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ ని, సమస్యాత్మక కేంద్రాల్లో ప్రతి కేంద్రానికి ఒక సిటింగ్ స్క్వాడ్ ని నియమించినట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల్లో ఏ ఒక్క విద్యార్థి కూడా కింద కూర్చొని పరీక్షరాసే పరిస్థితి లేకుండా, అందరికి కుర్చీలు గానీ, బెంచీలు గాని తప్పనిసరిగా ఏర్పాటు చేయమని లేకపోతే అద్దెకు తీసుకొని ఏర్పాటు చేయమని ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి రోజూ లాటరీ పద్ధతిలో ఇన్విజిలేటర్లను ఎంపిక చేస్తారని చెప్పారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే విజయవాడ ఇంటర్ బోర్డులోని ఫోన్ నెంబర్ 0866-2974130, ఫాక్స్ నెంబర్ 0866-2970056, టోల్ ఫ్రీ నెంబర్ 18002749868కు తెలియజేయమన్నారు.

కో-ఆర్డినేషనల్ కమిటీల ఏర్పాటు

పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించడం కోసం ఆయా జిల్లాల కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా కోఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎండలో వచ్చిన విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త చర్యగా ప్రతి సెంటర్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తో ఒక నర్సుని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం పరీక్ష సమయానికి ఓ గంట ముందే కేంద్రానికి చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని, కాపీయింగ్ జరగకుండా ప్రతి కేంద్రం సమీపంలోని ఫొటోస్టాట్ సెంటర్లను మూయిస్తున్నామని, ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించడంతోపాటు ఒక పోలీస్‌ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు సహకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను, పోలీస్, వైద్య ఆరోగ్యం శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ, ఆర్టీసీ అధికారులకు కోరినట్లు చెప్పారు. ఇంటర్ బోర్డు తరపున నాలుగు వేల మంది అధికారులు పని చేస్తున్నారని, వారికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకోమని ఆదేశించినట్లు తెలిపారు. కొంతమంది కావాలని పేపర్ లీకైనట్లు వదంతులు సృష్టించే అవకాశం ఉందని, అటువంటివాటిని నమ్మవద్దని చెప్పారు. ఒక వేళ నిజంగా లీకయితే విచారణ జరిపి, నిజానిజాలు తెలుసుకొని తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులు సెల్ ఫోన్ తీసుకువెళ్లకుండా నిషేధించినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశ్నాపత్రంపై ఉండే నియమ నిబంధనలు తప్పనిసరిగా చదువుకుని, పరీక్ష రాయడం మొదలుపెట్టాలన్నారు. ఈ ఏడాది ర్యాంకింగ్ లు ఇవ్వడంలేదని, గ్రేడ్ విధానం ప్రవేశపెడుతున్నట్లు ఆమె చెప్పారు.

స్పాట్ వాల్యూయేషన్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు: పరీక్షలు ముగిసిన తరువాత స్పాట్ వాల్యూషన్ కేంద్రాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉదయలక్ష్మి తెలిపారు. పేపర్లు దిద్దే అధ్యాపకులకు రోజుకు 30 పేపర్లు మాత్రమే ఇస్తామని, వారు దిద్దడంలో అశ్రద్ధ చూపకుండా, తరచూ బయటకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సంస్కృతం పేపర్లు దిద్దడానికి ప్రైవేటు కాలేజీల అధ్యాపకులను తప్పనిసరిగా పంపించే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పాట్ వాల్యూయేషన్‌కు వచ్చిన అధ్యాపకులకు వారి బయోమెట్రిక్ హాజరు ఆధారంగా నగదు రహిత చెల్లింపులు అంటే వారి బ్యాంకు ఖాతాలో టీఏ, డీఏలు జమవుతాయని ఉదయలక్ష్మి చెప్పారు.

జగన్ డైరెక్షన్‌లో వీర్రాజు యాక్షన్

టీడీపీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న



అమరావతి, సూర్య ప్రతినిధి : బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ధీటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వ అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు. వైకాపా అధినేత జగన్ డైరెక్షన్‌లోనే వీర్రాజు నటిస్తున్నారని ఆరోపించారు. తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రధాని మోదీ, హోదాతో సమానంగా ప్యాకేజీ ఇస్తామన్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ కేంద్ర ప్రభుత్వానికి కోవర్టుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. జగన్ డైరెక్షన్ నుంచి సోము వీర్రాజు బయటకు రావాలని కోరారు. ప్రత్యేకహోదాకు పేరు మార్చి ప్యాకేజీగా ఇస్తామంటేనే చంద్రబాబు ఒప్పుకున్నారని అన్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో వైకాపా ప్రతిపక్షంగా ఉండి ఏం చేసిందని ప్రశ్నించారు. కేంద్రాన్ని ప్రశ్నించే ధైర్యం జగన్‌కు లేదన్నారు. సీఎం చంద్రబాబును భాజపా టార్గెట్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. బీజేపీ నేతలు చెప్పే ప్యాకేజీ లెక్కలన్నీ తప్పులేనని, ఇప్పటివరకు కేంద్రం ఎన్ని కోట్లు నిధులు ఇచ్చిందో ప్రజలకు తెలుసన్నారు. దేశంలో నిజమైన హీరో చంద్రబాబేనన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన మోసం ప్రభావం భాజపాపై దేశమంతా కనబడుతోందని, ఇప్పటికైనా మిత్రధర్మానికి కట్టుబడి, రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదాతో పాటు విభజన చట్టాల అమలుకు తక్షణమే కృషిచేయాలని బుద్ధా కోరారు.

కాంగ్రెస్‌లో నాగం చేరికను స్వాగతించిన చిన్నారెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: నాగం జనార్ధన్‌రెడ్డి లాంటి బలమైన నాయకుడు కాంగ్రెస్‌లోకి వస్తున్నారనే వార్తలను స్వాగతిస్తున్నానని మాజీమంత్రి, వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నాగం బలమైన నాయకుడని ఆయన గుర్తు చేశారు. నాగం కాంగ్రెస్‌లో చేరితే దాని ప్రభావం రాష్ట్ర స్థాయిలో కూడా ఉంటుందన్నారు. శుక్రవారం చిన్నారెడ్డి విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలోకి బలమైన నాయకులు ఎవరు వస్తానన్న ఆహ్వానించాల్సిందేనని అన్నారు. పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలన్నారు. కలసి వచ్చేవారందరినీ పార్టీలో చేర్చుకోవాలన్నారు. నాగం చేరికను ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి వ్యతిరేకించడం సరికాదన్నారు. బలమైన నాయకులు ఎవరు చేరినా చేర్చుకోవాలన్నారు. తెలంగాణలో తెలుగుదేశంపార్టీ మనుగడ సాగించలేని పరిస్థితుల్లో టీడీపీ సీనియర్‌నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డిని సైతం కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. వనపర్తిలో తనకంటే రావుల బలమైన అభ్యర్థి అనుకుంటే, పార్టీలో చేరితే టికెట్ త్యాగం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. నాగం, కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డిలపై పార్టీ నేతలు అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్‌పార్టీకి చెందిన నేతలే వరు ఇతర పార్టీల నుంచి చేరికలను వ్యతిరేకించడం లేదన్న కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, గతంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారే వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. అయితే నాగం చేరికను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నాగం చేరికను ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి బహాటంగానే వ్యతిరేకించారు.

వ్యవసాయ బడ్జెట్ 1000 కోట్లు

కరీంనగర్ ఎంపీ వినోద్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఈసారి రూ.1000 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ఉంటుందని కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్ అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్ష చేపట్టారు. సమీక్షా సమావేశంలో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పనుల పురోగతితో పాటు ఇతర కార్యక్రమాల గురించి అధికారులను ఆరాతీశారు. రాష్ట్ర రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సమన్వయ సమితి పేరిట రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఓ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని వినోద్‌కుమార్ తెలిపారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లేందుకు నూతన కార్పొరేషన్ కృషి చేస్తుందన్నారు.

దీక్ష విరమించిన హెల్త్ యూనివర్సిటీ ఉద్యోగులు

మంత్రి కామినేని శ్రీనివాస్‌తో చర్చలు సఫలం



వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పరిరక్షణకోసం దీక్ష చేస్తున్న ఉద్యోగ సంఘ ప్రతినిధులతో వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి డా.కామినేని శ్రీనివాస్ శుక్రవారం సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో సమావేశమయ్యారు. ఉద్యోగుల సమస్యలపై ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు అశోక్ బాబు, విద్యాసాగర్ తోపాటు హెల్త్ యూనివర్సిటీ ఉద్యోగులు తమ సమస్యలపై మంత్రి కామినేని శ్రీనివాస్ చర్చించారు. హెల్త్ యూనివర్సిటీ ఉద్యోగుల డిమాండ్లపై సమావేశంలో చర్చించిన అంశాలు ఇలా ఉన్నాయి. యూనివర్సిటీ నిధుల సంరక్షణకు ప్రత్యేకంగా జివో త్వరలో విడుదల చేయడంతో పాటు అమరావతిలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఏర్పాటుకు సీఆర్‌డిఏ ద్వారా స్థలం కేటాయిస్తారు. యూనివర్సిటీకి కేటాయించే గ్రాంట్ ను రూ. 6 కోట్ల నుంచి రూ. 15 కోట్లకు పెంచాలని కోరారు. యూనివర్సిటీ అడ్‌హక్ ఉద్యోగుల జీతాల పెంపుదలపై మంత్రి కామినేని శ్రీనివాస్ సానుకులంగా స్పందించారు. మంత్రి చర్చలమేరకు సంతృప్తి చెందిన ఉద్యోగులు దీక్షను విరమించి శనివారం నుంచి విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి కామినేని శ్రీనివాస్ తోపాటు ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు అశోక్ బాబు, విద్యాసాగర్, ఇక్బాల్, జగదీష్ మరియు హెల్త్ యూనివర్సిటీ పరిరక్షణ ఉద్యోగ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

మైనారిటీల అభివృద్ధికి కృషి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : ముస్లిం మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ ఆధ్వర్యంలో ముస్లిం హక్కుల పోరాట సమితి, ఆల్ ఇండియా ట్రైబల్ ఆర్గనైజేషన్, ఆల్ ఇండియా ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్, దళిత లంబాడీ మహిళా మోర్చా ప్రతినిధులు శుక్రవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడును కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యతినిచ్చి నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నారన్నారు. ముస్లిం మైనారిటీలు సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ముస్లిం మైనారిటీటు ఐకమత్యంతో వ్యవహరించి సమావేశాలు నిర్వహించి పేదలకు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. నాయకులుగా ఎదగడానికి కృషి చేయాలన్నారు. మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన వారిని గుర్తించి మంచి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఖాజావలి, ఫారుక్ షా, ధన్ రాజ్ శ్యాం కుమార్, గోళ్ల అరుణ కుమారి, నోని కుమారి, ఎస్సీ నాయక్, ఎస్టీ భాస్కర్, ముస్లిం హక్కుల పోరాట సమితి 13 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ముఖ్యమంత్రిని కలిసినవారిలో ఉన్నారు.



మరో ఐదు ఎర్రజొన్న కొనుగోలు కేంద్రాలు

వ్యవసాయ శాఖ మంత్రి పోచారం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎర్రజొన్నల కొనుగోలుకు మరో ఐదు నూతన కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నట్టు వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్‌లో డొంకేశ్వర్, ఆలూర్, ఖుద్వాన్‌పూర్, పిప్రి, గోవిందపేట గ్రామాల్లో ఎర్రజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. నూతన ఎర్రజొన్న కేంద్రాల్లో శుక్రవారం నుంచే కొనుగోళ్లు ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి వివరించారు. ఎర్రజొన్నల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాలను పెంచాలంటూ ఆర్మూరు శాసనసభ్యుడు జీవన్‌రెడ్డి విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించి, ఎర్రజొన్న కొనుగోలు కేంద్రాలను పెంచాలని నిర్ణయించారు. ఇప్పటికే ఎర్రజొన్నల కొనుగోలుకు ఐదు కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రైతుల నుంచి వస్తున్న డిమాండ్, శాసనసభ్యుల విజ్ఞప్తి మేరకు మరో 5 కేంద్రాలను ఏర్పాటుచేయాలని మార్క్‌ఫెడ్ అధికారులకు పోచారం సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు మార్క్‌ఫెడ్ కొత్త కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

సంపాదకీయం

editpage@suryaa.com

“ ఎవరైనా ఒక రైతు లేదా ఒక మధ్య తరగతి ఇంటి కొనుగోలుదారు ఒక నెల రుణం వాయిదాను చెల్లించడంలో విఫలమైతే బ్యాంకులు అతని వెంట పడుతుంటాయి. కాని ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో సంబంధాలు ఉన్న బడా వాణిజ్యవేత్తలు లెక్క లేనన్ని కోట్ల రూపాయలతో చెక్కేస్తుంటారు. వ్యవసాయ సంక్షోభంతో పాటు నిరుద్యోగ సమస్య జాతిని కుదిపివేస్తున్నాయి. ఇవి ప్రతిపక్షాలకు ఊతం ఇచ్చే రాజకీయపరమైన అవకాశాలే. ఉద్యోగాల గురించి ప్రస్తావించుకుంటే 2017 మొదటి త్రైమాసికంతో పోలిస్తే ఏప్రిల్‌- జూన్ త్రైమాసికంలో ఎనిమిది కీలక రంగాలలో కేవలం 64 వేల ఉద్యోగాల సృష్టి జరిగింది. మారిన ఈ వాతావరణం మోడీ ప్రత్యర్థులలో ఆశలు రేకెత్తిస్తున్నది. తాము చాలా జాగ్రత్తగా, వ్యూహాత్మకంగా అడుగులు వేసిన పక్షంలో 2019 లోక్‌సభ ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి గట్టి సవాల్ విసరగలమని అవి ఆశిస్తున్నాయి. తాము సంఘటితంగా ఉన్నామని ప్రజలకు నమ్మకం కలిగించనిదే మోడీని ఓడించడం కష్టమనే భావన ప్రతిపక్షాలలో అంతర్లీనంగా ఉన్నది. ఎందుకంటే ఇటీవలి సంవత్సరాలలో అత్యంత తెలివైన, పకడ్బందీగా వ్యూహరచన చేయగల రాజకీయ నేతగా మోడీని విస్తృత స్థాయిలో పరిగణిస్తున్నారు. కాగా, ఉపాధ్యక్షుడుగా ఇంత వరకు పార్టీలోనే వ్యూహరచన చేస్తూ వచ్చిన రాహుల్ పార్టీ సారథ్యం స్వీకరించిన తరువాత ఏకంగా మోడీని ఢీకొంటున్న రీతిలో విమర్శనాస్త్రాలు సంధిస్తుండడం పార్టీ శ్రేణులను ఆనందోత్సాహాలలో ముంచెత్తుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ వ్యక్తిగత జనాకర్షణ, సంస్థాగత యంత్రాంగం అధికా ర పార్టీకి ఒకింత ఉపశమనం కలిగిస్తుండవచ్చు. ”

విపక్షానికి సదావకాశం!

దేశంలో నెలకొన్న పరిస్థితులు ప్రతిపక్షాలకు ఒక మహదవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థ గమనం చాలా పేలవంగా ఉన్నది. వివిధ కుంభకోణాల గురించిన ఆరోపణలు క్రమంగా ప్రాముఖ్యం సంతరించుకుంటున్నాయి. ఈనాటి రాజకీయ ముఖచిత్రం 2013 నాటి పరిస్థితులను తలపిస్తున్నాయనిపిస్తోంది. ఇది ప్రతిపక్షాలకు అవకాశాలను కల్పిస్తున్నాయనవచ్చు. ఐక్య ప్రగతిశీల కూటమి (యుపిఎ) 2014లో అసలు పోరుకు ముందే వీగిపోగా ప్రస్తుత జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) ప్రభుత్వం తనకు తగులుతున్న ఎదురుదెబ్బలను కాచుకోలేకపోతోంది. అవినీతి సమస్య 2013లో భారీ స్థాయిలో చర్చనీయం కాగా నీరవ్ మోడీ కుంభకోణం ఇప్పుడు అదే స్థాయిలో చర్చకు కారణం అవుతోంది. అయితే, ట్విటర్‌లో విమర్శలు చేయడమే తప్ప విడిగా ఆందోళనలు లేవదీయడంలో ప్రతిపక్షాలు విఫలం అవుతుండడం విచిత్రం.

ఎవరైనా ఒక రైతు లేదా ఒక మధ్య తరగతి ఇంటి కొనుగోలుదారు ఒక నెల రుణం వాయిదాను చెల్లించడంలో విఫలమైతే బ్యాంకులు అతని వెంట పడుతుంటాయి. కాని ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో సంబంధాలు ఉన్న బడా వాణిజ్యవేత్తలు లెక్క లేనన్ని కోట్ల రూపాయలతో చెక్కేస్తుంటారు. వ్యవసాయ సంక్షోభంతో పాటు నిరుద్యోగ సమస్య జాతిని కుదిపివేస్తున్నాయి. ఇవి ప్రతిపక్షాలకు ఊతం ఇచ్చే రాజకీయపరమైన అవకాశాలే. ఉద్యోగాల గురించి ప్రస్తావించుకుంటే 2017 మొదటి త్రైమాసికంతో పోలిస్తే ఏప్రిల్‌- జూన్ త్రైమాసికంలో ఎనిమిది కీలక రంగాలలో కేవలం 64 వేల ఉద్యోగాల సృష్టి జరిగింది. ఏప్రిల్‌- జూన్ త్రైమాసికంలో తయారీ రంగంలో 87 వేల ఉద్యోగాలు పోయాయి. ప్రధాని నరేంద్ర మోడీ వ్యక్తిగత జనాకర్షణ, భారతీయ జనతా పార్టీకి గల శక్తిమంతమైన సంస్థాగత యంత్రాంగం అధికార పార్టీకి ఒకింత ఉపశమనం కలిగిస్తుండవచ్చు. కాని, ఎన్‌డిఎ అతిగా వాగ్దానాలు చేస్తుండడాన్ని, వాటిని పూర్తిగా నెరవేర్చకపోవడాన్ని పరిగణనలోకి తీసుకుంటే ప్రభుత్వ వ్యతిరేకత ఒక సమస్యగానే పరిణమిస్తుంది.

అయితే, ఒక ముఖ్య విషయం ఇక్కడ ప్రస్తావించుకోవాలి. ప్రభుత్వం తన ఘనతను చాటుకోవడానికి పథకాల లోటు ఏమీ లేదు. జన్ ధన్ యోజన, స్వచ్ఛ్ భారత్ అభియాన్, నమామి గంగే, ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన, వస్తు సేవల పన్ను (జిఎస్‌టి), సంపూర్ణ విద్యుదీకరణ, అందరికీ ఇళ్లు, పేదలకు ఆరోగ్య బీమా పాలసీ మొదలైన పథకాలు ఉన్నాయి. అయినా వాస్తవ పరిస్థితులలో అంతగా సకారాత్మక మార్పు ఇంత వరకు కనిపించడం లేదు. ‘అచ్ఛే దిన్ గురించి మీకు వాగ్దానం చేశారు. మీకు ఆ మంచి రోజులు అనుభవంలోకి వచ్చాయా?’ అని వోటర్లను అడగడం ద్వారా ప్రతిపక్షాలు గణనీయమైన ప్రయోజనం పొందవచ్చు.

ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా పగ్గాలు చేపట్టిన రాహుల్ గాంధీ ఇటీవలి కాలంలో రాజకీయంగా రాటుదేలుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వాన్ని రకరకాలుగా ఎండగట్టడంలో ఆయన చాలా ముందంజ వేస్తున్నారు. నీరవ్‌గేట్, రాఫేల్ ఒప్పందంలో అవినీతి చోటు చేసుకున్నదని ఆరోపిస్తూ రాహుల్ ట్విట్టర్‌లో, టివిలోను పదునైన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఆయన ఆవిధంగా జనాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్‌లో బలంగా ఉన్న ఎఐఎంఐఎం పార్టీ అధినేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసీని నేరుగా ఢీకొనాలన్న రాహుల్ నిర్ణయం కాంగ్రెస్‌పై గల ఒక ముద్రను చెరిపివేసే సంకేతంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ముస్లింను బుజ్జగించే విధానాన్ని అనుసరిస్తోందని బిజెపి ఇంతకు ముందు వరకు దుయ్యబట్టుతుండేది కదా! అయితే, పార్టీ అధినేత లేదా మరొక ప్రముఖ నేత సందేశాన్ని అట్టడుగు స్థాయి వరకు చేర్చే సంస్థాగత యంత్రాంగం లేనిదే బిజెపికి తామే ప్రత్యామ్నాయమని వోటర్లకు కాంగ్రెస్ నచ్చజెప్పడం కష్టమే అవుతుంది. రాజకీయంగా ప్రభావశీలమైన ఆంధ్ర ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాలలోని విస్తృత ప్రాంతాలలో కాంగ్రెస్ ఉనికి నామమాత్రంగానే ఉన్నది. కాంగ్రెస్ నిశ్చితాభిప్రాయం లేని ప్రాంతీయ పార్టీలపై ఆధారపడవలసి వస్తుంది. భారతీయ జనతా పార్టీ మిత్ర పక్షాలు ఒత్తిడి తీసుకువచ్చే వైఖరిని అప్పుడు అనుసరించసాగాయి. ఇక కాంగ్రెస్‌కు పూర్వపు మిత్ర పక్షాలు లాభనష్టాలు బేరీజు వేస్తూ బేరసారాలకు సిద్ధం అవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఈ సంవత్సరంలో మిగిలిన పది మాసాలు కాంగ్రెస్‌ను ఉక్కిరిబిక్కిరి చేసిన 2013 సంవత్సరాన్ని గుర్తు చేస్తున్నట్లయితే 2019కి రంగాన్ని సిద్ధమైనట్లుగా భావించవచ్చు.

మరొక వైపు దేశంలో కొత్త రాజకీయ సమీకరణాలకు తెర లేస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. నరేంద్ర మోడీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని ప్రతిఘటించగల పార్టీలలో కానవస్తున్న ధోరణులు ఈ అభిప్రాయం కలిగిస్తున్నాయి. నరేంద్ర మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలు ఇందుకు రంగం సిద్ధం చేశాయి. గుజరాత్ ఎన్నికల ఫలితాలు బిజెపికి తల బొప్పి కట్టించాయి. కాంగ్రెస్‌కు చెప్పుకోదగిన స్థాయిలో సీట్లు లభించాయి. దీనిలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని అన్ని విధాల అడ్డుకోవాలని కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలు మరింత పట్టుదలతో సాగుతున్నాయి.

భారతీయ జనతా పార్టీ శిబిరం కూడా ఈ విషయం గుర్తించినట్లు కనిపిస్తోంది. మారిన ఈ వాతావరణం మోడీ ప్రత్యర్థులలో ఆశలు రేకెత్తిస్తున్నది. తాము చాలా జాగ్రత్తగా, వ్యూహాత్మకంగా అడుగులు వేసిన పక్షంలో 2019 లోక్‌సభ ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి గట్టి సవాల్ విసరగలమని అవి ఆశిస్తున్నాయి. తాము సంఘటితంగా ఉన్నామని ప్రజలకు నమ్మకం కలిగించనిదే మోడీని ఓడించడం కష్టమనే భావన ప్రతిపక్షాలలో అంతర్లీనంగా ఉన్నది. ఎందుకంటే ఇటీవలి సంవత్సరాలలో అత్యంత తెలివైన, పకడ్బందీగా వ్యూహరచన చేయగల రాజకీయ నేతగా మోడీని విస్తృత స్థాయిలో పరిగణిస్తున్నారు. కాగా, ఉపాధ్యక్షుడుగా ఇంత వరకు పార్టీలోనే వ్యూహరచన చేస్తూ వచ్చిన రాహుల్ పార్టీ సారథ్యం స్వీకరించిన తరువాత ఏకంగా మోడీని ఢీకొంటున్న రీతిలో విమర్శనాస్త్రాలు సంధిస్తుండడం పార్టీ శ్రేణులను ఆనందోత్సాహాలలో ముంచెత్తుతున్నది.

ఇతర పార్టీలు కూడా రాహుల్‌పై నమ్మకం ఉంచి సమైక్య ప్రతిపక్ష నేతగా ఆయనను అంగీకరించినట్లయితే తదుపరి ఎన్నికలలో మోడీకి దీటైన ప్రత్యర్థి అయ్యే అవకాశం ఉన్నది. మరి ప్రతిపక్షాల తదుపరి అడుగులే అందుకు సూచికలు అవుతాయి.

అన్ని పార్టీలలోనూ ‘హోదా’ రాజకీయం



ఇస్కా రాజేష్‌బాబు,
‘సూర్య’ అమరావతి బ్యూరో చీఫ్,
96520 39780

- బిజెపి, దేశం మిత్ర భేదంతో బలపడాలన్న జగన్ వ్యూహం
- వైసిపి ఎంపీలు రాజీనామా చేస్తారా అని సంశయం
- రెచ్చిపోతున్న బిజెపి నేతలకు అండగా నిలుస్తున్న కేంద్రం
- నమ్మించి మోసం చేసారంటూ దాడి చేస్తున్న దేశం
- హోదాపై వెనక్కి తగ్గింది బాబేనని బిజెపి ఎదురుదాడి



(నిన్నటి తరువాయి)

మిత్రపక్షాల మధ్య పెరిగిన దూరం, ఘర్షణ వైఖరిని అనుకూలంగా మలుచుకోవడానికి ఎంపీల రాజీనామా అంటూ ముందుకు వచ్చిన వైసీపీకి తాజాగా బీజేపీ తీసుకున్న నిర్ణయం ఆశాభంగం కలిగించనుంది. ప్రత్యేక హోదా ప్రకటన లేకుండానే కేంద్రం ఏపీకి హామీ ఇచ్చిన అంశాలను పూర్తిచేసేందుకు ముందుకు వస్తుండడంతో వైసీపీ ఎంపీలు రాజీనామా చేయక తప్పని పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. అన్నమాట ప్రకారం రాజీనామాలకు వెళతారా? కొత్త డ్రామాకు తెర తీస్తారా? అనేది తేలాల్సి ఉంది.

ఆంధ్రప్రదేశ్ అవసరాల కోసం బీజేపీ ప్రభుత్వంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సయోధ్య కొనసాగిస్తున్నాడు ఎవరు అవునన్నా కాదన్నా అది నిజం. అందుకే వారు హోదా అంటే అదే మాట చెప్పాడు. వారు ప్యాకేజి అన్నా అదే పాటపాడారు. కేంద్రం అవునంటే తాను తలూపాడు. కానీ ఆ తర్వాత తెలిసొచ్చింది. వారు చెప్పిందల్లా చేస్తే వచ్చే ఎన్నికలనాటికి రాష్ట్రంలో భవిష్యత్ ఉండదని గుర్తించిన చంద్రబాబునాయుడు అందుకే ఇప్పుడు వాస్తవంలోకి వస్తు న్నాడు. ఎన్నికల సమయం దగ్గర పడుతోంది. కేంద్రంతో లాలూచీ పడటం వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ జరుగుతుందని బలంగా నమ్ముతున్నాడు. అందుకే తిరిగి హోదా మాటను భుజనాకెత్తుకుంటున్నాడు. ఏ నోటితో హోదా వద్దన్నాడో ఇప్పుడు అదే హోదా కావాలంటున్నాడు. ఇది బీజేపీకి ఇబ్బందిగా మారింది.

అందుకే చంద్రబాబును ఇరుకున పెట్టేందుకు సిద్దమవు తున్నారు కమలం నేతలు. ఏపీ బీజేపీ నేతలే కాకుండా కేంద్ర నేతలు అదే వ్యూహంతో వెళుతున్నారు. మీకెందుకు మేము చూసుకుంటాం. టీడీపీ మీద విరుచుకపడమనే సంకేతాలు ఇచ్చారని సమాచారం. అందుకే టీడీపీ పేరు చెబితే ఒంటి కాలి మీద లేస్తున్నారు వాళ్లు. బీజేపి నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజు అసలు వెనక్కు తగ్గడం లేదు. కేంద్రంపై టీడీపీ అసత్య ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం నిధులను కేంద్రం కేటాయించిందని, ఇంకా పదిహేను శాతమే నిధులు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాల్లో 80 శాతం కేంద్రప్రభుత్వ నిధులతో జరుతున్నాయని చెప్పారు. అధికార, ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నట్లుగా కేంద్రం నిధులు కేటాయించలేదన్నది అవాస్తవమని చెప్పే ప్రయత్నం చేశారు. పోలవరం ఖర్చు మొత్తం కేంద్రమే భరిస్తుందని పార్లమెంట్‌లో స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నిధులతో సంతృప్తి చెందిన సీఎం చంద్రబాబు గతంలో పత్రికాముఖంగా స్పందించారు. కేంద్రం తీరు బాగు బాగు. బహుబాగు అంటూ ఆనాడు చంద్రబాబు చెప్పిన మాటల వార్తల క్లిప్పింగ్స్‌ను వీర్రాజు చదివి వినిపించడం మరింత ఆశ్చర్యంగా ఉంది. అప్పుడు బీజేపీని పొగిడి ఇప్పుడు తిడుతున్న చంద్రబాబును చూసి జనాలు నవ్వుకుంటున్నారనేది వారి మాటగా ఉంది. ఏ రాష్ట్రం సాధించని నిధులు మనమే సాధించామని ఒకసారి, కేంద్రం అన్ని ఇచ్చింది ఇంతకు మించి అడగలేమని ఇంకోసారి సీఎం గతంలో చెప్పారు. కేంద్రం ఏమి చేయలేదని ఇప్పుడు చెబుతున్నారు చంద్రబాబు. గతంలో అన్న మాటలు, ఇప్పుడు చెబుతున్న మాటలను మీడియా ముందు ఆధారాలతో చూపించడం హాట్ టాపికైంది. తప్పు అంతా చంద్రబాబుదే అనే రీతిలో స్పందిస్తోంది బీజేపీ. దీన్ని టీడీపీ తిప్పికొట్టే ప్రయత్నం చేస్తోంది. భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు, మాజీ మంత్రి పురంధరేశ్వరి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ఓ వర్గంగా, మరో మంత్రి మాణిక్యాలరావు, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు మరో వర్గంగా అధికార పార్టీపై వ్యాఖ్యలు చేస్తున్నారు.

హోదా వైపు చంద్రబాబు చూపు...

ప్రత్యేక హోదా వైపు సిఎం చంద్రబాబు నాయుడు మొగ్గు చూపుతున్నారనే ప్రచారం చేస్తున్నారు తాజాగా టీడీపీ నేతలు. తమ స్టాండ్ మార్చుకునే ఆలోచన చేస్తోంది అధికార పార్టీ. మంచిదే కానీ బీజేపీ మాటలు నమ్మి ప్రజలే కాకుండా టీడీపీ మోసపోయింది. కమలం పెద్దల ఒత్తిడితో హోదా పై రకరకాలుగా మాట్లాడాల్సి వచ్చింది చంద్రబాబు. కానీ హోదా పై వివిధ సందర్భాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట్లో హల్ చల్ చేస్తున్నాయి. హోదా కావాలని వద్దని, దాని కంటే మెరుగైనవి ఉన్నాయని చెబుతూ వచ్చారు. భారత జీడీపీ 6.7శాతం వృద్ధి ఉంటే ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీ 12శాతానికి పైగా వృద్ధి ఉందన్నారు చంద్రబాబు. ఏపీలో రెండు భాగస్వామ్య సదస్సులు నిర్వహించిన చంద్రబాబు సర్కార్ రూ.15 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చేశాయని ప్రస్తావించారు. చంద్రబాబు వల్లనే ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నది నిజం. అందులో ఏ సందేహం లేదు. విదేశాలకు వెళ్లి మరీ పెట్టుబడులు తెచ్చారు. ఇంకా పలు కంపెనీలు ఏపీలో అడుగు పెట్టేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. హోదా కోసం పోరాటం చేసే వారిని అరెస్టులు చేయించడం, ఆందోళనలు వద్దని చెప్పడం ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది. వివిధ సందర్భాల్లో చంద్రబాబు హోదాపై అన్న మాటలు ఇప్పుడు హాట్ టాపికయ్యాయి

పలు సందర్భాల్లో బాబు వ్యాఖ్యలు ఇలా...

ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తున్నారు. 18.5.2016 హోదాతో ఏం వస్తుంది? హోదా ఇచ్చి నిధులు ఇవ్వక పోతే ఏం లాభం? ఈశాన్యరాష్ట్రాలు ఏం బాగుపడ్డాయి?, 19.5.2016న హోదాతోనే అంతా కాదు. హోదా సంజీవని కాదు. అందుకే ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ప్రధానికి విన్నవించా. 11.9.2016న ప్రత్యేక హోదావస్తే ఏం వస్తుంది? ప్యాకేజీ వద్దంటే అభివృద్ధి పనులకు ఆటంకం. 16.9.2016న హోదాతో పరిశ్రమలు రావు. పారిశ్రామిక రాయితీలకు హోదాకు సంబంధం లేదు. 18.9.2016న ప్రత్యేక హోదాతో ప్రయోజనం సున్నా. దానివల్ల పారిశ్రామిక రాయితీలు రావు. వస్తాయని నిరూపిస్తే దేనికైనా సిద్ధం. 23.9.2016న హోదా కన్నా మెరుగైన ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. ప్యాకేజీపై విస్తృత ప్రచారం చేయండి. 4.2.2017న హోదా వేస్ట్, ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలలో పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లేవు. 16.2.2017న ప్రత్యేక హోదాతో ప్రయోజనం సున్నా. హోదాతో వచ్చేవన్నీ ప్యాకేజీలో ఇస్తామన్నారని చంద్రబాబు మాట్లాడారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలతోపాటు సోషల్ టీమ్ ఈ క్లిప్పింగ్స్ ను బాగా ప్రచారంలోకి తెచ్చింది. ఫలితంగా హోదా పై బాబు వాదన అంటూ ఇవి ప్రచారంలో ఉన్నాయి.

చరిత్రలో ఈరోజు

ఫిబ్రవరి 24

1939: జాయ్ ముఖర్జీ, భారతీయ చలనచిత్ర నటుడు జననం.
1948: జయలలిత, తమిళనాడు ముఖ్యమంత్రిణి జననం.
1981: నానీ, తెలుగు సినిమా నటుడు జననం.
1810: హెన్రీ కేవిండిష్, బ్రిటిష్ తత్వవేత్త మరియు సైద్ధాంతిక రసాయన మరియు భౌతిక శాస్త్రవేత్త మరణం.
1984: న్యాయపతి రాఘవరావు, రేడియో అన్నయ్య, ఆంధ్ర బాలానంద సంఘం సంస్థాపకుడు మరణం.
1986: రుక్మిణీదేవి అరండేల్, ప్రముఖ కళాకారిణి మరణం.
1991: జెట్టి ఈశ్వరీబాయి, భారతీయ రిపబ్లికన్ పార్టీ నాయకురాలు, అంబేద్కరువాది, దళిత సంక్షేమకర్త మరణం.

రుక్మిణీదేవి అరండేల్

రుక్మిణీదేవి ఆరండేల్ తమిళనాడులోని చెన్నైలో కళాక్షేత్ర నాట్యపాఠశాల వ్యవస్థాపకురాలు. ఆమె స్వయంగా నృత్య కళాకారిణి. ఈమె 1904వ సంవత్సరం, ఫిబ్రవరి 29వ తారీఖున నీలకంఠశాస్త్రి, శేషమ్మ దంపతులకు తమిళనాడులో ఉన్న మదురైలో జన్మించింది. ఈమె తన అభిరుచులతో, ఆలోచనలతో ఏకీభవించిన అరండేల్ అనే విదేశీయుణ్ణి ప్రేమించి పెళ్ళి చేసుకుంది. వివాహానంతరం ఈమె తన భర్తతో అనేక ప్రదేశాలను దర్శించే అవకాశం లభించింది. చెన్నైలో నాట్య పాఠశాల ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ ఆర్ట్సును ఆమెప్రారంభించారు. తరువాత కాలంలో అదే కళాక్షేత్రంగా రూపుదిద్దుకుంది. ఈపాఠశాలలో నాట్యమే కాక సంగీతమూ నేర్పుతారు. అడుగడుగునా ఆమె కృషి, అభిరుచి ప్రతి బింబిస్తూ ఈ పాఠశాల నాట్య రంగానికి ఎనలేని కృషి చేస్తూ ఉంది.

హెన్రీ కేవిండిష్



హెన్రీ కేవిండిష్ బ్రిటన్‌లో అక్టోబరు 10, 1731న జన్మించి, ఫిబ్రవరి 24, 1810న మరణించాడు. బ్రిటిష్ శాస్త్రవేత్త. ఈయన ప్రయోగాత్మక మరియు సైద్ధాంతిక రసాయన, భౌతిక శాస్త్రవేత్త. ఈయన హైడ్రోజన్ కనుగొనుటలో ప్రసిద్ధిపొందాడు. పట్టభద్రుడు కాలేకపోయినా పరిశోధనలు చేశాడు. రసాయన, వాతావరణ, విద్యుత్, హృదయ సంబంధిత రంగాల్లో ఎన్నో సిద్ధాంతాలను రూపొందించిన ఓ శాస్త్రవేత్త, భూమి సాంద్రతను కూడా కను గొన్నాడు. తద్వారా భూమి బరువు, గురుత్వ స్థిరాంకాలను నిర్ధారించడానికి దోహదపడ్డాడు. శాస్త్ర రంగంలో ప్రాముఖ్యత కలిగిన కూలుంబ్ నియమం, ఓమ్‌నియమం, డాల్టన్ పాక్షిక పీడన నియమాల్లాంటి వాటిని ఆయా శాస్త్రవేత్తల కన్నా ముందే ఊహించినా ప్రచారం చేసుకోలేదు. ఆయన మరణానంతరం 30 ఏళ్లకు అవి బయటపడి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాయి.

జయలలిత



జయలలిత ఫిబ్రవరి 24, 1948న జన్మించి, డిసెంబరు 5, 2016న మరణించారు. తమిళనాడుకు మే 2015 నుంచి డిసెంబరు 2016లో మరణించేదాకా ముఖ్యమంత్రిగా పనిచేసింది. అంతకు మునుపు 1991 నుంచి 1996, 2001లో కొంత కాలం, 2002 నుంచి 2006 దాకా కూడా ముఖ్యమంత్రిగా పనిచేసింది. రాజకీయాలలోకి రాకమునుపు తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో సుమారు 140 సినిమాల్లో నటించింది. తమిళనాడు ప్రాంతీయ రాజకీయ పార్టీ అయిన ఆల్ ఇండియా అణ్ణా ద్రావిడ మున్నేట్ర కళగం యొక్క సాధారణ కార్యదర్శి. ఆమె అభిమానులు ఆమెను పురట్చి తలైవి అని పిలుచుకుంటా ఉం టారు. ఎం.జీ.ఆర్ రాజకీయాలలో ప్రవేశించిన తరువాత జయలలిత కూడా రాజకీయాల్లోకి వచ్చింది. సెప్టెంబరు 27, 2014న జయలలిత ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు అయింది. దాంతో ఆమె తన ముఖ్యమంత్రి పదవి రద్దయింది. కర్ణాటక హైకోర్టు ఆమెను నిర్దోషిగా విడిచి పెట్టింది. దాంతో ఆమె మే 23న తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టింది. ఆమె 2016, డిసెంబరు 5, రాత్రి 11:30 గంటలకు చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో మరణించింది.

ఎగవేతలలకు పరిష్కారం ఎప్పటికి?

వినోద్ సుద్దాల, రీసెర్చ్ స్కాలర్
ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైదరాబాద్

- చేరువవుతూనే అందకుండా పోతున్న బ్యాంకింగ్
- ఖాతా చెల్లింపుల వ్యవహారంతో సామాన్యుడిపై భారం
- ఆర్థిక నేరస్తులను చూసీ చూడనట్లు వదిలేస్తున్న కేంద్రం
- రుణ మాఫీతో సహా దేనికీ సహకరించని బ్యాంకులు
- బ్యాంకులపై జనానికి సన్నగిల్లుతున్న నమ్మకం



ఒకప్పుడు ధనికులకే పరిమితమైన బ్యాంకులు, జాతీయాకరణ అనంతరం అందరికీ చేరువైనప్పటికీ నేటికీ అనేకులు బ్యాంకింగ్ వ్యవసకు దూరంగానే ఉన్నారు. అందరికీ బ్యాంక్ సదుపాయం కల్పించి ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయం, ప్రభుత్వ సబ్సిడీలు నేరుగా లబ్ధిదారులకు చేరాలన్నా,ప్రతి వ్యక్తి జరిపే లావాదేవీలు, క్రయవిక్రయాలు, ఆస్తిపాస్తుల పై అంచనాకు రావాలన్నా (ఆదాయపన్ను విధింపు కై) తప్పనిసరిగా బ్యాంక్ ఖాతా అవసరం. దీనిని గమనించిన కేంద్రం ప్రతీ ఒక్కరికీ బ్యాంకు ఖాతా ఉండాలని జన్ ధన్ యోజన పథకం ద్వారా కోట్ల కొద్దీ కొత్త ఖాతాలను సైతం ప్రారంభింపజేసిన విషయం తెలిసిందే. అందులో చాలావరకు క్రియాశీలరహితంగా ఉండటమన్నది సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితిని కళ్లకు కడుతున్నది. మరొకవైపు సామాన్య ప్రజల్లో పెరుగుతున్న అవగాహన, సులభ విధానం మరియు రక్షణ ఉంటుందని బ్యాంకులవైపు మరలుతుండగా, మధ్యతరగతి వర్గం సైతం ఆర్థిక లావాదేవీలు, ఏటీఎం సదుపాయానికి అలవాటుపడడం, పెరిగిన ఆన్‌లైన్ లావా దేవీలు, తప్పనిసరి బ్యాంకు ఖాతా చెల్లింపులతో ఈ మధ్య కాలంలో అందరికీ బ్యాంక్లతో వ్యవహారం విపరీతంగా పెరిగిపోయింది. అదే సమయంలో బ్యాంకులు పెరుగుతున్న ఖాతాదారుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని పని భారం పెరిగిందన్న సాకులతో కనీస నిల్వల పేరిట, అంతర్ శాఖ లావాదేవీలపై నియంత్రణ మరియు రుసుం వసూలు, లావాదేవీల్లో స్తబ్ధత పై, ఖాతా నిర్వహణ వ్యయం రూపేణాతో పాటు ఇతర వివిధ సాకులతో ఖాతాదారులకు బ్యాంకులు చుక్కలు చూపెడుతున్నాయి. మన దేశంలో అతిపెద్ద జాతీయ బ్యాంకు అయిన ఎస్.బీ.ఐ ఒక్కటే కనీస నిల్వ లేని ఖాతాలపై చర్యగా సుమారు 1700 కోట్ల రూపాయల మేర వసూలు చేసిందంటే సామాన్య ఖాతాదారుల జేబులో సొమ్ము ఎలా మాయమవుతున్నదో మరియు సమస్య తీవ్రతను ఇట్టే అర్థం చేసుకోవచ్చు. సామాన్యుడి ముక్కుపిండి వసూలు చేస్తున్న ఇవే బ్యాంకులు వారికి లోన్లు కావాలంటే (రైతులకు సహాయం, విద్యార్థులకు లోన్లు, స్వయం ఉపాధికై ఆరాటపడే యువతను) మాత్రం అస్సలు నమ్మవు. కానీ వేలకోట్లు నట్టేట ముంచే వారిని నమ్మి డబ్బులు ఇచ్చి వారి దివాళానంతరం సామాన్యులపై చార్జీలు వేసి వసూలు చేసి జరిగిన నష్టం పూడ్చుకోవాలనుకోవడం, లేకపోతే ప్రభుత్వాన్ని మూలధనం రూపేనా సాయం అడగటం(2.13 లక్షల కోట్లు ఈమధ్యే కేంద్రం ప్రకటన) లాంటివి తిరిగి సామాన్యుల నెత్తిపై పన్నుల పెంపు ద్వారా ప్రభుత్వం పిడుగు పడేయడం రివాజుగా మారింది.

ఒకవైపు విజయ్ మాల్యా అంశం మరుగున పడకముందే తాజాగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ వ్యవహారం(సుమారు11000కోట్లు కుంభకోణం) తెరమీదకొచ్చింది. ఒకవైపు కుంభకోణాలు, మరొకవైపు నిరర్థక ఆస్తుల చిట్టా పెరిగిపో వడం, ఉద్దేశపూర్వక ఎగవేతలు, బ్యాంకుల్లో అవకతవకలు భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నది. కాకులను కొట్టి గద్దలకు పెట్టిన చందంగా వ్యవహరిస్తున్న బ్యాంకుల తీరు దారుణం. అందరికీ బ్యాంకు సౌకర్యం చేరువచేసి, లీకేజీలు తగ్గేలా, ఆదాయ పన్ను రాబడి పెంచేలా చర్యలు తీసుకోవాల్సింది పోయి పెద్దలకు రాజమార్గాన దోచిపెడుతూ, పేదలను దొడ్డిదారిన దోచుకుంటూ, వ్యవస్థను భ్రష్టు పట్టించే వారికే రాచమర్యాదలు చేసే బ్యాంకుల వ్యవహారశైలి ఇకనైనా మార్చుకోవాలి. ఒక సాధారణ రైతు, విద్యార్థి మరియు స్వయం ఉపాధి కాంక్షించే వారెవరైనా బ్యాంకు నుంచి ఆర్థిక సహాయం పొందాలంటే సకల కారణాలు, నియమనిబంధనలు చూపుతూ వారిని ఆ విషయమే మరిచిపోయేలా చేయగల బ్యాంకులను అదే ఎగవేతదారులు మాత్రం నిమిషాలలో నమ్మించి, గంటల్లో కాగితవు పనులు పూర్తిచేసేలా ఒత్తిడి తెచ్చి, రోజుల్లోనే లోన్లు మంజూరు చేయించుకోగలగటం మన వ్యవస్థ లోని లోపాన్ని ఎత్తి చూపుతున్నది. ప్రభుత్వాలు రైతులకు రుణాలు, సబ్సిడీ, వడ్డీ మాఫీ వంటివి చేసినా సహకరించని బ్యాంకింగ్ వ్యవస్థ వీరికేమో మొత్తం పద్దులనే రద్దు చేయటం (వసూలు కాని మొండిబకాయి పద్దుకింద)శోచనీయం. ఇప్పటికైనా బ్యాంకులు తమ వైఖరిని మార్చుకోవడమే కాక పేదవారి కాసింత పొదుపును ఎలా దోచుకోవాలో ఆలోచనలు మాని, బడా నాయకుల మరియు పారిశ్రామికవేత్తల రుణాల ఎగవేతలకు పరిష్కార మార్గాలు కనుగొనాలి. కేంద్ర ప్రభుత్వం సైతం ఎగవేతదారులను కట్టడి చేసేందుకు కఠిన చట్టం రూపకల్పనకై తక్షణం పూనుకోవాలి. అంతేకాదు వారి యొక్క పూర్తి ఆస్తిపాస్తులను తక్షణమే జప్తు చేసుకునే విధంగా చట్టాన్ని రూపొందించాలి. ప్రస్తుత చట్టాలలోని లొసుగులను వాడుకొని వారు చేస్తున్న అక్రమ వ్యవహారాలకు ఇకనైనా ముగింపు పలకనిచో సామాన్యులు బ్యాంకులపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది. అది మన దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టదాయకం.

అయ్యో! భారతదేశమా? సిగ్గు సిగ్గు

ఈ మధ్య విడుదలైన రెండు ముఖ్య నివేదికలు భారతదేశవు ప్రతిష్టలో డొల్ల తనాన్ని ఎత్తి చూపిస్తున్నాయి.ప్రభుత్వ,అధికార వర్గాల ప్రకటనలు,ప్రతినలే తప్ప,పనులు మాత్రం ముందుకు కదలడం లేదన్న వాస్తవాన్ని తెలియజేస్తున్నాయి.

మొదటి నివేదిక యునిసెఫ్ ది. ఒక సంవత్సరం లోపు శిశు మరణాల్లో ప్రపంచ దేశాల్లో మనది ముప్పైవ స్థానం. వుట్టిన ప్రతీ వెయ్యి మంది శిశువుల్లో 25మంది సంవత్సరం లోపే మరణిస్తున్నారు.అంటే 2016లో 2లక్షల, నలభైవేల మంది ఆ వయసు చిన్నారుల ప్రాణాలు రాలిపోయాయన్నమాట.పేద దేశాలైన బంగ్లాదేశ్,మరో ఆఫ్రికాఖండవు పేద దేశం రువాండా కూడా ఈ గణాంకాల్లో మన దేశం కన్నా మెరుగైన స్థానంలో ఉన్నాయి.మన దేశవు ఆర్థిక బలానికి ఏమాత్రమూ సరితూగలేని రువాండా 1990లో వెయ్యి మందికి 40 మంది చిన్నారుల్ని కోల్పోయే స్థితి నుండి,మన దేశంకన్నా మెరుగైన స్థానానికి చేరుకుంది నేడు.అలాగే శ్రీలంక కూడా.శిశు మరణాల రేటు ప్రజారోగ్య చిత్రాన్ని పట్టి చూపుతుంది.పేద దేశాల కన్నా ప్రజారోగ్యం కాపాడడంలో వెనకబడి ఉండడం,అదే సమయంలో సూపర్ పవర్ అవుతామని ప్రతినలు బూనడం హాస్యాస్పదం.

మరో నివేదిక ట్రాన్స్పరెంట్ ఇండెక్స్ సంస్థది.180 ప్రపంచ దేశాల్లో అవినీతిలో భారత్ ది 81వ స్థానం.చిత్రం! గతానికి,ఇప్పటికీ స్థానమార్పిడి అస్సలు లేదు. గతంలో లాగానే నలభై పాయింట్లతో ఇదే స్థానం . వివిధ శాఖల్లో అవినీతి, లంచం, ప్రజల అనుభవాలు,అభిప్రాయాలతో ఈ రేంకులిస్తారు. అలాగే అవినీతిని వ్యతిరేకించే కలాలకు,గళాలకు ఉండే ప్రాణాపాయ స్థితిని అంచనా వేస్తారు.ఈ విషయంలో కూడా దేశం ప్రమాదకర స్థానంలో ఉండడం బాధాకరం. బయటపడుతున్న వరుస కుంభకోణాలు చూస్తుంటే ముందుముందు మరింతగా అవినీతిలో అగ్రగణ్యదేశంగా దూసుకు పోతుందేమోనని దిగులు వుడుతుంది.

అవినీతిని కట్టడి చేసి,విద్యా,వైద్య,ఉపాధి రంగాల్లో ముందుకు వెళ్లగలిగే సుపరిపాలనని ప్రభుత్వాలు అందించలేక పోతే భారత్ భవిష్యత్తుని ఊహించుకోవడానికే కష్టంగా ఉంది.సూపర్ పవర్ స్వప్నాలు తరువాత, దిగజారకుండా ఉండాలన్నా బలమైన రాజకీయ సంకల్పం అవసరంలా ఉంది.

–డా.డి.వి.జి.శంకరరావు, మాజీఎంపీ, పార్వతీపురం.



నోట్ల రద్దు, జీఎస్‌టీతో ఇండియాకు నష్టమే: యూఎస్ రిపోర్టు

న్యూఢిల్లీ: పెద్ద నోట్ల రద్దు, వస్తు-సేవల పన్ను (జీఎస్‌టీ) భారతదేశ వృద్ధి రేటు మందగించడానికి ప్రధాన కారణాలని అమెరికా విడుదల చేసిన ఎకనామిక్ రిపోర్ట్ ఆఫ్ ది ప్రెసిడెంట్ (ఈఆర్‌పీ) తాజాగా వెల్లడించింది. నివేదిక ప్రకారం, భారతదేశ ఆర్థిక వ్యవస్థలో 86 శాతం నగదు చలామణిలో ఉంది. 90 శాతం లావాదేవీలు నగదు రూపంలోనే జరిగేవి. అయితే నవంబరు, 2016లో భారత ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో వృద్ధి రేటు అంచనాలు తారుమారయ్యాయి. మరోవైపు జులై, 2017లో అమలు చేసిన జీఎస్‌టీ కూడా వృద్ధి రేటు పురోగమనానికి ప్రతిబంధకంగా మారింది. ఫలితంగా స్వల్పకాలిక అనిశ్చితి నెలకొంది. అలాగే భారతదేశ బ్యాంకింగ్ రంగంలో నానాటికీ నిరర్థక రుణాల (నాన్ పర్ఫార్మింగ్ లోన్స్-ఎన్‌పీఎల్‌లు) వాటా పెరిగిపోవడం కూడా ఆందోళన కలిగించే విషయం. భవిష్యత్తులో మరిన్ని సమస్యలకు ఈ ఒరవడి కారణమవుతుంది.


అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)కి సమర్పించిన గణాంకాల ప్రకారం, గతేడాది మూడో త్రైమాసికంలో భారత్‌లోని అన్ని రుణాలకు సంబంధించి ఎన్‌పీఎల్‌ల వాటా 9.7 శాతంగా ఉంది. ఈ వాటా చైనాలో 1.7 శాతం మాత్రమే. మరోవైపు ఈ ఏడాదికి సంబంధించి రిజర్వు బ్యాంకు అంచనా వేసిన ఎన్‌పీఎల్‌ల వాటా మరింత ఆందోళన కలిగించే విధంగా ఉంది. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో వీటి వాటా 10.8 శాతానికి, సెప్టెంబరుతో ముగిసే మూడో త్రైమాసికానికి 11.1 శాతానికి చేరుకోనుందని తెలిపింది.



23-2-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	33,916.43	ఆరంభం	10,408.10
గరిష్ఠం	34,161.03	గరిష్ఠం	10,493.15
కనిష్ఠం	33,832.56	కనిష్ఠం	10,407.60
ముగింపు	**34,142.15**	ముగింపు	**10,491.05**
మార్పు (పా)	322.65	మార్పు (పా)	108.35
మార్పు (శా)	0.95	మార్పు (శా)	1.04

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,947.46	+107.98	+1.00
S&P BSE SENSEX Next 50	33,925.10	+537.33	+1.61
S&P BSE 100	10,856.55	+117.21	+1.09
S&P BSE Bharat 22 Index	3,594.16	+43.17	+1.22

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
JPASSOCIAT	19.20	+2.80	+17.07
MINDTREE	812.35	+71.15	+9.60
FORTIS	159.95	+13.65	+9.33
KSCL	494.20	+33.95	+7.38
RADICO	353.20	+23.30	+7.06

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
JUBILANT	891.30	-100.85	-10.16
VAKRANGEE	190.00	-10.00	-5.00
IIFL	736.95	-32.50	-4.22
SIEMENS	1171.10	-28.05	-2.34
GAIL	458.35	-7.60	-1.63

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
SUNPHARMA	570.20	163.48	2910655
JUBILANT	891.30	129.73	1418147
NTPC	162.80	117.00	7178380
ICICIBANK	321.30	111.74	3483296
FORTIS	159.95	105.28	6722468

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	64.8227	యూరో	79.7643
యన్	60.5900	పౌండ్	90.4017

అప్పులు ఎంత ఇచ్చారో లెక్క తేల్చండి

పీఎన్‌బీ స్కామ్ నేపథ్యంలో బ్యాంకులకు ఆర్థిక మంత్రిత్వ శాఖ కొత్త ఆదేశాలు

● రుణా, పై సమీక్ష జరపాలని ఆదేశం ● హాంగ్ కాంగ్ లోని నాలుగు బ్యాంకు శాఖలకు లేఖ ● పీఎన్‌బీ స్కామ్ నేపథ్యంలో చర్యలు ● నీరవ్ మోడీకి షాక్ ఇచ్చిన ప్రియాంక చోప్రా ● నీరవ్ మోడీ ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసడర్‌గా ఉన్న ప్రియాంక ● పీఎన్బీని ముంచేసి, చెక్కేసిన నీరవ్ ● ప్రచారకర్త బాధ్యతల నుంచి తప్పుకున్న ప్రియాంక ● విచారణలో 'రోటామాక్' నిందితుల మౌనం ● నిందితులను మూడు రోజుల పాటు విచారించిన సీబీఐ ● సహకరించకపోవడంతో తండ్రీ తనయుల అరెస్టు ● స్థిరాస్తుల జప్తు, బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఐటీ



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకులో భారీ స్కామ్ వెలుగు చూసిన నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రభుత్వరంగ బ్యాంకులకు కొత్త ఆదేశాలు జారీ చేసింది. పీఎన్ బీ జారీ చేసిన లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ (హామీ పత్రాలు)ల ఆధారంగా రుణాలు ఇచ్చిన ఎస్ బీఐ, యాక్సిస్ బ్యాంకు, అలహాబాద్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలకు లేఖ రాసింది. ఎల్ వోయూల ఆధారంగా జారీ అయిన రుణం, వ్యయంతో సరిపోలిందా, లేదా? అన్నది సరిచూసుకోవాలని కోరింది. దీనివల్ల ఆయా రుణాల్లో ఏవైనా అవకతవకలు జరిగితే బయటపడే అవకాశం ఉంటుంది. దీంతో బ్యాంకులు ఇప్పుడు రూ.250 కోట్లకు పైబడిన రుణాల విషయంలో ఓ ప్రతినిధి లేదా ఏజెన్సీని నియమించుకోనున్నాయి. ఆయా రుణాల స్థితిగతులను వారు పర్యవేక్షిస్తారు.

కాగా, పంజాబ్ నేషనల్ బ్యాంకును నిండా ముంచేసి చెక్కేసిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి మరో షాక్ తగిలింది. ఆయన ఉత్పత్తులకు బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా బ్రాండ్ అంబాసడర్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. నీరవ్ మోదీపై కేసులు నమోదైన నేపథ్యంలో ప్రచారకర్త బాధ్యతల నుంచి ఆమె తప్పుకుంది. మరోవైపు సూరత్ లో ఉన్న ఆయనకు చెందిన రెండు సెజ్ లను ఈడీ సీజ్ చేసింది. దీంతో, అందులో పని చేస్తున్న 700 మంది ఉద్యోగులు వీధినపడ్డారు. గత రెండు నెలల నుంచి జీతాలు కూడా అందకపోవడంతో, వీరంతా ఆందోళనకు దిగారు. ఇదిలా ఉంచితే, క్వాంటికో టీవీ సిరీస్ చిత్రీకరణలో ప్రియాంక బిజీగా ఉంది. ఏప్రిల్ 28 నుంచి సిరీస్-3 ప్రసారం కానుంది. దీనికితోడు రెండు హాలీవుడ్ చిత్రాల్లో కూడా ఆమె నటించనుంది.

ఇదిలావుండగా, బ్యాంకులకు రూ.3695 కోట్ల రుణాన్ని ఎగ్గొట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కలాల తయారీ కంపెనీ 'రోటామాక్' అధినేత విక్రమ్ కొఠారిని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కు చెందిన బ్యాంక్ సెక్యూరిటీస్ అండ్ ఫ్రాడ్ సెల్ అధికారులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. ఆయనతో పాటు ఆయన తనయుడు రాహుల్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం వారిద్దరినీ న్యూఢిల్లీలోని తమ ప్రధాన కార్యాలయానికి పిలిపించామని...మూడు రోజుల పాటు విచారించినా వారు విచారణకు సహకరించకపోవడంతో వారిద్దరినీ అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. బ్యాంకులను ఏ విధంగా మోసం చేసిందీ, మోసం ద్వారా తమ బ్యాంకు ఖాతాలకు చేరిన సొమ్మును ఎలా ఖర్చు చేసిందీ వారు తమకు చెప్పలేదని అధికారులు తెలిపారు. 2008 నుంచి రోటామాక్ కంపెనీ ఏడు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి రూ.3695 కోట్లకు చేరుకుందని వారు చెప్పారు. వారిద్దరినీ నేడు సీబీఐ కోర్టులో హాజరుపరుస్తామన్నారు. కాగా, సీబీఐ ఇప్పటికే ఢిల్లీ, కాన్పూర్‌లలోని వారి ఇళ్లను సీల్ చేసింది. మరోవైపు పన్ను ఎగవేతకు సంబంధించి ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ అధికారులు కూడా నిందితుల స్థిరాస్తులను జప్తు చేయడంతో పాటు వారి బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారు.

హెచ్1బీ నిబంధనలు మరింత కఠినం

భారత ఐటీ కంపెనీలు, ఉద్యోగు, పై ప్రభావం : ఏప్రిల్ 2 నుంచి కొత్త దరఖాస్తుల స్వీకరణ



న్యూఢిల్లీ: హెచ్1బీ వీసాల ఆమోదం ఇంక అంత సులువు కాదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా పాలనా యంత్రాంగం ఈ వీసాల జారీకి నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ఈ నిర్ణయం భారత ఐటీ కంపెనీలపై, వాటి ఉద్యోగులపై తీవ్ర ప్రభావం పడనుంది.

కొత్త విధానం కింద...ప్రతి కంపెనీ తన హెచ్1బీ ఉద్యోగికి సంబంధించి అదనపు వివరాలను ఆధారాలతో సమర్పించాల్సి ఉంటుంది. అంటే, ఉద్యోగులకు కేటాయించే వాస్తవికమైన పనికి సంబంధించిన పూర్తి ఆధారాలను అందజేయాల్సి ఉంటుంది. ఉద్యోగి నిర్వర్తించే బాధ్యతల సమగ్ర వివరాలు, అందుకు వారికి ఉన్న విద్యార్హతలు, ఉద్యోగ సమయం, వారికి చెల్లించే జీతం లేదా వేతనం, పని గంటలు, ప్రయోజనాలు, లబ్ధిదారుడి (ఉద్యోగి) పర్యవేక్షకుడి సమగ్ర వివరాలు, లబ్ధిదారుడు నిర్వర్తించే బాధ్యతలు లాంటి ఇతర సంబంధిత ఆధారాలను సమర్పించాల్సి ఉంటుందని యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) తెలిపింది.


తమ ఉద్యోగులకు హెచ్1బీ వీసాలను కోరుకునే కంపెనీలు తమ దరఖాస్తులను సమర్పించడానికి ముందే ఉద్యోగుల వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. సాధారణంగా హెచ్1బీ కార్యక్రమం కింద తాత్కాలిక అమెరికా వీసాలను మంజూరు చేస్తారు. ఈ వీసాల ద్వారా అర్హులైన అమెరికా నిపుణుల సంఖ్య తక్కువగా ఉన్న చోట అత్యంత నైపుణ్యం ఉన్న విదేశీ ఉద్యోగులను నియమించుకునేందుకు కంపెనీలకు వీలవుతుంది.

భారత ఐటీ కంపెనీలు హెచ్1బీ వీసాల ద్వారా అధికంగా ప్రయోజనం పొందుతున్న సంగతి విదితమే. కాగా, అక్టోబరు 1, 2018 నుంచి ప్రారంభమయ్యే 2019 ఆర్థిక సంవత్సరానికి గాను కొత్త వీసాలకు దరఖాస్తుల ప్రక్రియ ఈ ఏప్రిల్ 2 నుంచి మొదలవుతుందని అంచనా. అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 'బయ్ అమెరికన్ అండ్ హైర్ అమెరికన్' ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో పాటు అమెరికా ఉద్యోగుల ప్రయోజనాల సంరక్షణలో భాగంగానే ఈ కొత్త పాలసీని రూపొందించారు.

టైప్-1 డయాబెటీస్ బారిన చిన్నారులు

హైదరాబాద్:భారతదేశంలో 97వేల మంది చిన్నారులు టైప్-1 డయాబెటీస్‌తో ఇబ్బందులు పడుతున్నారని, ఇది రోగ నిరోధకశక్తిని క్షీణింపజేస్తుందని, ఈ సమస్య నివారణకోసం వారు ఇన్సులిన్ ఇంజక్షన్లు తీసుకోవలసి వస్తుందని అపోలో హెల్త్‌సిటీ ఎండోక్రైనాలజిస్టు, సీనియర్ కన్సల్టెంటు డాక్టర్ ఆర్ఎన్ మెహ్రోత్రా తెలిపారు. కాగా డయాబెటీస్ టైప్-1 విషయంలో చాలా అపోహలున్నాయని వాటిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు. టైప్-1 డయాబెటీస్ సోకినవారిలో 5 నుంచి 10 శాతం మంది మాత్రమే వైద్యులను సంప్రదిస్తున్నారని తెలిపారు. ఈ వ్యాధి చిన్నారులలో అధికంగా సోకుతున్నదని, దీనిని జువెనైల్ డయాబెటీస్ అంటారన్నారు. చిన్నారుల ఆరోగ్యం విషయంలో అనుమానాలున్నప్పుడు వైద్యులను సంప్రదించడం తప్పనిసరి అని ఆయన సూచించారు.

విస్తరణ ప్రణాళికల్లో యాంకర్



ముంబై: ప్రముఖ యాంకర్ హెల్త్ అండ్ బ్యూటీ కేర్(ఏహెచ్‌బీసీ) నూతన యాంకర్ అండ్ యాంకర్ అడ్వాన్స్ టూత్‌బ్రెషెస్‌ను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. కాగా సంస్థ గత ఏడాది అంతర్జాతీయస్థాయి బ్యూటీ అండ్ ఓరల్‌కేర్ ఉత్పత్తులను విడుదల చేసింది. 2017లో నేషనల్ బ్రాండ్ సర్వేలో ఓరల్ కేర్ సెగ్మెంట్‌లో భారత్‌లో యాంకర్ ఆరవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా యాంకర్ హెల్త్ అండ్ బ్యూటీ కేర్ ఎండీ సంజయ్ షా మాట్లాడుతూ యాంకర్ హౌస్ నుంచి నూతన ఉత్పాదనలు విడుదల చేస్తున్నాం. సంస్థ నిరంతరం నాణ్యమైన ఉత్పత్తులకు ప్రాధాన్యతనిస్తూ వాటిని రూపొందిస్తుందని తెలిపారు. ఓరల్ కేర్ ఉత్పత్తుల విషయంలో యాంకర్ ముందుంటుందని పేర్కొన్నారు.

మహిళా శక్తికి చాటిచెప్పే ఎండ్



ముంబై: ప్రముఖ ఫ్యాషన్ దుస్తుల సంస్థ ఎండ్ 1995లో ప్రారంభమైంది. మహిళల జీవనశైలికి అనుగుణంగా దుస్తుల రపకల్పనలో ఎండ్ ఎప్పుడూ ముందుంటుంది. ఎంబ్రాయిడరీ దుస్తులకు ప్రాధాన్యతనిస్తూ సంస్థ ముందుకు సాగుతోంది. ఎండ్ ద్వారా మహిళలకు స్ఫూర్తినిచ్చేవిధంగా ఎండిరైజ్‌ను ప్రారంభించామని హౌస్ ఆఫ్ అనితా డోంగ్రే చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ అనితా డోంగ్రే తెలిపారు. దీనిలో మహిళలకు స్ఫూర్తినందించే గాథలను అందుబాటులో ఉంచుతున్నాం. ఎండ్ నినాదాల కార్యక్రమంలో నలుగురు అసాధారణ మహిళలు ఉండగా వారికి కరీనా కపూర్ నేతృత్వం వహిస్తున్నారు. మహిళా సాధికతకు వీరందరూ పోరాటం సాగిస్తున్నారని పేర్కొన్నారు.



ఐదేళ్ల లోపు చిన్నారులకు 'బాల్ ఆధార్'

● ప్రత్యేక నీలిరంగు ఆధార్ కార్డులు
● ఐదేళ్లు దాటితేనే బయోమెట్రిక్

న్యూఢిల్లీ: ఐదేళ్ల లోపు చిన్నారులకు కొత్త ఆధార్ కార్డులను ఇవ్వనున్నట్లు ట్విట్టర్ ద్వారా ఆ సంస్థ తెలిపింది. చిన్నారులకు ఇచ్చే ఆధార్ కార్డులు నీలిరంగులో ఉంటాయని తెలిపింది. దీనిని 'బాల్ ఆధార్' అని పిలుస్తారని పేర్కొంది. ఐదేళ్ల లోపు చిన్నారులకు బయోమెట్రిక్ అవసరం లేదని, కానీ ఆ వయసు దాటితే బయోమెట్రిక్ కచ్చితంగా అవసరం అని పేర్కొంది.

'మొబైల్ వ్యాలెట్ల'లో చైనాను దాటేసిన భారత్


తేలికగా లావాదేవీలు జరిగిపోయే ఈ విధానం పట్ల భారతీయుల ఆసక్తి

న్యూఢిల్లీ: గతంలో పెద్ద నోట్లను రద్దు చేస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయంతో చిల్లర కొరత ఏర్పడి ప్రజలు పెద్ద ఎత్తున మొబైల్ వ్యాలెట్లను వాడడం మొదలుపెట్టిన విషయం తెలిసిందే. తేలికగా డబ్బుల లావాదేవీలు జరిగిపోయే ఈ విధానం పట్ల భారతీయులు ఇప్పుడు కూడా బాగానే ఆసక్తి చూపుతున్నారు. దీంతో మొబైల్ వ్యాలెట్ల ద్వారా నగదు లావాదేవీల విషయంలో చైనా, డెన్మార్క్‌లను భారత్ అధిగమించింది. తాజాగా వెల్లడించిన గ్లోబల్ డేటా గణాంకాల ప్రకారం.. భారత్‌లో మొబైల్ వ్యాలెట్‌ల ద్వారా నగదు లావాదేవీల్లో గణనీయమైన వృఎద్ధి వచ్చింది. 2013లో 24 బిలియన్లుగా ఉన్న మొబైల్ వ్యాలెట్ నగదు లావాదేవీలు గతేడాది నాటికి 955 బిలియన్లకు చేరాయని తెలిసింది. ఈ ఏడాది ప్రారంభానికి ఈ లావాదేవీలు ఒక ట్రిలియన్‌కు చేరడం విశేషం. ఈ విషయంలో అగ్రరాజ్యం అమెరికాతో పాటు యూకే వంటి అభివృఎద్ధి చెందిన మార్కెట్లకు పోటీగా భారత్ నిలుస్తోందట. క్యాష్, కార్డుల ద్వారా ఇన్నాళ్లు చెల్లింపులు చేసిన వారిలో గణనీయంగా మొబైల్ వ్యాలెట్ల వైపు ఆసక్తి చూపుతున్నారు.

మార్చి 'ఎఫ్అండ్ఓ' ప్రభావం

లాభాల్లో స్టాక్ మార్కెట్లు

● 323 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
● 108 పాయింట్లు పెరిగిన నిఫ్టీ



ముంబై: గురువారం నాడు నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిశాయి. మార్చ్ నెల ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ సిరీస్ పై ఇన్వెస్టర్లు నమ్మకం ఉంచడంతో పాటు అంతర్జాతీయంగా సానుకూలతలు తోడవడంతో... ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. దీంతో, ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 323 పాయింట్లు ఎగబాకి 34,142కి పెరిగింది. నిఫ్టీ 108 పాయింట్లు పెరిగి 10,491 వద్ద స్థిరపడింది.

బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌గా జై ప్రకాశ్ అసోసియేట్స్ (17.07%), మైండ్ ట్రీ లిమిటెడ్ (9.60%), ఫోర్టిస్ హెల్త్ కేర్ (9.33%), కావేరీ సీడ్ కంపెనీ (7.38%), రాడికో ఖైతాన్ లిమిటెడ్ (7.06%) తదితర కంపెనీలుండగా, జుబిలెంట్ లైఫ్ సైన్స్ (-10.16%), వక్రాంగీ (-5.00%), ఐఐఎఫ్ఎల్ హోల్డింగ్స్ (-3.44%), సీమెన్స్ లిమిటెడ్ (-2.34%), మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్ (-1.76%) తదితర కంపెనీలు నష్టపోయాయి.

హైదరాబాద్‌లో హాస్పిటల్ ఉపకరణాల ప్రదర్శన



హైదరాబాద్: మెడ్ఎక్స్‌పర్ట్ బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశ అతిపెద్ద బి2బి హాస్పిటల్ ఉపకరణాల ప్రదర్శన మెడికాల్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభించింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 25 వరకూ ఈ ప్రదర్శన జరగనుంది. ప్రదర్శనను తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ టి నరసింగరెడ్డి ప్రారంభించారు. దీనిలో 5000కు పైగా ఉత్పాదనలను ప్రదర్శించారు. సర్జికల్ కాటన్ మొదలుకొని అధునాతన ఇమేజింగ్ ఉపకరణాలు, సర్జికల్ టూల్స్ వరకూ హాస్పిటల్‌కు సంబంధించిన అన్ని అవసరాలపై ఈ ట్రేడ్ ఫెయిర్ దృష్టి సారించింది. 10,000 మందికి పైగా వైద్యనిపుణులు ఈ ప్రదర్శనను సందర్శించారు. ఉపకరణాల కంపెనీలు తమ ఉత్పాదనలను హాస్పిటల్ యాజమాన్యాలకు, విధాన నిర్ణయాలు తీసుకునే వారికి ప్రదర్శించేందుకు ఒక అత్యుత్తమ వేదికగా మెడికాల్ నిలిచింది.




విమానాల్లో మరింత త్వరగా ఫోన్ వాడకం

హైదరాబాద్: భారత్‌లోని విమాన ప్రయాణికులు టెక్నాలజీని వినియోగించడంలో ముందుంటున్నారు. ముఖ్యంగా మొబైల్ ను ప్రయాణ సమయంలో విరివిగా వినియోగించాలని కోరుకుంటున్నారు. దీనిపై 2017 సిటా పాసింజర్ ఐటీ ట్రెండ్ సర్వే పలు వివరాలు వెల్లడించింది. ఈ సందర్భంగా ఇండియన్ సబ్‌కాంటినెంట్ ఈస్టర్న్ అండ్ సదరన్ ఆఫ్రికా వైస్ ప్రెసిడెంట్ మనీష్ జైక్రిష్ణ మాట్లాడుతూ భారత్‌లోని విమాన ప్రయాణికులు సెల్ఫ్ సర్వీస్ మొబైల్ టెక్నాలజీని వినియోగం కోసం డిమాండ్ చేస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని విమానయాన సంస్థలు ఈ దిశగా ప్రయత్నాలు సాగించాలన్నారు. కాగా ప్రస్తుతం విమానాల్లో వైఫ్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందిస్తున్నారు.

నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలోని వివిధ ప్రభుత్వ శాఖలల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు, కేంద్రంలో ఖాళీగా ఉన్న 14లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. శుక్రవారం దోమలగూడలోని ఎవి కాళాశాల ప్రాంగణంలో రాష్ట్ర నిరుద్యోగ జాక్ ఛైర్మన్ నీల వెంకటేశ్, గుజ్జ కృష్ణ అధ్యక్షతన నిరుద్యోగ మహాగర్జన జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 15లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల నోటిఫికేషన్లకై ఎదురు చూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు పూర్తి కావస్తున్నా.. ఇంతవరకు గ్రూప్-1, గ్రూప్-3, గ్రూపు-4 నోటిఫికేషన్ జారీ చేయలేదని తెలిపారు. రాష్ట్రంలో 21 కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం..ఆయా జిల్లాలలో సిబ్బంది కొరత కారణంగానే ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయలేక పోతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావాలంటే అందుకు తగ్గ సిబ్బంది కూడా ఉండాలన్న సంగతి పాలకులకు తెలియదా..? అని ప్రశ్నించారు. టీచర్, లెక్చరర్ పోస్టులతో పాటు ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్‌లను జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో 72 ప్రభుత్వ శాఖలలో 244 ప్రభుత్వ రంగ సంస్థలలో కూడా 14లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో భారీగా ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు త్వరలో ప్రధానమంత్రిని కలువనున్నట్లు కృష్ణయ్య వెల్లడించారు.



తెలంగాణలో నిరుద్యోగులకు శుభవార్త

● ఈ ఏడాది నుంచే నిరుద్యోగ భృతి అందించాలనే యోచన ● 15 లక్షల మంది నిరుద్యోగులకు లబ్ధి చేకూరేలా ప్రణాళికలు ● నెలకు రూ.2వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయం ● ఈ బడ్జెట్‌లో కేటాయింపులు ఉండేలా ఆర్థిక శాఖ కసరత్తు ● ప్రభుత్వంపై నెలకు రూ. 300 కోట్ల చెప్పున ఏడాదికి రూ.3600 కోట్ల అదనపు భారం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. నిరుద్యోగుల కోసం ఈ ఆర్థిక సంవత్సరం నుంచి భృతిని ప్రకటించనుంది. ఇందుకోసం అవలంభించాల్సిన విధివిధానాలపై కసరత్తు జరుగుతోంది. ఈ బడ్జెట్‌లోనే కేటాయింపులు ఉండేలా ఆర్థిక శాఖ అధికారులు లెక్కలు వేస్తున్నారు. ఉద్యమ సమయంలో అండగా ఉన్న నిరుద్యోగులు అనుకున్న విధంగా ఉద్యోగాల నోటిఫికేషన్లు రావడం లేదన్న అసంతృప్తితో ఉన్నారు. ఈ అసంతృప్తిని విపక్షాలు ఉపయోగించుకుంటున్నాయి. అందుకే అందరికీ చెక్ పెట్టేందుకు కేసీఆర్ ప్రభుత్వం కొత్త వ్యూహం పన్నింది.



అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించింది.

కాంగ్రెస్ ఆలోచనకు గండికొట్టేలా ఈ ఏడాది నుంచే నిరుద్యోగ భృతి ఇవ్వాలనే నిర్ణయానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తోంది. ప్రతీ నెలా పెన్షన్ తరహాలో నేరుగా నిరుద్యోగుల ఖాతాలో డబ్బు జమయ్యేలా పథకం రూపొందిస్తున్నారు. త్వరలోనే కేసీఆర్ ఓ ప్రకటన చేస్తారని సమాచారం.

మరోవైపు ఎవరిని నిరుద్యోగులుగా పరిగణించాలి, ఎంత మందికి భృతి అందించాలి అనే అంశాలు తేల్చడానికి అనుసరించాల్సిన విధివిధానాలపై ప్రస్తుతం ఆర్థికశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. నిరుద్యోగుల సంఖ్యపై లెక్కలు తేల్చడం కోసం సమగ్ర కుటుంబ సర్వే గణాంకాలను పరిశీలిస్తున్నారు. మొత్తం 15 లక్షల మంది నిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున నిరుద్యోగ భృతి అందించాలనేది కేసీఆర్ ఆలోచన ఆ లెక్కన నెలకు రూ.300కోట్ల చెప్పున ఏడాదికి రూ.3600 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడనుంది. అయితే కాలేజీ యాజమాన్యాల జేబులు నింపే ఫీజురీయింబర్స్‌మెంట్‌లాంటి పథకాలను అమలు చేసే బదులు నిరుద్యోగులకు జీవన భృతి కల్పించడమే మేలని కేసీఆర్ భావిస్తున్నట్లు సమాచారం.

అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణి పరీక్ష విజయవంతం

● ఒడిశా తీరంలో 'ధనుష్' పరీక్ష ● భూ, జల తలాల నుంచి ప్రయోగించగలిగే క్షిపణి ● 500 కిలోల అణ్వసాత్రలను మోసుకుపోగల సామర్థ్యం




బాలాసోర్ : ఇటీవలే స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన అగ్ని -2 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించిన భారత్ శుక్రవారం మరో పరీక్ష నిర్వహించింది. అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణి 'ధనుష్' పరీక్ష విజయవంతం అయిందని సంబంధిత అధికారులు ప్రకటించారు. ఒడిశా తీరంలో ఈ క్షిపణి పరీక్ష చేసినట్లు తెలిపారు. భూ, జల తలాల నుంచి ఈ క్షిపణిని ప్రయోగించవచ్చని చెప్పారు. ఈ క్షిపణి దాదాపు 500 కిలోల అణ్వస్త్రాలను మోసుకుపోగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని వివరించారు. శుక్రవారం ఉదయం 10.52 గంటలకు దీనిని పరీక్షించినట్లు సంబంధిత అధికారులు చెప్పారు.

రాయలసీమలో రెండో రాజధాని


● కర్నూలు డిక్లరేషన్-2018లో 16 అంశాలు ● సీమలో నాలుగు జిల్లాలను 8 చేయాలి ● ఏపీ రాజధానిపై బీజేపీ కీలక తీర్మానం

(కర్నూలు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ రెండో రాజధానిని రాయలసీమలో ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటన జారీ చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యురాలు శాంతారెడ్డి డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలోని ఎంఎస్-9 ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం బీజేపీ రాయలసీమ ముఖ్య నేతల సమావేశం జరిగింది. కర్నూలు డిక్లరేషన్-2018 పేరుతో ఈ సమావేశంలో 16 అంశాలపై తీర్మానం చేశారు. ఆ తీర్మానాల గురించి నేతలు మాట్లాడుతూ రాయలసీమలో అసెంబ్లీ భవనం నిర్మించి ప్రతి ఆరు నెలలకు ఒకసారి కర్ణాటక, మహారాష్ట్ర తరహాలో అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయం, ముఖ్యమంత్రి నివాసం, గవర్నర్ తాత్కాలిక విడిది నివాసాలను రాయలసీమలో ఏర్పాటు చేయాలని తెలిపారు. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించి, తాత్కాలిక భవనం కూడా రాయలసీమలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం రాయలసీమలో ప్రస్తుతం ఉన్న నాలుగు జిల్లాలను 8 జిల్లాలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం ప్రకటించాలన్నారు. గత బడ్జెట్‌లో జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు రాష్ట్ర బడ్జెట్ నుంచి ప్రత్యేక నిధి కింద రాయలసీమకు రూ.20 వేలకోట్ల నిధులు కేటాయించాలని కోరారు. 2018-19 నాటికి గాలేరు-నగరి, హంద్రీనీవా, గురురాఘవేంద్రస్వామి కాలువలను పూర్తిచేయాలని పేర్కొన్నారు. గుండ్రేవుల జలాశయం నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేయాలన్నారు. వేదవతి నదిపై 5టీఎంసీల జలాశయం నిర్మాణం, సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. రాయలసీమలో చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, దీనిపై ఉన్నతస్థాయి కమిటీతో విచారణ



జరిపించాలన్నారు. రాయలసీమ అభివృద్ధికి రూ. 10,000 కోట్ల నిధులు కేటాయించాలని, వీటికి చట్టబద్ధత కల్పించాలని పేర్కొన్నారు. రాయలసీమ అభివృద్ధి కోసం గతంలో ఉన్న రాయలసీమ అభివృద్ధి బోర్డును పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు హరీష్‌బాబు, డాక్టర్ హరినాథరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, కపిలేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల సాకారం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సింగరేణి కార్మికుల సొంతింటి కల సాకారం కానుంది. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని సింగరేణి అమలు చేసింది. రూ. 10 లక్షల రుణంపై వడ్డీ చెల్లింపునకు సింగరేణి బోర్డు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మాట్లాడిన సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్... దేశంలో ఏ ప్రభుత్వ సంస్థలోనూ లేని వినూత్న పథకం ఇది అని కొనియాడారు. దీంతో వెంటనే అమలుకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రూ. 10 లక్షల గృహ రుణంపై వడ్డీ మొత్తాన్ని సింగరేణి చెల్లించనుందని శ్రీధర్ తెలిపారు. ఇప్పటికే గృహ రుణం తీసుకున్నవారికి కూడా రూ. 10 లక్షల రుణానికి వడ్డీ చెల్లింపునకు నిర్ణయం తీసుకున్నట్లు సీఎండీ తెలిపారు. ఏడాదికి రూ. 130 కోట్ల వరకు వడ్డీ రూపంలో కార్మికులకు సింగరేణి చెల్లించనుందని శ్రీధర్ తెలిపారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి సీఎం కేసీఆర్ మంచి నిర్ణయం తీసుకున్నరని శ్రీధర్ కొనియాడారు.

మొదటి పేజీ తరువాయి

పడకేసిన సంక్షేమం



బీసీల సంక్షేమాన్ని ప్రకటించి, ఏ ఒక్క హామీ అమలు చేయకపోవడంతో బీసీలు కన్నెర్ర చేస్తోన్నారు. గతంలో ఉన్న పథకాలకు కొంత మెరుగులు దిద్ది గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీ కార్పొరేషన్, ఫెడరేషన్‌ల ద్వారా బీసీలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని, అందుకోసం బీసీ కార్పొరేషన్ రుణాలలో సబ్సిడీ శాతాన్ని 50శాతం నుంచి 80 శాతానికి పెంచి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. సబ్సిడీ రుణాలకోసం బీసీ కార్పొరేషన్, ఫెడరేషన్‌ల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్షలాది మంది దరఖాస్తు చేసుకోగా...అందులో 30వేల మందిని వివిధ పథకాలకోసం లబ్దిదారులను ప్రభుత్వ అధికారులు ఎంపిక చేశారు. వీరికి 2016 మార్చిలోగా రుణాలను అందించాల్సి ఉండగా, ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవంటూ అధికారులకు లేఖలు పంపి.. లబ్దిదారులకు మొండి చేయి చూపారు. బడ్జెట్‌లో కెటాయించిన రూ.125 కోట్లు ఎక్కడికి వెళ్లాయని బీసీలు ప్రశ్నిస్తున్నారు. అలాగే బీసీ ఫెడరేషన్లకు 2016-17 వార్షిక బడ్జెట్‌లో తెలంగాణ ప్రభుత్వం రూ.110 కోట్లు నిధులను కెటాయించింది. అలాగే బీసీ కార్పొరేషన్‌కు రూ.140 కోట్లు కెటాయించింది. గత ఏడాది కెటాయించిన నిధులను ఇంత వరకు విడుదల చేయక పోవడంతో బీసీ నిరుద్యోగులు పడిగాపులు కాస్తున్నారు. ఫెడరేషన్లతో పాటు బీసీ కార్పొరేషన్‌లో సబ్సిడీ రుణాలకోసం చేసుకున్న దరఖాస్తు దారుల్లోనూ ఆందోళన నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో రజక, నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్లకు మాత్రమే రూ.500కోట్లు ప్రభుత్వం కేటాయించడంతో మిగిలిన ఫెడరేషన్ల పరిస్థితి గందరగోళంగా మారింది. ఎంబీసీల అభివృద్ధికై రూ.1000 కోట్లు కేటాయించినా.. వాటిని ఏ ఏ సామాజిక వర్గాలకు అందజేయాలన్న విషయంపై గత బడ్జెట్ సమావేశాల నుంచి సందిగ్ధం నెలకొంది. బీసీల సమస్యలపై ఉద్యమాలను నిర్మించేందుకు బీసీ సంఘాలు శ్రీకారం చుట్టనున్నాయి.

ఏపీ కేబినెట్‌లో ఒక్క ముస్లిం కూడా లేరు

హైదరాబాద్,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికలు రాగానే మైనార్టీల జపం చేసే వ్యక్తి అని వైసీపీ ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా షేక్ అన్నారు. మోసాలపై ఆ వర్గానికి చెందిన ఎమ్మెల్యే ముస్తఫా మండిపడ్డారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ముస్లింల ద్రోహి అన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల తర్వాత చంద్రబాబుకు మైనార్టీలు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క ముస్లింకు కూడా అవకాశం ఇవ్వకపోవడం మైనార్టీలపై చంద్రబాబుకు ఉన్న ప్రేమను బహిర్గతం చేసిందన్నారు.ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి, వారి అభివృద్ధికి కృషి చేసిన ఘనత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందన్నారు. మైనార్టీలంతా వైసీపీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని తెలిపారు. చంద్రబాబు ముస్లింలకు చేసిందేమీ లేదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్నికలు రాగానే చంద్రబాబుకు మైనార్టీలు గుర్తొస్తారని, ఎన్నికలు ముగిసేవరకు మైనార్టీల జపం చేస్తారని ఎమ్మెల్యే ముస్తఫా ఎద్దేశా చేశారు.

ఆధార్ ఉంటేనే పాస్‌బుక్

కొంత సమయం పడుతుంది. అయినా ఫర్వాలేదు. కలెక్టర్లతో మాట్లాడి ఖచ్చితమైన వివరాలు తెప్పించాలి. అసైన్డ్ దారులకు కూడా భూమి యాజమాన్య హక్కులపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పాస్ పుస్తకాల్లో నమోదయ్యే వివరాలను ఒకటి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించాలి. తొందరపాటులో పొరపాట్లు దొర్లే అవకాశం ఉంది. మార్చి 11ననే పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని నిర్ణయించిన మాట నిజం. అయితే అసైన్డ్ భూముల యజమానులను గుర్తించడం, వివరాలను పరిశీలించడం, వ్యవసాయేతర భూముల వివరాలు కూడా నమోదు చేయడం లాంటి పనులన్నీ చేయడానికి కొంత సమయం పడుతుంది. పాస్ పుస్తకాల తయారీ పక్కాగా జరిగిన తర్వాతే పంపిణీ కార్యక్రమం చేపట్టాలి అని ముఖ్యమంత్రి చెప్పారు. భూ రికార్డులను పక్కాగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఆధార్ నెంబరును అనుసంధానం చేయాలని నిర్ణయించాం. మేడ్చల్, రంగారెడ్డితో పాటు కొన్ని జిల్లాల్లో కొందరు తమ ఆధార్ నెంబరును అనుసంధానం చేయించుకోలేదు. అలాంటి వారు ఇప్పటికైనా అధికారులకు ఆధార్ నెంబర్ ఇవ్వాలి. ఆధార్ నెంబరు ఇవ్వని వారి భూములను బినామీలుగా గుర్తించే అవకాశం ఉంది అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. జోషి, ప్రభుత్వ సలహాదారు అనురాగ్ శర్మ, ముఖ్య కార్యదర్శులు నర్సింగ్ రావు, రాజేశ్వర్ తివారి, భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం ప్రత్యేక అధికారి వాకాటి కరుణ, సిఎం కార్యదర్శి స్మితా సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి నెలాఖరు నాటికి అన్ని గ్రామాలకు మంచినీళ్లు : సిఎం కేసీఆర్


ఈ ఏడాది మార్చి 31 నాటికి అన్ని గ్రామాలకు మంచినీళ్లు చేరాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు. గ్రామాలకు పైపులైన్లు వేసుకుంటూనే సమాంతరంగా గ్రామాల్లో అంతర్గత పైపులైన్ల నిర్మాణ పనులు కూడా చేపట్టాలని సిఎం చెప్పారు. గ్రామాల్లో అంతర్గత పైపులైన్లు నిర్మించి, ఇంటింటికీ నల్లాలు బిగించి మంచినీళ్లు సరఫరా చేసే విషయంలో ఎమ్మెల్యేలు చొరవ చూపాలని సిఎం కోరారు. మార్చి చివరి నాటికి ఓ.ఆర్.ఆర్.లోపలి గ్రామాలన్నింటిలో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథపై



ప్రగతి భవన్ లో శుక్రవారం సిఎం సమీక్ష నిర్వహించారు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి, ముఖ్య కార్యదర్శి నర్సింగ్ రావు, స్మితా సభర్వాల్, మిషన్ భగీరథ అధికారులు, వర్కింగ్ ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాపై చంద్రబాబు పూటకో మాట మాట్లాడుతున్నారు

వైసీపీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ



హైదరాబాద్,సూర్యబ్యూరో: ఏపీకి ప్రత్యేక హోదాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూటకో మాట మాట్లాడుతున్నారని వైసీపీఅధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ ధ్వజమెత్తారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో వాసిరెడ్డి పద్మ మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక హోదా గురించి వైఎస్ జగన్ శాసనసభలో మాట్లాడితే మీకేం తెలుసని చంద్రబాబు గద్దించారు. ఇక వైఎస్ జగన్ యువభేరి సదస్సులకు హాజరైతే కేసులు పెడతామని విద్యార్థులు, యవకులను సైతం బెదిరించారు. బంద్ జరిగితే విఫలం చేయడానికి కుట్రలు పన్నారు. బంద్‌లో పాల్గొన్నవారిపై ఉక్కుపాదం మోపారు, కేసులు పెట్టారు. నాలుగేళ్లు ప్రత్యేక హోదా వద్దని...ఇప్పుడు మళ్లీ కొత్త రాగం ఆలపిస్తున్నారు. ఇన్నాళ్లు తాను తప్పు చేశానని చంద్రబాబు ఎందుకు అంగీకరించడం లేదు. హోదాపై చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదు. ప్రజలు తంతారనే చాటుమాటుగా మాట్లాడుతున్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేంద్రాన్ని గట్టిగా డిమాండ్ చేయండి.ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే ఏపీ పరువు పోతోంది. సీఎం, లోకేశ్, మంత్రుల అవినీతికి భయపడి మాకీ సంస్థ కేంద్రానికి లేఖ రాసింది. చంద్రబాబు అంతర్జాతీయ స్థాయిలో కొత్త రాజధాని పరువును తీశారు. టీడీపీ నేతలు కాంగ్రెస్‌తో కుమ్మక్కై వైఎస్ జగన్‌పై కేసు వేశారు. అనేకమంది ఐఏఎస్‌లు పెట్టుబడిదారులను ఇబ్బంది పెట్టారు. అయినా జగన్‌పై ఏ కంపెనీ ఎవరికీ ఫిర్యాదు చేయలేదు. చంద్రబాబుపై మాత్రం చాలా కంపెనీలు కేంద్రానికి ఫిర్యాదు చేశాయి. మరిషెస్ కంపెనీ తమ సమస్యలను పరిష్కరించాలని కేంద్రానికి లేఖ రాస్తే నోటీసులని ప్రచారం చేస్తున్నారు.

ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు







చెప్పారు. భారత్ కెనడాకు సహజమైన భాగస్వామి అని పేర్కొన్నారు. ప్రజల మధ్య సంబంధాలు బలపరిచే అంశంపై చర్చించినట్లు చెప్పారు. ఇరు దేశాల ఆర్థిక భాగస్వామ్యంతో ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. రెండు గంటల పాటు జరిగిన మోదీ, ట్రూడో సమావేశంలో ఎనర్జీ కో-ఆపరేషన్ సహా ఆరు ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఇరువురు నేతలు ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, తీవ్రవాదం అంశాలతో పాటు వాణిజ్యావకాశాలను పెంచుకునే విషయాలపై చర్చించారు. విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ కూడా కెనడా ప్రధానితో సమావేశమై ఇరు దేశాల సత్సంబంధాల బలోపేతంపై చర్చించారు. పలు వివాదాలను పెనవేసుకున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఇండియా పర్యటన తుది దశకు చేరుకుంది. శుక్రవారం ఆయన తన భార్య, పిల్లలతో సహా న్యూఢిల్లీకి చేరుకోగా, ప్రధాని నరేంద్ర మోడీ సాదరపూర్వకంగా స్వాగతం పలికారు. భారత పర్యటనలో తన చివరి అడుగును దేశ రాజధానిలో మోపిన ట్రూడోకు ఘన స్వాగతం లభించింది. ఆయనను చూడగానే మోడీ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరు నేతల మధ్య చర్చలు సాగనున్నాయి. ఉగ్రవాదం సహా అన్ని విభాగాల్లో ఇండియా, కెనడాల మధ్య బలమైన బంధాన్ని తాము కోరుతున్నామని, ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్య దేశాలుగా ఉన్న ఇండియా, కెనడాల వృద్ధి మిగతా దేశాలకు మార్గదర్శకమని ఈ సందర్భంగా మోడీ వ్యాఖ్యానించారు. శుక్రవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌కు వచ్చిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, ఆయన సతీమణి, ముగ్గురు బిడ్డలకు ప్రధాని నరేంద్ర మోడీ స్వాగతం పలికిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. వారు కారు దిగగానే, ట్రూడోకు ఎదురెళ్లిన ప్రధాని షేక్ హ్యాండ్ ఇచ్చి ఆలింగనం చేసుకున్నారు. ఆ తరువాత ఆయన సతీమణి రెండు చేతులెత్తి నమస్కరించగా, ప్రతి నమస్కారం చేశారు. ఆపై ట్రూడో పెద్ద కుమారుడు జేవియర్ వచ్చి మోడీకి షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆ తరువాత కుమార్తె ఎల్లా గ్రేస్ తన వద్దకు రాగా, 'మై డియర్ ఫ్రెండ్' అంటూ ఆమెను దగ్గరకు తీసుకున్నారు. 2015లో కెనడా పర్యటనకు మోడీ వెళ్లినప్పుడు ఎల్లా గ్రేస్‌ను కలిసి, ఆమె రెండు చెవులనూ పట్టుకుని మోడీ ఫోటో దిగగా, అది వైరల్ అయిన సంగతి తెలిసిందే. అప్పట్లోనే ఇండియాకు రావాలని ఎల్లాను మోడీ కోరారు. ఇప్పుడు నాటి ఘటనను ఎల్లాకు గుర్తు చేసిన మోడీ ఆపై ట్రూడో చిన్న కుమారుడు హడ్రియన్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చారు.

మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరానికి తొలగిన అడ్డంకి

తిరస్కరించింది. సుప్రీం తీర్పు చెంపపెట్టు: హరీష్‌రావు సుప్రీం కోర్టు తీర్పుపై నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టుకు హరీష్‌రావు, అడిషనల్ ఎజీ రామంచందర్రావు, ఇంజనీర్లు హాజరయ్యారు. కేసు వాదనలను మంత్రి స్వయంగా పరిశీలించారు. పిటిషన్ కొట్టివేసిన విషయాన్ని సీఎం కేసీఆర్‌కు హరీష్‌రావు ఫోన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ కుటిల యత్నాలకు సుప్రీం తీర్పు చెంపపెట్టు అన్నారు. ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ 100 పైగా పిటిషన్లు వేసిందని గుర్తు చేశారు. పిటిషన్ల వెనుక ఎవరున్నది త్వరలో అసెంబ్లీలో బయటపెడతామన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పాకులాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది చివరి కల్లా కాళేశ్వరం నీటిని రైతులకు అందిస్తామన్నారు. నేటి తీర్పుతో తెలంగాణ రైతుల కాల సాకారం కానుందని ఆనందం వ్యక్తం చేశారు.



జర్నలిస్టుల దాడులపై డీజీపీని కలిసిన ఏపిజెఎఫ్ నాయకులు

విజయవాడ, సూర్య బ్యూరో : మహా టీవీ జర్నలిస్టుల పై దాడికి యత్నించిన నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని శుక్రవారం మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో డీజీపీ మాలకొండయ్యకి ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం (ఏపీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చెవుల కష్ణాంజనేయులు, నాయకులు శ్రీరాంయాదవ్, యామినేని వెంకటరమణ, కొండూరి శ్రీనివాసరావు, ప్రసాద్ బాబు, అనిల్, రంగారావు, మారుతి వినతిపత్రం అందించారు. డీజీపీ మాలకొండయ్య సానుకూలంగా స్పందిస్తూ నేటి సమాజంలో ప్రజలకు మీడియా ఆక్సిజన్ లాంటిదని అది అందరికి అవసరమేనని జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలకు పాత్రికేయులు ఎంతో అవసరమని నేడు నడుస్తున్న ప్రసార మాధ్యమాల వల్లనే ప్రజల్లో మరింత అవగాహన పెరుగుతుందన్నారు. అలాంటి జర్నలిస్టులపై దాడులు చేయడం మాకు బాధ కలిగించిందని ఆయన పేర్కొన్నారు. విజయనగరం సంఘటన ఇప్పటికే తెలిసిందని, ఆ సంఘటనపై నిజానిజాలు నిర్ధారించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అధ్యక్షులు కష్ణాంజనేయులు మాట్లాడుతూ పాత్రికేయులుగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రభుత్వానికి వారధిగా ఉంటున్నామని అలాంటి జర్నలిస్టులపై దాడులు చేయడం బాధకరమన్నారు. మాకు, మా కుటుంబాలకు ప్రస్తుత సమాజంలో రక్షణ కరువయ్యిందని డీజీపీకి తెలియజేశారు. హై పవర్ కమిటీ ఏర్పాటు చేసి సంవత్సరాలు గడుస్తున్నా కానీ జిల్లా స్థాయిలో సమావేశాలు జరుగలేదని అందుకే దాడులు అధికం అవుతున్నాయన్నారు. దయచేసి మా పాత్రికేయులపై జరుగుతున్న దాడులను పూర్తిగా అరికట్టాలని అదే విధంగా మహాటివి వాహనాలపై విజయనగరంలో దాడి చేయడం హేయమైన చర్య అని వెంటనే ఆ నిందితులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వైద్య విద్యతో భవిష్యత్ అంధకారం

- రోడ్డున పడ్డ ఫార్మ్-డి విద్యార్థులు
- డాక్టర్ హోదా అంటూ ప్రచారం
- కేరళ, మహారాష్ట్రలలో ప్రభుత్వ ఉద్యోగాలు
- తెలంగాణలో ఫార్మసీ కౌన్సిల్ ఏదీ?
- 22 రోజులుగా కొనసాగుతున్న ఆందోళనలు

ఖమ్మం, మేజర్‌న్యూస్ : అభివృద్ధి చెందాం అని చెప్పుకుంటున్న మనదేశంలో విద్యా విధానంపై ఇంకా స్పష్టత లేకపోవటం సిగ్గుచేటు. ప్రభుత్వ అనుమతితో అనేక కోర్సులు ప్రవేశ పెడుతున్నారు. కాలనుగుణంగా ప్రవేశ పెడుతున్న ఈ కోర్సులకు దనార్జనే ప్రధానద్యేయంగా మారింది. చదువుకున్న చదవుకు ఉద్యోగానికి ఏలాంటి సంబంధంలేకుండానే చదవుల వ్యాపారం జోరుగా సాగుతుంది. అలాంటిదే ఫార్మ్–డి కోర్సు. ఫార్మసీలో సీటు దొరికిందంటే అమెరికాకు విసా దొరికిట్లే, ఫార్మసీ కొర్సులకు ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. డాలర్ల పంటపండించినట్టే డబ్బులే డబ్బులు. మీ అమ్మాయి, అబ్బాయి విదేశయానం ఖాయం అంటూ తెగ ఊదరగొట్టారు విద్యా వ్యాపారులు. దీంతో ఫార్మసీకి డిమాండ్ ఉండటంతో దానికన్నా గొప్పది పైగా పేరుకు ముందు డాక్టర్ తగిలించుకునే అవకాశం (యంబిబియస్ లేకపోయినా) రావ టంతో ఆనందపడిపోయారు. ఈ కోర్సులో చేరేందుకు గంతులు వేశారు. 2008లో ఫార్మ్–డి కోర్సుకు అనుమతినిచ్చింది ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (డాక్టర్ వ్యక్తికి ఉన్న రోగానికి మందులిస్తే వాటిని ఎలా వాడాలి? ఎంత మోతాదులో వాడాలి? రోగికి ఆ మందు ఎంత మేర పనిచేస్తుందో చెప్పేకోర్సు డాక్టర్ ఆఫ్ ఫార్మసీ) కోర్సు కాల వ్యవధి 6 సంవత్సరాలు ఇందులో 5 సంవత్స రాలు చదువు, ఒక సంవత్సరం ఇంటర్‌నర్‌షిప్ ఉంటుంది. ఈ కోర్సు డాక్టర్‌తో సమానమాని డాక్టర్ పేరుతో విద్యార్థి బయటకు వస్తాడని యంబిబియస్‌కు సమానమైన విద్య అని విదేశాల్లో దీనికి బాగా గిరాకి ఉందని విద్యను వ్యాపారంగా మార్చుకున్న వ్యాపార వర్గాలు విస్తృత ప్రచారం గావించాయి. పేపర్లలో పెద్దపెద్ద ప్రకటనలు, సీటు పొందాలంటేనే గగనంగా మార్చారు. ఎంట్రన్సులో సీటు రాకపోతే లక్షల్లో డొనేషన్లు పెట్టి సీటు కొనుగొలు చేశాలా చేశారు. దీంతో దీనిపై మోజుతో



డబ్బులు చేతులో లేకపోయినా తమ పిల్లల భవిష్యత్ బాగుండాలని అప్పులు చేసి ఈ కోర్సును చేయించారు తల్లిదండ్రులు. కోర్సు పూర్తి అయింది. కాని ఉద్యోగాలు మాత్రం రాలేదు. వీరిని ఏలా ఉపయో గించుకోవాలో ఏలాంటి ఉద్యోగాలు ఇవ్వాలో తెలియని పరిస్థితి నెలకొన్నది పాలకులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 263 కళాశాలలు ఉండగా తెలంగాణలో 63 క ళాశాలల నుంచి 12 వేల మంది విద్యార్దులు 2014లోనే తమ కోర్సును పూర్తిచేసి బయటకు వచ్చారు. గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగాలకోసం కోర్సు పూర్తి చేసిన విద్యార్దులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించలేదు. ఉద్యోగాలు వస్తాయాన్న గ్యారంటీ లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఉద్యోగాల కోసం రోడ్డు ఎక్కారు. ఫిబ్రవరి 1 నుంచి గత 23 రోజులుగా రాష్ట్ర వ్యాపి తంగా ఆందోళనలు చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల లోని కలెక్టర్ కార్యా లయాల ముందు నిరసనలు చేపట్టారు.వివిధ జిల్లాల్లో ఎమ్మెల్యేలకు తమ గోడు చెప్పుకుని న్యాయం చేయాలని వేడుకున్నారు. అయినా ప్రభుత్వం నుంచి ఏలాంటి సానుకూల స్పందన రాలేదు. భవిష్యత్‌లో తమ ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేసేందుకు కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు ఆందోళన చేస్తున్న విద్యార్దులు చెబుతున్నారు. ఈ కోర్సును ప్రవేశపెట్టినప్పుడే పూర్తిచేసిన విద్యా ర్థులకు ఏలాంటి ఉద్యోగాలు ఇవ్వాలనే స్పష్టత ఇవ్వలేదు. కేరళ, మహారాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే ఈ కోర్సు పూర్తిచేసిన విద్యార్దులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాయి. కేంద్రప్రభుత్వం 2015లో ఫార్మసీ ప్రాక్టీస్ రెగ్యులరైజేషన్ పేరుతో ఒక చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టానికి కేరళ, చత్తీస్‌ఘడ్ ప్రభు త్వాలు మాత్రమే ఆమోదంతెలిపాయి. మిగతా రాష్ట్రాలు చట్టాన్ని అమోదించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా 2015లో ఫార్మ్–డి విద్యార్థుల ఉద్యోగ అవకాశాలపై త్రిసభ్య కమిటి వేసింది. ఈ కమిటీలో డి.ఎం,ఇతో పాటు డ్రగ్ కంట్రోల్ ఆథారిటీ నుంచి తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ నుంచి కమిటీలో సభ్యులుగా నియమించారు. కాని ఇంతవరకు ఈ కమిటీ సమావేశం నిర్వహించకపోవటం శోచనీయం. విచిత్రమేమంటే తెలంగాణలో ఇంత వరకు ఫార్మసీ కౌన్సిల్ నియామకం జరగలేదు. కాని తెలంగాణ ప్రభుత్వం ప్రపంచంలోనే నెంబర్ వన్ ఫార్మ హబ్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇక ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో పెట్టబడులు పెడితే పెద్దఎత్తున రాయితీలు కల్పిస్తున్నట్లు తెగ ప్రచారం చేసుకుంటున్నారు. సింగల్ విండో ద్వారా పరిశ్రమలు పెట్టే వారికి అనుమతులు అంటూ గొప్పలు చెప్పుకుం టున్నారు. కాని రాష్ట్రంలో లక్షలు ఖర్చుపెట్టి ఫార్మ్–డి పూర్తిచేసిన విద్యార్దులకు ఉద్యోగాలు కల్పించటంలో మాత్రం శ్రద్దపెట్టడంలేదు. ఫార్మడికి అనేక పశ్చాత్య దేశాల్లో మంచి డిమాండ్ ఉన్న మాట వాస్తమే అయినప్పటికి ఒక వేళ ఒకరో ఇద్దరో ఈ పట్టాపై విదేశాలకు వెళ్లినా ఈ పట్టాతో ఉద్యోగాలు ఇవ్వరు. అక్కడ కోర్సులో ఉత్తీర్ణులు కావల్సిందే. ఇప్పటికే 15 నుంచి 20 లక్షలు ఖర్చుపెట్టి కోర్సు చేసిన విద్యార్థులు విదేశాలకు వెళ్ళాలంటే ఖర్చుతో కూడుకున్నదై భారంగా మారింది. వీరిని తెలంగాణ ప్రభుత్వం కూడా కేరళ, మహారాష్ట్ర ప్రభుత్వాల మాదిరిగా ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించాలిలని విద్యార్దులు కోరుకుంటున్నారు. వీరి నియామకం వల్ల డాక్టర్స్‌కు ఇబ్బంది ఏర్పడుతుందనే వాదనలో ఏలాంటి హేతుబద్దత లేదని డాక్టర్లు పేషంట్‌కు రోగ నిర్దారణ చేస్తే వాటికి సంబంధించిన మెడిషన్ మాత్రమే ఇచ్చే అధికారం వీరికి ఉంటుంది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనెడా, బ్రిటన్ లాంటి దేశాలలో ఇప్పటికే డాక్టర్, ఫార్మసిస్టులకు మధ్య లక్ష్మణరేఖ గీసి ఉంది. అందువల్ల డాక్టర్ల బయపడాల్సిన పనిలేదనేది విద్యార్దుల వాదన. రోగికి నాణ్యమైన వైద్య సేవను అందించాలను ఉద్ధేశ్యంతోనే ఈ కోర్సును ప్రవేశపెట్టారు. కానీ అందుకు తగ్గట్లుగా వీరికి ఉద్యోగావకాశాలు కల్పించటంలో పాలకులు శ్రద్ద చూపటంలేదనే విమర్శలు ఉన్నాయి.

ఉర్దూకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం


ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఉర్దూ మీడియంకు తెలంగాణ ప్రభుత్వం అత్యం త ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. గత ప్రభుత్వాలు ఉర్దూను నిర్లక్ష్యం చేసినా, తెలంగాణ ప్రభు త్వం ద్వితీయ భాషగా గుర్తించిందని కడియం శ్రీహరి తెలిపారు. ఉర్దూ మీడి యం బి. ఏ రెండో సంవత్సరం హిస్టరీ సబ్జెక్టు పుస్తకాలను శుక్రవారం సచివాలయంలోని తన చాంబర్‌లో ఆయన విడుదల చేశారు. నాంపల్లి ప్రభు త్వ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు డాక్టర్ సమీనా బషీర్ ఈ పుస్తకాలను రచించారు. గత ఏడాది బి.ఏ హిస్టరీ మొదటి సంవత్సరం పుస్తకాలను విడుదల చేయగా, ఈ సంవత్సరం రెండో సంవత్సరం బి.ఏ హిస్టరీ వుస్తకాలను విడుదల చేశారు. ఉర్దూ మీడియంలో ఇలాంటి పుస్తకాలు మరిన్ని రావాలని కడియం శ్రీహరి ఆకాంక్షించారు. ఈసందర్భంగా పుస్తక రచయితను, ఆయన బృందాన్ని ఉపముఖ్యమంత్రి అభినందించారు.

శృంగేరి పీఠాధిపతి రాష్ట్ర పర్యటన ఖరారు

మార్చి ఒకటిన గద్వాల చేరుకోనున్న స్వామిజీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: శృంగేరి పీఠాధిపతి శ్రీ విధుశేఖరభారతి స్వామి మార్చి మొదటివారంలో తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. స్వామి పర్యటన ఖరారవడంతో ఆయనను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యఅతిథిగా తెలం గాణ ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు స్వామికి ఘనస్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తు న్నారు. స్వామి గద్వాలకు చేరుకోగానే దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్‌రెడ్డి, దేవాదాయ కార్యదర్శి శివశంకర్, శృంగేరిపీఠం ఆస్థాన విద్వాం సులు బాచంపల్లి సంతోషకుమారశాస్త్రి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగ తం పలుకుతారు. శ్రీ విధుశేఖరభారతి స్వామి పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరి ంచిన తర్వాత ఈ నెల 18న విజయయాత్రను ప్రారంభించారు. భద్రావతి, దావనగిరి, బళ్లారి, గంగావతి మీదుగా రాష్ట్రంలోని గద్వాలకు చేరుకుంటారు. మార్చి 1న గద్వాలలో, 2న వనపర్తిలో, 3న మహబూబ్‌నగర్‌లో, 4న అచ్చం పేటలో పర్యటిస్తారు. ఏప్రిల్ 10 వరకు ఏపీలో పర్యటించి 11న హైదరాబాద్ చేరుకుంటారు. ఏప్రిల్ 11 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో స్వామి బస చేయనున్నారు.


ఎకరానికి రూ. 8 వేలు ఇవ్వడం దేశానికి ఆదర్శం



- రైతులు వ్యవసాయాన్ని కష్టపడి కాకుండా ఇష్టపడి చేయాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

కరీంనగర్ –సూర్యప్రతినిధి : ఎకరానికి రూ.8వేలు ఇవ్వడం దేశానికి ఆదర్శం అని రాష్ట్ర వ్యవ సాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ నెల 26న రాష్ట్ర ముఖ్యమంత్రి కరీంనగర్‌జిల్లాలో అంబేడ్కర్ స్టేడియంలో జరుగు ప్రాంతీయ రైతు సమన్వయ సమితి సదస్సు ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించడానికి మంత్రి హజరై మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతుల భవిష్యత్తు మార్చడానికి గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన విధనమే గ్రామ, మండల, జిల్లా రాష్ట్ర రైతు సమన్వయ సమితిలు అని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎకరానికి రెండు పంటలకు 8వేలు ఇవ్వడం, కోటి ఎకరాలకు నీళ్లు ఇవ్వడం దేశానికి ఆదర్శమని మంత్రి తెలిపారు. వ్యవసాయం అంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చేయాలని వలసలు తిరిగివచ్చే విధంగా పంట వేసి దగ్గర నుండి అమ్మె వరకు అండగా ఉంటామని మంత్రి అన్నారు. కరీంనగర్ జిల్లాలో 16 జిల్లాల నుండి మంత్రులు, ఎంపిలు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, మార్కెట్ కమిటి చైర్మేన్లు, జిల్లా పరిషత్ చైర్మేన్లు మండల సమన్వయ సమితిలు 10వేల వరకు, రైతులు, వ్యవసాయ విస్తరణాధికారులు, వ్యవసాయాధికారులు, హర్టికల్చర్ సిబ్బంది, కో ఆపరేటివ్ సభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ సదస్సు ఉదయం 10.30 మొదలైన మొదట ముఖ్యమంత్రి సందేశనాంతరం మధ్యాహ్నం భోజన విరామ సమయం అనంతరం రైతులతో నేరుగా సుదీర్గమైన చర్చ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. అలాగే వ్యవసాయాధికారులు రైతులు గ్రీన్, పింక్ కలర్ పేర్లు ఇచ్చి గ్రీన్ కలర్ సలహా లు, సూచనలు, పింక్ కలర్ అనుమానాలను నివృత్తి చేయుటకు ఇవ్వబడు తుందని మంత్రి అన్నారు. ఈ సదస్సుకు వచ్చి గ్రామాలకు వెళ్లే రైతులలో నూత నోత్సవంతో వ్యవసాయం చేయుటకు తోడ్పడుతుందని మంత్రి అన్నారు. అనంతరం మంత్రి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను, బారికేడ్లను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి. ఇఇని ఆదేశించారు. మైకులో ఏటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరును ఆదేశిం చారు. ఎండ తీవ్రత పెరుగుతున్నందున వచ్చిన రైతులకు మంచినీటి సౌకర్యం ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కరీంనగర్‌కు వచ్చు అన్ని దారులలో స్వాగత తోరణాలు కొబ్బరి మండలు, అరటి ఆకులతో తోరణాలను బ్రహ్మాండంగా చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట కెడిసిసి బ్యాంకు చైర్మేన్ కోడూరి రవీందర్‌రావు, జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్, అసిస్టెంటు కలెక్టర్ ప్రావీణ్య, డిఆర్‌వో అయేషామస్రత్,ఖానం, ఆర్‌డివో బి. రాజ గౌడ్, ఆర్ అండ్ బి, ఇఇ. వ్యవసాయాశాఖాధికారి శ్రీధర్, మార్కేటింగ్ శాఖ ఉప సంచాలకులు, పద్మవతి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు తదితరులు పాల్గొన్నారు.


వైసీపీ నేతల తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారు



శ్రీకాకుళం,సూర్యబ్యూరో: వైసీపీ నేతల తీరును ప్రజలు అసహ్యించుకుంటు న్నారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. శుక్రవారం మంత్రి మాట్లాడు తూ వైసీపీ ఎమ్మెల్యేలను ప్రలోభపెడుతున్నామని విమర్శ లు చేస్తున్నారని, వైసీపీ నేతల వద్ద ఆధారా లుంటే బయట పెట్టాలని సవాల్ విసిరారు. అధికారు లను బ్లాక్ మెయిల్ చేయటం ప్రతిపక్ష నేత జగన్ నైజమని ఆరోపిం చారు. జగన్ కారణంగా ఎంతో మంది ఐఏఎస్‌లు జైలుకెళ్లారని అచ్చెన్న అన్నారు.

కిడ్నీ విభాగంలో గాంధీది ప్రత్యేక చరిత్ర

మంత్రి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కిడ్నీ వ్యాదుల నివారణ, అవగాహన చైతన్యంతో పాటు, కిడ్నీ మార్పిడుల విషయంలో గాంధీ దవాఖానాది ప్రత్యేక చరిత్ర అని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అవగాహన చైతన్యంతోనే వ్యాధుల అదుపు సాధ్యమవుతుందని, వ్యాధులు ముదిరాక దవాఖానా చుట్టూ తిరగడం కంటే, వాటిని అదుపు చేసుకోవడం మంచిదన్నారు. భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు కల్పించి ఈ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. గాంధీలో కిడ్నీ విభాగం ఆవిష్కరించి 25ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి



భానుపురి, మేజర్‌న్యూస్: విద్యార్థులు పాఠ శా ల స్థాయిలోనే సైన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని మున్సిపల్ కమీషనర్ యన్. శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో (బాలురు) ఈ నెల 28న జాతీయ సైన్స్‌డేను పరస్కరించు కొని ఫోరంఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్, తెలంగాణ బయోసైన్స్ ఫోరం ఆద్వర్యం లో విద్యార్థులకు మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన ముఖ్యతిదిగా హజరై మాట్లాడుతూ సైన్స్‌తో దేశంలో ఎన్నో అద్బుతాలు సృష్టించవచ్చాన్నారు. అనంతరం సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్ష ప్రశ్నావళిని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఫోరం టీచర్స్ జిల్లా అధ్యక్షులు రామలింగారెడ్డి, ఎ. వెంకన్న, ఆర్. కిషన్‌రావు, సత్యంబాబు, కిషన్‌రావు, ఆదాం, గోపారపు రాజు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.

దక్షిణాది తారలతో ప్రత్యేక హోదా ఉద్యమ కెరటం



విజయవాడ, సూర్య బ్యూరో : విశాఖ సాగర తీరాన దక్షిణాది తారలతో ప్రత్యేక హోదా ఉద్యమ కెరటానికి కమల్, రజనిలను ఆహ్వానించనున్నట్లు తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ప్రకటనలో తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలలోని ప్రజా ప్రతినిధులందరూ పార్టీలకు అతీతంగా ఉన్న 130 పార్లమెంట్ సభ్యులందరూ ఆంధ్రప్రదేశ్‌కి జరిగిన అన్యాయానికి, దక్షిణాదిపై కేంద్ర వివక్షకు వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడాలని, దక్షిణాది ప్రజలందరూ కూడా ఒకటవ్వాలని, తెలుగు ప్రజల హక్కు అయిన ప్రత్యేక హోదాపై కేంద్ర సర్కార్ నిర్లక్ష్య వైఖరిపై పోరాటానికి మద్దతునిస్తూ, విభజన చట్టంలోని హామీలను కేంద్రం నేరవేర్చకపోవడం పై తమిళనాడు తెలుగు యువశక్తి తరవున కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి సంఘీభావం తెలిపారు, దక్షిణాదికి చెందిన రజనీకాంత్, కమలహాసన్, మమ్ముట్టి, మోహన్‌లాల్, చిరంజీవి, విశాల్, శివరాజ్‌కుమార్, ఉపేంద్ర తదితరులు దక్షిణాది పై కేంద్ర వివక్షకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలలో పాల్గొని తమ సంఘీభావంను తెలిపి మేము అంత ఒక్కటే అనే సంకేతంను ఉత్తరాది వారికి ఇవ్వవలసిన అవసరం ఉండి దక్షిణాది ప్రజల పక్షాన మేము ఉన్నాము అని నిలబడవలసిన బాధ్యత నటులకు ఉందని తెలియ చేయటంలో భాగంగా తాను త్వరలో ఆ దిశగా దక్షిణాది సినీ కళాకారులను కలిసి విశాఖలో దక్షిణాది సినిమా కళాకారులతో విశాఖ సాగర తీరాన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సాగరతీరాన ఆంధ్ర హోదా ఉద్యమ కెరటం అనే నినాదంతో ప్రజలు ముందుకు సాగకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని, ప్రాంతీ య ఉద్రేకలకు తావులేకుండా అన్ని ప్రాంతాల అభివద్ధి సమతుల్యంగా వుండేందుకు ప్రధాని నాయకత్వంలోని కేంద్రప్రభుత్వం అడుగులు వేయాలని, అలా జరగని పక్షంలో రాబోయే ఎన్నికల్లో బి.జె.పి.కి తగిన బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని, ప్రధాని వెంటనే యుద్ద ప్రాతిపదికన విభజన చట్టంలో తెలియచేసిన అన్ని అంశాలను నెరవేర్చి దక్షిణాది ప్రజల గుండెల్లో స్థానంను పొందాలని కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఒక ప్రకటనలో కేంద్రంను డిమాండ్ చేశారు.

'రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి'



భానుపురి, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పా టు చేసి పేద రెడ్లను ఆదుకోవాలని రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్డి కులస్తులను ప్రత్యేక గురుకులాలు, స్టడిసర్కిల్ లు ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన ప్రతి రెడ్డి రైతుకు రూ. 5వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. నిరుపేద రెడ్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించే రెడ్డి జాగృతి మహదీక్ష కార్యక్రమానికి రెడ్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కుసుమవారిగూడెంకు చెందిన గంగ లింగారెడ్డిని నియమిస్తు రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్‌రెడ్డి నియామక పత్రం అందచేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కోట వెంకట్‌రెడ్డి, నాయకులు సురుకంటి నర్సిరెడ్డి, చూడి లింగారెడ్డి, కొణతం వెంకట్‌రెడ్డి, వెన్న వెంకట్‌రెడ్డి, కృష్ణరెడ్డి, అనిల్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


25న కొరగంజి ఉచిత మినరల్ ప్లాంట్ ప్రారంభోత్సవం

విజయవాడ, సూర్య బ్యూరో : కొరగంజి శేఖర్‌బాబు 72వ జయంతి వేడుకల్లో భాగంగా ఈనెల 25న కొత్తపేటలోని కొరగంజి ఫంక్షన్‌హాల్ వద్ద ఉచిత మినరల్‌వాటర్ ప్లాంట్ ఆవిష్కరణ సభా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కొరగంజి మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ కొరగంజి జగన్ చెప్పారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎ.ఎస్. రామకృష్ణ, బుద్దా వెంకన్న, ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌లతో పాటుగా పలువురు ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. 20 లీటర్ల మినరల్ వాటర్‌ను పేదలకు కేవలం రెండు రూపాయల నామమ్రాధరకే అందచేస్తామని చెప్పారు. పేద మధ్యతరగతి ప్రజల ఇళ్లలో జరిగే శుభకార్యక్రమాలకు లేదా ఇతరత్రా ఫంక్షన్‌లకు కూడా ఈ వాటర్‌ను అందచేస్తామని చెప్పారు. ఇదే రీతిలో కూలింగ్ వాటర్ క్యాన్లను కూడా నామమాత్రపు ధరకు అందచేస్తామని వివరించారు. వేసవికాలంలో నగరవ్యాప్తంగా ఏర్పాటుచేసే చలివేంద్రాలను ఉచితంగా మంచినీరును సరఫరాచేస్తామని ప్రకటించారు. అలాగే అలంకార్ సెంటర్ వద్ద వున్న ధర్నాచౌక్‌లో ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేసే వారికి వారు ముందుగా సంప్రదిస్తే ఉచితంగా అరలీటర్ వాటర్ బాటిళ్లను అందచేస్తామని చెప్పారు. ఇప్పటికే తమ ట్రస్ట్ తరువున అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈసందర్భంగా వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను విడుదలచేసారు. ఈ సమావేశంలో ట్రస్ట్ కార్యదర్శి కర్రి దుర్గారావు, ఎస్.ఎ.ఎస్. కాలేజీ కరస్పాండెంట్ రాంపిళ్ల జయప్రకాష్, చిట్టినగర్ అమ్మవారి గుడి పాలకవర్గ అధ్యక్షులు పోతిన



బేసుకంఠేశ్వరుడు, గుడి సహాయకార్యదర్శి భోగవల్లి శ్రీధర్, కొరగంజి ట్రస్ట్ సలహాదారుడు చొక్కర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'ముగిసిన హోదా అధ్యాయాన్ని పోరాడి తెరుస్తాం'



అమరావతి, సూర్య ప్రతినిధి : వైసీపీ నేతలు జగన్, విజయసాయి రెడ్డిపై మంత్రి ఆదినారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆ పార్టీ ఎంపీ విజయసాయి రెడ్డి తనపై పిచ్చి ప్రేలాపనలు చేశారని అన్నారు. వైసీపీ అధినేత జగన్ మాదిరిగా తనకు దోపిడీ చేయాలనే ఆలోచన, ఆశ లేవన్నారు. ఈసారి వైసీపీ నుంచి రాజ్యసభకు ఏ–3కి అవకాశం కల్పి సారా? అని ప్రశ్నించారు. వైఎస్ కుటుంబ చరిత్ర ఏమిటో, తన కుటుంబ చరి త్ర ఏమిటో తేల్చుకుం దామా? అంటూ సవాల్ విసిరారు. జగన్‌ను బీజేపీ దగ్గరకు రానివ్వదని, కేసుల నుంచి బయట పడేయదని తెలిపారు. సీఎం కార్యా లయ అధికారులపై విమ ర్శలా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభి వృద్ధి విషయంలో సచివాల యం వేదికగా చర్చకు సిద్ధమని ప్రకటించారు. వైసీపీ నుంచి ఎంతమంది వచ్చినా సరే తాను ఒక్కడినే చర్చకు వస్తానన్నారు. ప్రత్యేక హోదా కోసం పోరాడి ముగిసిన అధ్యాయాన్ని మళ్లీ తెరుస్తామన్నారు. అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వ యంతో చేసుకుంటున్నామనే తాను చె ప్పానని మంత్రి ఆదినారాయణ రెడ్డి అన్నారు. జమ్మలమడుగులో ఫ్యాక్షన్ పక్క న పెట్టి అభివృద్ధి జరగాలని సీఎం సూచించారన్నారు. మంచిని పెంచమంటే దాన్ని తుంచేలా జగన్, విజయసాయి వ్యవహరిస్తున్నారని మంత్రి ఆక్షేపించా రు.

రైల్వే కార్మికులను ముట్టుకుంటే అగ్గిని ముట్టుకున్నట్టే



- ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి
- లేకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదు
- రాష్ట్ర హోమ్‌శాఖ మంత్రి, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నాయిని హెచ్చరిక

గోదావరిఖని, మేజర్‌న్యూస్ : దేశంలోని రైల్వే కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే ఆ కార్మికుల ఆగ్రహానికి ఏ ప్రభుత్వమైన బూడిద కాక తప్పదని, రైల్వే కార్మికులు ముట్టుకుంటే అగ్గి రాజుకుంటుదనే విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు నాయిని నర్సింహారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్(ఎస్‌సిఆర్‌ఎంయు) రామగుండం బ్రాంచ్ వారు నిర్వహించిన భారీ బహిరంగ సభ, క్యాంలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. పేద ప్రజలకు సంబందించిన రైల్వేను ప్రైవేటు పరం చేసి, చిందరవందర చేయాలని చూస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలు, కార్మికులు కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. కార్మికులు ప్రైవేటికరణ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో భయపడాల్సిన అవసరం లేదని, ప్రజాస్వామ్య పద్దతిలో న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తూనే ఉండాలని పిలుపునిచ్చారు. 1974లో రైల్వే కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేయడం జరిగిందని, ఆ సయంలో కొంత మంది ఉద్యోగాలు సైతం కోల్పోతే తిరిగి వారికి ఉద్యోగాలు సాధించిన ఘనత మన యూనియన్‌కే దక్కుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి రైల్వే సంస్థను ప్రైవేటుపరం చేయడాన్ని వెంటనే ఆపివేయాలని, కార్మికులకు నష్టం జరిగితే హెచ్‌ఎంఎస్ యూనియన్ చూస్తూ ఊరుకోదని నర్సింహారెడ్డి హెచ్చరించారు. కార్మికుల రక్తం నుంచి పుట్టిన హెచ్‌ఎంఎస్ ఎర్ర జెండాలో నాగలి, చక్రం గుర్తులు ఉన్నాయని, రైతులకు, కార్మికులకు కష్టం వచ్చిన..నష్టం కలిగిన అక్కడ హెచ్‌ఎంఎస్ యూనియన్ ఉంటుందని భరోసా ఇచ్చారు. ముందుగా నాయిని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణతో కలిసి ఎస్‌సిఆర్‌ఎంయు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు జయరాజ్, ప్రముఖ నృత్యకారిణి మౌనికతో పాటు మరికొంత మందిని ప్రత్యేకంగా సన్మానించి సత్కరించారు. కె.యాదవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్(ఎఐఆర్‌ఎఫ్) అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ సిహెచ్.శంకర్‌రావు, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, ఎస్‌సిఆర్‌ఎంయు డివిజన్ సెక్రెటరీ కె.శివకుమార్ అరుణ్‌కుమార్, యుగంధర్, హెచ్‌ఎంఎస్ నాయకులు సిహెచ్.ఉపేందర్, ఎస్‌సిఆర్‌ఎంయు రామగుండం డివిజన్ నాయకులు పి.రవీందర్, మోజెస్, రాంబాబు, వీరన్న, వాణి తదితరులతో పాటు ఆయా బ్రాంచ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర ముఖ్య నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీల పరిధిలో రూ. 20 కోట్ల పన్నులు వసూలు చేయాలి

విజయవాడ, సూర్య బ్యూరో : వచ్చే వారంలోగా విజయవాడ డివిజన్ రూ. 11 కోట్లు , గుడివాడ, మచిలీపట్నం, నూజివీడు డివిజన్‌లు రూ.3 కోట్ల చొపన పన్నులను వసూలు చేయాలని, అదే విధంగా మార్చి 31 నాటికల్లా జిల్లాలో పంచాయతీలు నూరు శాతం పన్నులను వసూలు చేసి అన్‌లైన్‌లో నమోదుచేయాలని జిల్లా కలెక్టర్ బి.లకీకాంతం అధికారులను ఆదేశించారు. శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీల పరిధిలో పన్నుల వసూళ్లు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై జిల్లా పంచాయతీ అధికారి ఆనందబాబుతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇకపై వారం వారం పంచాయతీల పని తీరుపై 8 అంశాల ప్రాతిపదికగా సమీక్షిస్తామని, పనితీరు మెరుగు పరుచుకోని అధికారులు, సిబ్బందిపై చార్జస్ జారీచేయడం జరుగు తుందన్నారు. పన్నుల వసూళ్లను రాబోయే 5 వారాలలో పూర్తిస్థాయిలో వసూలు చేసేందుకు రూ.20 కోట్లను లక్ష్యంగా నిర్ధేశిస్తున్నామన్నారు. గ్రామాలలో పన్నుల వసూళ్లు, పారిశుద్ధ్యం, కాలువల పూడికలు, త్రాగు నీరు, ఈసేవా, వీధి దీపాలు, మొక్కల పెంపకం, గ్రామస్థాయిలలో కొను గోలు చేయవలసిన యంత్ర పరికరాలు వంటి 8 అంశాల ప్రాతిపదికగా ఇకపై వారం వారం సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ బి. లక్ష్మీకాంతం తెలిపారు. చెత్తాచెదారం ఉన్న కాలువలలో పూడికలు తీయక పోయినా, రోడ్లపై చెత్త ఉన్నా డ్రోన్ సహాయంతో సర్వే చేసి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఆనందబాబు మాట్లాడుతూ జిల్లా పరిధిలోని 49 మండలాలలో 15 మండలాలు టాక్స్‌లను వసూలు చేశాయని, 34 మండలాలు వసూళ్లు చేసి ఉండలేదని కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో డివిజినల్ పంచాయతీ అధికారులు విజయవాడ కె.డి చంద్రశేఖర్, నూజివీడు ఎం.ఎస్ బాలయోగి, బందరు జె. సత్యనారాయణ, ఈ.వో పి.ఆర్.డిలు, మేజర్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఈ-ప్రగతికి సన్నద్ధం కావాలి

- ఏపిలో విద్యుత్ కష్టాలు లేకుండా చేయగలిగాం
- అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలోనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వీస్ ప్రొవైడ్గ చేసే విధంగా రాష్ట్రంలో ఈప్రగతి ఆఫీస్ సన్నద్ధం కావాలని కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాస ప్రాంగణంలో గల గ్రీవెన్స్ సెల్‌లో ఏర్పాటు చేసిన ఈప్రగతి గ్రాడ్యుయేషన్ సెర్మనీ సర్టిఫికేషన్ ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఐ.ఎస్.బి నుంచి డిగ్రీ పొందడం సామాన్యమైన విషయం కాదని, ఐ.ఎస్.బి.ని హైదరాబాదులో ఏర్పాటు చేయడానికి 500 ఫార్చ్యూన్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ఏర్పాటు కావడానికి ఎంతో కష్టపడి చేయగలిగామన్నారు. దాంతో ఇవాళ ఐ.ఎస్.బి అంటే ప్రపంచ ప్రసిద్ధి చెందిన సంస్థగా వెలుగొందేలా చేయగల్గా మన్నారు. ఐ.ఎస్.బి.ని మొదటిగా చెన్నై, బెంగళూరు, ముంబాయిలలో ఏర్పాటు చేయాలనుకున్నారని అలాంటి సంస్థని హైదరాబాదులో స్థాపించే విధంగా ప్రోత్సహించి నెలకొల్పేలా చేయగల్గామన్నారు. ఏప్రియల్ మాసం నాటికి ఈప్రగతి అకాడమీని ఏర్పాటు చేసి దాని ద్వారా క్రింది స్థాయి ఉద్యోగి నుంచి అత్యున్నత స్థాయి ఉద్యోగి వరకు ఐ.ఎస్.బి.లో శిక్షణ ఇచ్చే విధంగా తయారు చేయాలని ఆదేశించామన్నారు. ఐ.ఎస్.బి నుంచి ఈరోజు 51 శాఖల నుంచి 96 మంది అధికారులకు సర్టిఫికేట్లు తీసుకోవడం మంచి పరిణామ మన్నారు. 6 నెలల శిక్షణా కాలంలో అధికారులు 90 శాతం హాజరుతో క్లాసు లకు రావడం జరిగిందని అందుకు వారిని అభినందిస్తున్నానన్నారు. ఐ.ఎస్.బి. ప్రొఫెసర్ దీపామణి ఈ శిక్షణ ఇవ్వడంలో మంచి చొరవ తీసుకున్నారన్నారు. ఈప్రగతి అలూమ్ని నెట్‌వర్క్ ద్వారా స్టాన్‌పోర్డ్, ఆక్స్‌పోర్డ్ యూనివర్శిటీలలాగా గ్లోబల్ కమ్యూనిటీగా ఏర్పడటం మంచి తోడ్పాటును అందిస్తుందన్నారు. రాబోయే కాలం నాలెడ్జ్ సొసైటీ ప్రముఖ పాత్ర వహిస్తుం దని తెలిపారు. 2014 విభజన అనంతరం అధికారంలోకి రాగానే ఐ.టీ. అడ్వైజర్‌గా మొదటి నియా మకం జె. సత్యనారాయణకు ఇవ్వడం జరిగిందన్నారు. గత మూడున్నర సంవ త్సరాలుగా రాష్ట్రంలో ఐటీ ఇండస్ట్రీ ముందుకు వెళ్లడానికి ఎంతో కృషి చేస్తున్నా మన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో ఉపయో గించని విధంగా రాష్ట్రంలో ఆధార్, బయో మెట్రిక్‌లను ఉపయోగిస్తున్నామన్నారు.





ఈప్రగతి ద్వారా ఫైల్స్‌ను నిమిషాలలో పరిస్కరించడంతోపాటు వేగవంతంగా పాలన చేయడానికి వీలవుతుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చుకుని ప్రజలకు మేలు చేయడంతోపాటు పాలనలో పారదర్శక తకు వీలు ఏర్పడుతుందన్నారు. మార్చికల్లా అన్ని ఫైల్స్‌ను ఆన్‌లైన్‌లో తీసుకువచ్చి ప్రజలకు మేలు జరిగే విధంగా కృషి చేస్తున్నామన్నారు. తమ శాఖల ఫైల్స్ పరిష్కరించడంలో మంత్రు లు, సెక్రటరీలు పోటీ పడి పనిచేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబంలో ఒకరు డిజిటల్ లిటరేటర్ అయ్యే విధంగా మొత్తంగా కోటి మంది వరకు ఈ విధంగా తయారు అయ్యేలాగా, ప్రతి కుటుం బంలో ఒకరు పారిశ్రా మికవేత్తను తయారు చేయడానికి ప్రభుత్వం ప్రోత్సహి స్తుందన్నారు.

20 సంవత్సరాల క్రితం ఐ.టీ రంగంలో తీసుకువచ్చిన మార్పులతో నేడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు ఐ.టీలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. అమెరికాలో 8 లక్షల మంది తెలుగు ప్రజలు ఉన్నారని వారి తలసరి ఆదాయం అన్ని వర్గాల ప్రజల కంటే ఎక్కువగా ఉందన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసు కువచ్చిన మార్పులవల్ల ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ కష్టాలు లేకుండా చేయగలిగా మన్నారు. రెండవ దశ విద్యుత్ సంస్కరణతో రాబోయే కాలంలో కరెంట్ చార్జీలు తగ్గించే స్థితికి చేరుకున్నామన్నారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్, గాలి విద్యుత్ తయారీని పెంపొందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో 3540 లక్షల ఎల్.ఈ.డి బల్బులు పైసా ఖర్చు లేకుండా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అనంతపురంలో గురువారం కియా పరిశ్రమ ప్రారంభానికి స్థానిక యువకులు సోలార్ ప్యానల్స్‌తో 1,35,000 రూపాలయలతో ఆటోని తయారు చేయడం జరిగిందన్నారు. చిన్న విషయంతో ఆలోచించి వినూత్నంగా క్రొత్త వస్తువులు తక్కువ ధరకు తయారుచేయడం సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు.

జీబా అనే కొత్త విధానంలో పంటలకు 6 నెలల్లో మళ్లీ నీటిని అందించవచ్చని, ఒక డ్రై స్పెల్‌లా ఈ పరికరం పనిచేస్తుందన్నారు. ఇది అమలుల్లోకి వస్తే అనంత పురంలో కరువు అనేది ఉండదన్నారు. నిత్య విద్యార్థిగా ప్రతి రోజూ నేను కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉంటూ రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే లాగా పని చేస్తానన్నారు. విద్య ప్రపంచ గమనాన్ని మార్చి వేస్తుందని ఫిబ్రవరి 27కి నేను రాజకీయాలలో మొదటిగా ఎన్నికై 40 సంవత్సరాలు పూర్తవు తుంద న్నారు. గతంలో పాలనలో కంప్యూటరీకరించినపడి నాపై అందరూ కోపంగా ఉండేవారని, ఇప్పుడు అందరు వాటితో ఎంజాయ్ చేస్తున్నారన్నారు. ధీరూ బాయ్ అంబానీ లాంటి వారికి బ్రాడ్ బ్యాండ్ వ్యాపారంలోకి అడుగు పెట్టా లని అప్పట్లోనే సలహా ఇచ్చానన్నారు. టెలికమ్యూనికేషన్‌లో సంస్కరణలు తీసు కురావడంలో మా కమిటీ ఇచ్చిన సిఫార్సులే కారణమని తెలిపారు. దాని వల్ల నేడు ప్రజలకు ఇంటర్నెట్, వాయిస్ కాల్స్ హితోధికంగా అందుబాటుల్లోకి వచ్చాయన్నారు. దేశంలో ఇండస్ట్రీయల్ రివెల్యూషన్ తేవడంలో తన వంతు కృషి చేశానన్నారు. ఈ-ప్రగతి క్రింద 96 మందికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లు తీసుకుంటున్నారని, 2వ ఫేజ్ క్రింద 2 నెలల ప్రోగ్రామ్‌ను అన్ని హెచ్.వో.డీ లకు రెగ్యూలర్‌గా శిక్షణ అందిస్తామని, అన్ని జిల్లా అధికారులకు 2 నెలల పాటు శిక్షణ ఇస్తామని, వీరికి ఐ.ఎస్.బి మరియు హాంకాంగ్ యూని వర్శిటీ సర్టిఫికెట్లు ప్రధానం చేస్తాయన్నారు. దేశంలో ఎక్కువమందికి ఉద్యో గాలు కల్పించిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందని తెలిపారు. ఐటీ, పంచా యతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 2014 విభజన తర్వాత దక్షిణ భరతదేశంలోనే తక్కువ తలసరి ఆదాయం గల రాష్ట్రంగా ఉందన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్లుతున్నామని తెలి పారు. రాష్ట్రంలో పాలనలో నూతన ఒరవడికి కృషి చేస్తూ సర్టిఫికెట్ లెస్‌గా అంటే డిజిటల్ గవర్నమెంట్‌గా పనిచేస్తున్నామన్నారు. పాలనతో మార్పులు తీసుకు రావటం అంత ఈజీకాదు అని, నాయకులు డిపార్ట్‌మెంట్స్ మార్పుకు కృషి చేయాలన్నారు. ఈప్రగతి ద్వారా అభివృద్ధి సాధ్యం అవుతుందని, సాంకే తిక పరిజ్ఞానం వినూత్న మార్పులకు గురిఅవుతుందన్నారు. ప్రస్తుత కాలంలో సోషల్ టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ-ప్రగతి ద్వారా రాష్ట్రంలో ప్రజలకు మేలు జరిగేవిధంగా పాలనలో పారదర్శకంగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమం అనంతరం 96 మంది అధికారులకు శిక్షణ పూర్తిచేసుకున్న సర్టిఫి కెట్స్‌ను ముఖ్యమంత్రి చేతులమీదుగా అందించారు. ఈప్రగతి గ్రాడ్యేషన్ సెర్మనీ సర్టిఫెకెట్స్ బహూకరణ కార్యక్రమంలో మంత్రులు ప్రత్తిపాటి వుల్లారావు, నక్కా ఆనంద్ బాబు, ఈప్రగతి సీఈవో బాలసుబ్రహ్మణ్యం, ఐటీ సెక్రటరీ కే. విజయానంద్, ఐటీ అడ్వైజర్, జే. సత్యన్నారాయణ, ఐఎస్‌బీ డీన్, రాజ్ శ్రీవాత్సవ, శ్రీని రాజ్ తదితరులు పాల్గొన్నారు.


విమర్శించే శక్తిని జగన్ కోల్పోయారు

ఏపీ మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రతిపక్ష నేత జగన్‌పై మంత్రి ఆదినారాయణరెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. జగన్‌ను ఊరపందితో పోల్చారు. జగన్‌వి ఊర పంది ఆలోచనలన్నారు. జగన్ దగు ల్బాజీ ఆలోచనల వల్ల ప్రధాని మోదీకి నోటీసులు వచ్చాయని, బీజేపీ జగన్‌ను దగ్గరకు రానివ్వదని జోస్యం చెప్పారు. ఇన్ని కేసులున్న వ్యక్తులు బయటపడ్డట్టు చరిత్రలో లేద న్నారు. తమను విమర్శించే శక్తిని జగన్ ఎప్పుడో కోల్పోయారని, అధికారులను ప్రలోభపెట్టే జగన్ ఐఏఎస్‌ల కొంప ముంచారని దుయ్యబట్టారు. సీఎం కార్యా లయం అధికారులపై విమర్శలా అంటూ ప్రశ్నించారు. తాను మంత్రిగా సచివా లయానికి వస్తే జగన్, సాయిరెడ్డి చేతులు కట్టుకుని కోర్టుకెళ్లారు. జమ్మల మడుగు అభివృద్ధికి నేను, రామసుబ్బారెడ్డి ఎటువంటి ప్రతిపాదనలు పెట్టినా సీఎం అంగీకరిస్తామన్నారు. నా మాటలను వక్రీకరించి విజయసాయిరెడ్డి పిచ్చి ప్రేలాపనలు చేశారు. వాటాలు పంచుకునేంత నీచంగా కన్పిస్తున్నామా? సీమలో హైకోర్టు కోసం లాయర్లు పోరాడుతున్నారని ఆదినారాయణరెడ్డి చెప్పారు.

ఏపీకి హోదా, ప్యాకేజీ రెండూ రావు




అనంతపురం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి

అనంతపురం, సూర్య ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా, ప్యాకేజీ రెండూ రావన్నారు. ప్రత్యేక హోదా కోసం ఆందోళ నలు జరుగుతున్నందున ఎంతో కొంత ఆర్థిక సాయం చేసే అవకాశం ఉందని అన్నా రు. శుక్రవారం అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో హస్తకళా శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ కేంద్రం నుంచి ఏపీకి ఎలాంటి సహాయం అందదని, ఏపీ ప్రజలు ఆశలు వదులుకోవాల్సిందేనని ఆయన అన్నారు. కేంద్రం ఇస్తుందన్న ఆశ కనుచూపుమేరలో తనకేమి కనబడడంలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన విధంగా కేంద్రం నుంచి ఏమీరాదని, మీడియా, ప్రజాప్రతినిధుల ఒత్తిడితో కొంత ఆర్థిక సాయం మార్చి 5లోపల వస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వైసీపీ ఎంపీల రాజీనామాల విషయమై మీడియా ప్రశ్నించగా... వైసీపీ ఏ మాటమీద నిలబడిందో చెప్పాలని ఆయన మీడియాను తిరిగి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు ఆలోచన ఒకటే నని, రాష్ట్రం అభివృద్ధి చెందాలని, అందుకు ఏ రకమైన ఒత్తిడిని కేంద్రంపై తెచ్చేందు కైనా తాము సిద్ధంగా ఉన్నామని జేసీ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

2019లోనూ ఏపీలో టీడీపీదే అధికారం

నరసారావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు



వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వంపై టీడీపీ ఎంపీ రాయపాటి సాంబశివరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియా తో మాట్లాడిన ఆయన ప్రత్యేక ప్యాకేజీ పేరుతో ఏపీని కేంద్రం మోసం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తేనే బీజేపీని నమ్ముతాం లేకుంటే కష్టమేనన్నట్లుగా ఆయన మాట్లా డారు. మోదీ సొంతపార్టీలోనే తీవ్ర అసంతృప్తి, వ్యతిరేకతలున్నాయని ఆయన ఆరోపించారు. పదవుల రాజీనామాకైనా, అవిశ్వాసంకైనా మేం సిద్ధంగా ఉన్నా మని రాయపాటి తేల్చిచెప్పారు. బీజేపీతో పొత్తు అంశం త్వరలోనే తేలిపోతుం దన్నారు. సీఎం చంద్రబాబు మార్గదర్శకాల కోసం ఎదురుచూస్తున్నామన్నారు. 2019లో కూడా ఏపీలో టీడీపీనే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ అధినేత జగన్ మోకాళ్ల యాత్ర చేసినా అధికారంలోకి రాలేదని రాయపాటి జోస్యం చెప్పారు. ఏపీకి న్యాయం చేయాలని జనసేన అధినేత పవన్ పోరాడుతున్నాడనీ.. అతనికి టీడీపీ సహకారం ఉంటుందని ఎంపీ స్పష్టం చేశారు.

విభజన హామీలు కేంద్రం నెరవేర్చాల్సిందే

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : విభజన కష్టాలు ఇంకా రాష్ట్రాన్ని వెంటాడుతూనే ఉన్నాయని, కేంద్రం విభజన చట్టంలో ఉన్న అంశాలన్నీ అమలు చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. శుక్రవారం ఉండవల్లిలోని గల గ్రీవెన్స్ సెల్‌లో ఏర్పాటు చేసిన ఈ-ప్రగతి గ్రాడ్యూయేషన్ సెర్మనీ సర్టిఫికేషన్ ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఎన్నోసార్లు లేవనేత్తామని, 29 సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ప్రత్యేక దా హామీలు, విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు చేయడం లేదన్నారు. అందుకే పార్లమెంట్‌లో ఈ అంశాలన్నీ లేవనెత్తుతూ ఆందోళన చేస్తున్నామన్నారు. అందరం ఫైటింగ్ మూడ్ లోకి వెళ్లీ ఏమి చేయలేకపోతే నష్టపోతామన్నారు. మన హక్కుల కోసం గట్టిగా పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఒక లక్ష్య సాధనలో ముందుకు వెళ్లుతున్నామని, 2022 నాటికి ఆంధ్ర రాష్ట్రం అగ్రగ్రామి రాష్ట్రాలలో ఒకటిగా, 2029 నాటికి ఇండియాలో ప్రధమ స్థానంలో ఉండేలాగా, 2050 నాటికి డెస్టినేషన్ ఆఫ్ ఏ.పి గా ఉంటుందన్నారు. 201918 లో 6వేల కిలోమీటర్లు అడవులు అభివృద్ధి చేస్తే రాష్ట్ర నుంచి 2 వేల కిలోమీటర్లు అడవుల అభివృద్ధి జరిగిందన్నారు.




మూడున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో కేంద్రం నుంచి సహకారం లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడిప్పుడే అభివృద్ధిలో స్టెబిలైజ్ అవుతున్నామన్నారు. గోదావరి కృష్ణా నదులను కలిపి పవిత్ర సంగయం ఏర్పాటు చేశామని, అలాగే వంశధార నుంచి పెన్న నది వరకు 5 నదులను కలిపి ఒక మహా సంగమంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో కరువు అనేది ఉండదని ఇది సాకారం అవుతుందన్నారు.

పోలవరం రాష్ట్ర ప్రజల జీవనాడని దీన్ని పూర్తిచేసి రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామన్నారు. హైదరాబాదును గ్రీన్‌ఫీల్డ్ సిటీగా అభివృద్ధి చేశామని, అమరావతిని గ్రీన్ ఫీల్డ్ సిటీగా ప్రపంచంలోనే 5 ఉత్తమ నగరాలలో ఒకటిగా చేస్తామన్నారు. అమరావతి రాజధానిలో కార్బన్‌డయాక్సైడ్గను న్యాచురలైజ్ చేస్తే ఇక్కడ జీవించే ప్రజల జీవన ప్రమాణం 20 సంవత్సరాలు ఎక్కువగా బ్రతికేలా అవకాశం ఏర్పడుతుందన్నారు. అమరావతి ప్రాంతంలో నీళ్లు ఎక్కువగా లభ్యం అవుతాయని, వాటిని ఉపయోగించుకుని అభివృద్ధిని సాధిస్తామన్నారు. ఈప్రగతి గ్రాడ్యూయేషన్ సెర్మనీ సర్టిఫికేట్స్ బహూకరణ కార్యక్రమంలో చిన్నపాపకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈశ్వరీ ప్రగతిగా నామక రణం చేశారు.

ఈ-ప్రగతి గ్రాడ్యేషన్ సెర్మనీ సర్టిఫెకెట్స్ బహూకరణ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, ప్రత్తిపాటి వుల్లారావు, నక్కా ఆనంద్ బాబు, ఈప్రగతి సీఈవో బాలసుబ్రహ్మణ్యం, ఐటీ సెక్రటరీ కే. విజయానంద్, ఐటీ అడ్వైజర్ జే. సత్యన్నారాయణ, ఐఎస్‌బీ డీన్, రాజ్ శ్రీవాత్సవ, పీవుల్ క్యాపిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీని రాజ్ తదితరులు పాల్గొన్నారు.


వైసీపీ నేతలు వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి



అబ్కారీ శాఖ మంత్రి జవహర్

అమరావతి, సూర్య ప్రతినిధి : వైసీపీ నేతలు అధికారులపై చేస్తున్న వ్యాఖ్యలపై మంత్రి జవహర్ బాబు ఘాటుగా స్పందిం చారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అంటూ వైసీపీ నేత విజయసాయిరెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యా నించారు. జగన్ ఐఏఎస్‌లు, ఐపీఎస్ లను బెదిరి స్తుంటే.. విజయసాయిరెడ్డి కూడా అదే దారిలోనే నడుస్తున్నారని మంత్రి దుయ్యబట్టారు. వైసీపీ ఎమ్మెల్యేలు రోజా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా అధికా రులను బెదిరిస్తున్నారని, వైసీపీ నాయకుల తీరును ప్రజలు గమని స్తున్నారని ఆయన హెచ్చరించారు. అధికారులకు వ్యతిరేకంగా చేస్తున్న వ్యాఖ్యలను, వైసీపీ నాయకులు ఉపసంహరించు కోవాలని జవహర్ డిమాండ్ చేశారు.

సెక్యూరిటి కాంట్రాక్ట్ సిబ్బంది కుటుంబాలకు ఉపాధి




తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమల తిరుపతి దేవస్థానంలో కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న సిబ్బందికి హితోదిక సహాయ ఏర్పా ట్లు చేయనున్నట్లు ముఖ్య భద్రతాధికారి రవికృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక నిఘా భద్రతా కార్యాలయం నందు ఆయన విలేకరు లతో మాట్లాడుతూ టిటిడిలో కాంట్రాక్ట్ పద్ధ తిన పని చేస్తున్న సిబ్బందికి వేతనాలు తక్కువ ఇస్తున్న మాట వాస్తవం. వారి కుటుంబ సభ్యులకు జీవనోపాధి నిమి త్తం శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఐడి వారి సౌజన్యంతో అర్బన్ ఏరియాలో సెక్యూరిటిలో పనిచేసే వారి కుటుంబ సభ్యులకు కుట్టుమిషన్ అల్లికలు, చేతి వృత్తులలో నైపుణ్యం కల్పించి వారికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి'

రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ పుష్పరాజ్

గుంటూరు, సూర్య ప్రతినిధి : జాతీయస్థాయిలో అవార్డులు సాధిస్తున్నామని, కిందిస్థాయిలో అక్ర మాలు ఆగడం లేదని, తప్పులు సరిదిద్దుకోవాలని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ పుష్పరాజ్ సూచించారు. ఒకరిద్దరు చేసిన తప్పు లకు వ్యవస్థ మొత్తానికి చెడ్డ పేరు వస్తోందన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. తాను విద్యార్థిగా ఉన్నప్పటి పరికరాలే ఇప్పటికీ ఉన్నాయని, ల్యాబ్‌లలో కొత్త పరికరాలు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. సిబ్బంది కొరత ఉం దని, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని పుష్పరాజ్ చెప్పారు.



సమీక్షా సమావేశంలో గందరగోళం

ఆహార భద్రత కమిషన్ సమీక్షా సమావేశంలో గందరగోళం చెలరేగింది. నరసారావుపేట ఆర్డీవో రవీంద్ర, రొంపుచర్ల తహశీల్దార్‌పై ఫుడ్ కమషన్ ప్రిన్స్‌పల్ సెక్రటరీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు మండలాల్లో రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగినా సరిగా స్పందించలేదంటూ ఆర్డీవో తహశీల్దార్‌పై ఫుడ్ కమిషన్ ప్రిన్స్‌పల్ సెక్రటరీ రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రెవెన్యూ సిబ్బంది ఆందోళనకు దిగింది. అధికారు లను నిలదీయడాన్ని నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించారు. నరసారావుపేట ఆర్డీవో రొం పిచర్ల తాహశీల్దార్‌పై ఫుడ్ కమషన్ ప్రిన్స్‌పల్ సెక్ర టరీ విరుచుకుపడ్డాన్ని రెవెన్యూ ఉద్యోగులు తీవ్ర స్థాయిలో నిరసన తెలిపారు.

తాము అదే పనిగా కష్ట పడుతుంటే లోపాలను ప్రస్తావించాల్సింది పోయి తిట్టడం ఏంటని ప్రశ్నిం చారు. రెవెన్యూ అధికారుల వైఖరిపై ఫుడ్ కమిషన్ ప్రిన్స్‌పల్ సెక్రటరీ మండిపడడంతో ఫుడ్ కమిషన్ ఛైర్మన్ జేఆర్ పుష్పరాజ్ జోక్యం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో అవార్డులు సాధిస్తున్న కింది స్థాయిలో అక్రమాలు ఆగడం లేదని అన్నారు. ఒక రిద్దరు చేసిన తప్పులకు వ్యవస్థ మొత్తానికే చెడ్డపేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తా యని అన్నారు.

ప్రజల నమ్మకాన్ని బాబు నిజం చేస్తున్నారు


ఏపీ విద్యుత్ శాఖ మంత్రి కళా వెంకట్రావు



శ్రీకాకుళం, సూర్య ప్రతినిధి : ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో అట్టహాసంగా సిక్కోలు సంబరాలు ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమానికి మంత్రులు కళా వెంకట్రావు, అచ్చెన్నాయుడు హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి కళా వెంకట్రావు మాట్లా డుతూ సిక్కోలు సంబరాలు, కళింగపట్నం బీచ్ ఫెస్టివల్‌కు స్పందన బాగుం దని, సిక్కోలు వాసులు కష్టజీవులని కితా బిచ్చా రు. వంశధార, నాగావళి నదుల అనుసంధానం చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. విభజన కష్టాల నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నామని, సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి అని ప్రజలు నమ్మారని, ప్రజల నమ్మకాన్ని చంద్రబాబు నిజం చేస్తున్నారని కళా వెంకట్రావు చెప్పారు. సిక్కోలు కళలకు పుట్టినిల్లు, సంస్కృతి, కళలను కాపాడాల్సిన అవసరం ఉందని, ప్రజలు ఆనందంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.


సోము వీర్రాజు పద్ధతి మార్చుకోవాలి

ఎపిసిసి అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ




విజయవాడ, సూర్యబ్యూరో : ఆంధ్ర ప్రదేశ్‌లో శాసనమండలికి ప్రాతినిధ్యం వహి స్తున్న సోము వీర్రాజు రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా తరచుగా మీడియా ఎదుట రెచ్చిపోవడం మానుకోవాలని ఏపీసీసీ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేకించి ఐదు కోట్ల మంది ఆంధ్రులు కోరుకుంటున్న ప్రత్యేక హోదాకు విరుద్ధంగా ఆయన మాట్లాడటం సరికాదన్నారు. కారణాలేమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రంలో మోదీ సర్కారు చేస్తున్న అన్యాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం గళమెత్తడం, ఎంపీల చేత పార్లమెంటులో ఆందోళన చేయించడం మంచి పరిణామమేనన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన విధంగా తక్షణం హోదాపై పోరు ఉధతం చేసేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి హోదాకోసం కడవరకు పోరాడేలా కార్యా చరణ రూపొందించాలని తెలిపారు. అవసరమైతే అఖిల పక్షాల ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆమరణ దీక్ష చేయాలని, జెండాలను పక్కన పెట్టి అందరూ ఏకమైతేనే రాష్ట్రానికి ప్రత్యేక తరగతి హోదా సాధించడం సాధ్యమవుతుందన్నారు.

'రాయలసీమ అభివృద్ధికి బీజేపీ ఏంచేసిందో చెప్పాలి'



విజయవాడ, సూర్య బ్యూరో : వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏం చేసిందో చెప్పాలని ఏపీ ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ సహా ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలతో కలిపి మొత్తం ఏడు జిల్లాల్లో వెనుకబాటుతనాన్ని పారద్రోలేందుకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇస్తామని ప్రకటించిన కేంద్రం ఒక్కో జిల్లాకు రూ. 50 కోట్లు ముష్టి వేసిందన్నారు. ఈ మొత్తంతో ఆయా జిల్లాల్లో వెనుక బాటుతనం, కరవు పరిస్థితులను పోగొట్టారా? అని బీజేపీ నేతలను ప్రశ్నిం చారు. సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్‌తో మాట్లాడుతూ నాలుగేళ్లుగా సంయమనం పాటిస్తున్నట్లు నటించిన బీజేపీ నేతలు 2018-19 బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత ఏమైందో తెలియదు కానీ.. శివాలెత్తి పోతున్నారని ఘాటుగా విమర్శించారు. ఢిల్లీలో మార్చి 5 నుంచి పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అన్ని పార్టీలతో కలసి 6వ తేదీ నుంచి నిర్వహించే ఆందోళన ద్వారా ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ తామన్నారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యు లర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మేడా శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత మస్తాన్‌వలి మాట్లాడుతూ బీజేపీ ఏపీపై కక్షగట్టి ఉద్దేశపూర్వకంగానే భవిష్యత్ లేకుండా చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక హోదా ఆత్మగౌరవ పోరాట కమిటీ చైర్మన్ పి సురేందం రెడ్డి, కన్వీనర్ అవధానులహరి, ఏపీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణాంజనేయులు, ఆప్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి సేవాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ డిమాండ్లను స్వాగతిస్తున్నాం



టీడీపీ ఎంపీ టీజీ వెంకటేష్

కర్నూలు, సూర్య ప్రతినిధి : రాయలసీమలో రెండో రాజధాని, హైకోర్టు, గవర్నర్ తాత్కాలిక విడిది, సీఎం నివాసం ఏర్పాటు చేయాలని సీమ బీజేపీ నేతలు డిక్లరేషన్‌ను తెరపైకి తెచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ డిమాండ్లపై టీడీపీ ఎంపీ టీజీ వెంకటేశ్ స్పందించారు. శుక్రవారం సాయంత్రం మీడియాతో మాట్లాడిన ఆయన 15 ఏళ్లుగా కర్నూలును రెండో రాజధాని చేయాలని వాదిస్తున్నాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెండో రాజధానికోసం మద్దతు తెలిపేవారందరినీ టీజీ స్వాగతించారు. మొత్తానికి చూస్తే బీజేపీ రాయలసీమ డిక్లరేషన్ పేరుతో పలు తీర్మానాలు చేయడం రాయలసీమ ఉద్యమానికి ఊపునిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు.

'విజయా'లకు చిరునామా

నాగిరెడ్డి





విజయా సంస్థ నిర్మించిన చిత్రాలు ఎంతో మంది కళాకారులకు సినిమా జీవితాన్ని ప్రసాదించాయి... ఎందరో విజయా నీడన తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకున్నారు. దక్షిణాది భాషల్లోనే కాకుండా ఉత్తరాదిన సైతం విజయావారి విజయబావుటా రెపరెపలాడేలా చేశారు. నాగిరెడ్డి నిర్మించిన 'మాయాబజార్' ఈ తరం వారినీ సైతం ఆకట్టుకోవడమే కాదు, ఆ మధ్య ఓ సర్వేలో భారతదేశంలోనే మేటి చిత్రంగా నిలచింది... ఏది ఏమైనా ఈ నాటికీ నాగిరెడ్డి-చక్రపాణి స్థాయిలో రాజీ పడకుండా చిత్రాలను నిర్మించిన ఘనులు తెలుగువారికి తమ సినిమాలతో పున్నమి చంద్రుని వెన్నెల చల్లదనం అందించిన మహోన్నతులు తొలి చిత్రం 'షావుకారు' మొదలు చివరి చిత్రం 'శ్రీరాజేశ్వరి విలాస్ కాఫీక్లబ్' దాకా విలువలకు పెద్ద పీట వేస్తూ సాగారు చక్రపాణి... చక్కన్నది ఆలోచనయితే, నాగిరెడ్డిది ఆచరణగా ఉండేది... అందుకే విజయావారి చిత్రాల్లో వారిద్దరి అభిరుచి తొణికిసలాడేది... సినీ జీవితంలోనూ స్నేహం విరసిల్లింది.

రేపు బి.నాగిరెడ్డి 13వ వర్ధంతి

తెలుగు సినీ పరిశ్రమలో విజయ వారిది ఓ స్వర్ణయుగం. తెలుగు ఇండస్ట్రీలో పాతాళభైరవి, మాయా బజార్, మిస్సమ్మ, జగదేకవీరుని కథ గుండమ్మ కథ. ఇలా చెప్పుకుంటూ పోతే విజయవారు సినిమా లేనిదే సినీ పరిశ్రమ నక్షత్రాలు ఎన్ని ఉన్నా జాబిల్లి లేని గగనంలా, పరిమళం తెలియనిపూదోట లా కనిపంచడం ఖాయం. సినీ రంగంలో తనకంటూ ఓ పద్ధతిని విజయానికి వరంగా మార్చుకున్న ఆయన తన క్రమశిక్షణ నటీ నటులకు కూడా అలవరచి సినీ జగత్తులో ప్రత్యేకత నిలుపుకున్నారు. ఎన్టీయార్, ఏఎన్నార్, ఎస్వీఆర్‌లు సైతం ఆతని సినిమాలలో నటించేందుకు ఎక్కువగా మొగ్గు చూపేవారంటే ఆయన తీరు వారిని ఎంతగా ఆకర్షించేదో చెప్పక తప్పదు. మరో వంద వసంతాలయినా అలాంటి నిర్మాతని సినీ పరిశ్రమలో చూడటం గగన కుసుమమే. నేటికీ ఆయన సినీ వెండితెర పాలిట చిరంజీవే అనటంలో సందేహం లేదు.

బొమ్మిరెడ్డి నాగిరెడ్డి ఒక వ్యక్తి కాదు. ఒక వ్యవస్థ. మట్టిలో మాణిక్యం. విజయానికి మారు పేరు. కడప జిల్లా పులివెందుల నియోజక వర్గం, సింహాద్రిపురం మండలం, ఎద్దులయ్యగారి కొత్తపల్లె (వై. కొత్తపల్లె) గ్రామంలో 1912, డిసెంబర్ 2న రైతు కుటుంబంలో బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, ఎరుకలమ్మ అనే దంపతులకు జన్మించారు. ప్రముఖ దర్శకుడు, పద్మభూషణ్ బి.ఎన్. రెడ్డి గారు నాగిరెడ్డి గారికి స్వయానా అన్న. మల్లీశ్వరి సినిమాకు కెమెరా మెన్‌గా పనిచేసిన కొండా రెడ్డి, వ్యాపారవేత్త రామలింగారెడ్డి నాగిరెడ్డి గారి తమ్ముళ్లు. ఈయన బాల్యం నాన్నమ్మ గారి ఊరు అయిన వై. కొత్తపల్లెలో, అమ్మమ్మ గారి ఊరు అయిన పొట్టిపాడు (కొండాపురం మండలం)లో గడిచింది. ప్రాథమిక విద్య వై. కొత్తపల్లెలో జరిగింది. అప్పటికే వీరి కుటుంబ సభ్యులు మద్రాసు నుంచి ఉల్లిపాయలు ఎగుమతి చేసేవారు. అందువల్ల మద్రాసులో హైస్కూల్ విద్యను అభ్యసించారు. ఆ సమయంలో స్వతంత్రోద్యమ నినాదాలు నాగిరెడ్డిని ఆకర్షించేవి. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, టంగుటూరు ప్రకాశం పంతులు వంటి ప్రముఖుల వల్ల స్ఫూర్తి పొంది విద్యార్థి దశలోనే నాగిరెడ్డి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. స్కూలుకు డుమ్మా కొట్టి మరీ ఉద్యమాల్లో తిరగసాగాడు. తండ్రి మందలించినా ఆతనిలోని స్వతంత్ర్య పోరాట దీక్ష తగ్గలేదు. దాంతో తండ్రి మళ్లీ ఊరు పంపేశాడు. అయినా నాగిరెడ్డి మార లేదు. ఊరూరా తిరుగు తూ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఖద్దరు అమ్మడం ప్రారంభించాడు. దీంతో తండ్రి నరసింహా రెడ్డి ప్రారంభించిన రంగున్‌లోని కమిషన్ వ్యాపారం చూసుకునేందుకు నాగిరెడ్డిని తీసుకెళ్లారు. అన్ని విషయాలలో చురుకుగా ఉండే నాగిరెడ్డి వ్యాపారమంటే అదేదో సాధారణంగా అమ్మటం, కొనటం వ్యవహారమన్నట్టు ఏనాడూ భావించలేదు. ప్రతి అంశంపై దృష్టి సారించి వాటిలోని మర్మాల్ని బాగా ఆకళింపు చేసుకోగలిగాడు. కొన్నాళ్లకు నాగి రెడ్డి మళ్లీ మద్రాసొచ్చేయటంతో ఇంట్లోవాళ్లు పెళ్లి చేశారు. ఆర్థికంగా స్థిరపడాలంటే సొంతంగా వ్యాపారం చేయాలని భావించిన నాగిరెడ్డి. తమ కుటుంబ సభ్యులు నిర్వహించే బి.ఎన్.కె. ప్రెస్ వైపు దృష్టి మరల్చారు. వ్యాపారం బాగా జరుగుతున్న క్రమంలోనే ఆయన 1945లోతన సొంత ఊరికి చెందిన చక్రపాణితో కలిసి ఆంధ్రజ్యోతి పత్రికను బి.ఎన్.గుప్తా నుంచి తీసుకుని, మాసపత్రికగా కొన్నాళ్లు నడిపారు. శ్రీశ్రీ, చలం, కొడవటిగంటి లాంటి హేమాహేమీలతో రచనలు చేయించారు. ప్రారంభించారు.

1947లో భారతీయ పత్రికా ప్రపంచంలోనే సంచలనం సృష్టించిన పిల్లల మాసపత్రిక చందమామ ప్రారంభించారు. నాడు చందమామను చదవని తెలుగువారుండరు. తెలుగులోనే కాకుండా భారతదేశంలో మరో 12 భాషలకు చందమామ విస్తరింప చేసారంటే అందుకు ఆయన ఏస్థాయిలో కృషి చేసారో అర్ధం చేసుకోవచ్చు. నాగిరెడ్డి గారిని చందమామ రెడ్డిగారు అని పిలిచేవారు. మహిళల కోసం వనిత మాసపత్రికను, సినిమాల కోసం విజయచిత్ర పత్రికను నడిపారు.

అన్నయ్య బి.ఎన్.రెడ్డిదంతా సినిమా ప్రపంచం. ఆయన హెచ్.ఎం.రెడ్డితో కలిసి గృహలక్ష్మి సినిమా తీశారు. అయితే వ్యాపర పరంగా వచ్చిన తేడాల కారణంగా రోహిణీ సంస్థతో తెగతెంపులు చేసేసుకున్న బిఎన్ రెడ్డి వాహినీ పేరుతో కొత్త సంస్థని ప్రారంభించాలని సంకల్పించారు. అన్నగారి సామ బర్థ్యం తెలుసు కనుక, కొత్త సంస్థ పెడదామని గట్టిగా వత్తాసు పలికారు నాగిరెడ్డి. ఉదయమంతా తన సొంత వ్యాపార లావాదేవీలలో మునిగి తేలే నాగిరెడ్డి సాయం త్రం అయ్యేసరికి వాహినీ ఆఫీసులో కథా చర్చలు, పాటలు, చర్చలలో పాల్గొనే వారు. ఈ క్రమంలోనే వాహిని సంస్థ నుంచి విడుదలైన సుమంగళి, భక్తపోతన సినిమాలకు నాగిరెడ్డే ప్రచారకర్త. తక్కువ డబ్బుతో ఎక్కువ ప్రచారం ఎలా చేయాలో నాగిరెడ్డికి తెలియకుండానే తెలిసిపోయింది. కరపత్రాలు, కటౌట్లు లాంటి కొత్త ప్రయత్నాలు చేశారు. జెమినీవాసన్ లాంటివాడే నాగి రెడ్డి చేస్తున్న పబ్లిసిటీకి ఆశ్చర్యపోయాడు.

1949-50 ప్రాంతంలో మద్రాసులోని వాహినీ స్టూడియోను కొని విజయా-వాహినీ స్టూడియోగా పేరు మార్చి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

మరోవైపు నాగిరెడ్డికి ఆరోప్రాణంగా మారిన చక్రపాణి మాటల సందర్భంగా చెప్పిన ఓ కథని ఇద్దరూ కలిసి సినిమా చేద్దామనుకున్నారు. చేతిలో స్టూడియో ఉంది. కనుక బ్యానర్ కు మంచి పేరు పెట్టాలని అనుకున్నారు. నాగిరెడ్డి పెద్దకూతురి పేరు జయలక్ష్మి. . ఆమె పేరు కలిసొచ్చేలా విజయా ప్రొడక్షన్స్ అని పెట్టారు. జెండాపై కపిరాజు ఎంబ్లమ్! అలా 1950లో విజయా ప్రొడక్షన్స్ పేరుతో చిత్ర నిర్మాణ సంస్థను ప్రారంభించారు. అర్జునుడి రథం మీద రెపరెపలాడే పతాకమే విజయా సంస్థ చిహ్నంగా ఎంపిక చేయటమే నాగిరెడ్డికి కలసి వచ్చిన అంశంగా చెప్తారు.

కష్టపడి పనిచేసే తత్వం చిన్నతనం నుంచీ అలవాటున్న నాగిరెడ్డికి తన అన్న దిగ్దర్శకుడు బి.ఎన్.రెడ్డి సినిమాలకు ప్రచారసారథిగా పనిచేసిన నాగిరెడ్డి, ఆ అనుభవాన్ని విజయా సంస్థలో చక్కగా ఉప యోగించుకున్నారు...



సినిమా ఫక్తు వ్యాపారం. అంత మాత్రాన మనకున్న విలువలు వదులు కోకూడదని భావించిన ఆయన కుటుంబ సమేతంగా కలిసి రావాలి. హాయిగా నవ్వుకోవాలి. టికెట్ కొని సినిమా చూసినందుకు మనసు నిండిపోవాలి. చేస్తే గీస్తే ఇలాగే జనరంజకంగా సినిమా చేయాలని నాగిరెడ్డి-చక్రపాణి ఒటు పెట్టుకుని మరీ సినిమాలు ప్రారంభించారు.

మొదటి సినిమా షావుకారు(1950). ఎన్టీఆర్ హీరో. శంకరమంచి జానకి హీరోయిన్. ఎల్వీ ప్రసాద్ డైరెక్టర్. చిన్న చిన్న మనస్పర్థల వల్ల కుటుంబాలు ఎలా చీలిపోతాయన్నది కథ. ఎక్కడా మెలోడ్రామా అనేదే ఉండదు. అన్నీ మన ఇంటి పక్కన ఉన్న మనుషులే మన ముందు ప్రవర్తిస్తున్న తీరుగా కనిపిస్తాయి. ఇది తెలుగు ప్రేక్షకులను ఇట్టే కట్టి పడేసింది. ఈ చ్రితంతో తెలుగు సినిమా స్వర్ణయుగంలో అపురూపం అనదగ్గ చిత్రాలను అందించిన సంస్థగా 'విజయా'ను నిలిపారు నాగిరెడ్డి... సమస్య ఎంత క్లిష్టమైనదైనా, దానికి ఓ పరిష్కారాన్ని చూపిస్తూ జనానికి వినోదం పంచడంలో విజయం సాధించారు నాగిరెడ్డి- చక్రపాణి అందుకు 'షావుకారు, పెళ్ళిచేసిచూడు, మిస్సమ్మ' వంటి చిత్రాలే నిదర్శనం... ఈ సంస్థ ద్వారా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదావు 50 సినిమాలు నిర్మించారు. వీరి తొలిచిత్రం షావుకారు తెలుగు సినీ చరిత్రలో మైలురాళ్లుగా చెప్పుకోదగ్గ ఆణిముత్యాల్లాంటి చలనచిత్రాలను నిర్మించారు.వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ జంట నిర్మాతలు అప్పట్లోనే పాతిక లక్షల బడ్జెట్‌తో తీసిన చంద్రహారం సినిమా పరాజయం అనూహ్యంగా దెబ్బకొట్టింది. అయినా నాగిరెడ్డి కంగారు పడలేదు. కలవరపడలేదు.

ఆపై మిస్సమ్మ మాయాబజార్, మిస్సమ్మ, జగదేకవీరుని కథ, గుండమ్మ కథ లాంటి బాక్సాఫీసు హిట్ చిత్రాలను నిర్మించారు. ఓ ఎన్టీఆర్‌ను, ఓ ఎస్వీ రంగారావును, ఓ సూర్యకాంతాన్ని, ఓ సావిత్రిని, ఓ పద్మనాభాన్ని తెలుగు సినీ రంగానికి అందించింది నాగిరెడ్డి. 1951లో నిర్మించిన పాతాళభైరవి సినిమా జానపద చిత్రాలకు ఓ నిఘంటువు. సాహసం చేయరా డింభకా అంటూ నటనలో, నడకలో, వాచకంలో ఎస్వీ రంగారావు కొత్త ఒరవడిని సృష్టించారు. మోసం గురూ అంటూ డింగరీ పాత్రలో పద్మనాభం కనిపిస్తాడు. 1957లో నిర్మించబడిన మాయాబజార్ సినిమా తెలుగుజాతి మరచిపోలేని మధురమైన అద్భుత దృశ్యకావ్యం. ప్రేక్షక లోకానికి ష్రడసోపేతమైన విందు భోజనం. సినిమా పరిశ్రమకు పెద్ద బాలశిక్ష. ఎన్టీరామారావును శ్రీకృష్ణుడి పాత్రలో చూడడం ఈ చిత్రంతోనే ప్రారంభమైంది. మార్కస్ బార్ట్లే, పింగళి, ఘంటసాల, గోఖలే, కళాధర్, డి.వి.నరసరాజులాంటి హేమాహేమీలంతా ఈ విజయ పునాదులతోనే సినీవిశ్వ విఖ్యాతి గాంచారు. లైటింగ్ దగ్గర్నుంచీ, కెమెరా యాంగిల్ వరకూ అన్నీ తనే చూడాలి. చెప్పాలి. డైలాగులో ఏమాత్రం తేడా వచ్చినా వందసార్లు రిహార్సల్ చేయించేవారు. కాస్ట్యూమ్స్ సరిగ్గా కుదరకపోతే కయ్యిమనేవారు.

తమిళం, కన్నడం, హిందీ ఏదీ వదిలిపెట్టలేదు. ఎక్కడ తీసినా, ఏం తీసినా విజయ విహారమే! ఆ రోజుల్లో విజయా సంస్థలో అవకాశం రావడమంటే గవర్నమెంట్ ఉద్యోగం దొరికినంత గొప్పగా భావించే వారంటే విజయ బ్యానర్ స్థాయి ఎక్కడికి వెళ్లి పోయిందో ఊహించుకోవచ్చు.

నాగి రెడ్డి వారసుడిగా సినీ రంగ ప్రస్థానం ప్రారంభించిన వెంకటరామి రెడ్డి బాలకృష్ణతో భైరవ ద్వీపం, రాజేంద్ర ప్రసాద్‌తో బృందావనం చిత్రంలు తీసి సరి కొత్త విజయాలు అందుకున్నారు. అయితే ప్రస్తుతం చిత్ర పరిశ్రమలోని అనారోగ్య కరపోటీతో ఆయన కూడా సిని నిర్మాణానికి దూరంగా ఉన్నారు.

టిటిడి చైర్మన్‌గా...

1980 నుంచి 1983 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా ఉన్నారు. వీరి హయాంలోనే తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిర్మించబడింది. ఆలిండియా ఫిల్మ్ సమ్మేళన్‌కు రెండు సార్లు అధ్యక్షులు. సౌత్ ఇండియన్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్‌కు నాలుగు సార్లు అధ్యక్షులుగానూ పనిచేసారు

అవార్డులు రివార్డులు

1987లో నాగిరెడ్డి ప్రతిష్టాత్మకమైన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును పొందారు. హిందీ చలనచిత్ర సీమలో, అక్కాచెల్లెళ్లు అయిన లతా మంగేష్కర్, ఆశా బొస్లే ఈ అవార్డును పొందగా తెలుగు సినిమా రంగంలో అన్నదమ్ములైన బి.ఎన్. రెడ్డి, బి. నాగిరెడ్డి ఈ అవార్డును పొందడం గమనార్హం. 1957లో మాయాబజార్, 1962లో గుండమ్మ కథకు ఫిల్మ్ ఫేర్ అవార్డులు పొందారు. 1987లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రఘుపతి వెంకయ్య అవార్డు శ్రీకృష్ణదేవ రాయ, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేశాయి. తమిళనాడులో తలైమామణి బిరుదుతో సత్కరించారు. 1965లో కన్నడలో మదువెమదినోడు సినిమాకు జాతీయ ఫీచర్ ఫిల్మ్ అవార్డు వచ్చింది. బొమ్మిరెడ్డి నాగిరెడ్డి ఒక వ్యక్తి కాదు. ఒక వ్యవస్థ. మట్టిలో మాణిక్యం. విజయానికి మారు పేరు. ఒక కుగ్రామంలో, రైతు కుటుంబంలో పుట్టి ఎర్రగడ్డల వ్యాపారం చేస్తూ స్వయం కృషి, స్వీయప్రతిభ, సృజనాత్మకతతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నతుడు. నేటి తరానికి మార్గదర్శి, స్ఫూర్తి ప్రదాత.





















బి.నాగిరెడ్డి స్మారక పోస్టల్ స్టాంపు విడుదల

ప్రేక్షకులకు పలు చిరస్మరణీయ చిత్రాలను అందించిన అలనాటి ప్రముఖ నిర్మాత బి.నాగిరెడ్డి స్మారక పోస్టల్ స్టాంపును ముఖ్య అతిధిగా ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు శుక్రవారం విడుదల చేశారు. చెన్నైలో జరిగిన ఈ కార్యక్రమంలో దగవర్నర్ బన్వరిలాల్ పురోహిత్, రాష్ట్ర మంత్రి అన్బళగన్ ఆస్పత్రి నిర్వాహకులు, నాగిరెడ్డి వారసులు పాల్గొన్నారు. ఎన్నో చిత్రాల నిర్మాతగా, విజయా స్టుడియోస్ అధినేతగా, ఆస్పత్రుల వ్యవస్థపకులుగా, చందమామ పత్రిక పబ్లిషర్‌గా నాగిరెడ్డి సేవలు అమోఘమని ముఖ్య అతిధులు శ్లాఘించారు.సినీ రంగానిక, వైద్య రంగా నికి నాగిరెడ్డి చేసిన సేవలని గుర్తుతెచ్చుకునే విధంగా పోస్టల్ స్టాంప్ తో , పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషం కలిగించిందని వెంకయ్య నాయుడు అన్నారు. సమాజా నికి సేవలు చేసిన నాగిరెడ్డి పేరిట స్టాంప్ విడుదల చేసేందుకుకు ముందుకు వచ్చిన తపాలా శాఖకు అభినందనలు తెలిపారు. నాగిరెడ్డి గొప్ప మానవతావాది అని, గొప్పవారి జ్ఞాపకాలను రేపటి తరాలకు అందించటం హర్షించదగ్గ పరిణామం అన్నారు. విజయా సంస్థ చిత్రాలతో పాటు చందమామ, బాలమిత్ర వంటి కథలు నాగిరెడ్డిని ఇప్పటికీ గుర్తుకు తెస్తాయని వెంకయ్య అన్నారు.



శుక్రవారం చెన్నైలో అలనాటి ప్రముఖ నిర్మాత బి.నాగిరెడ్డి స్మారక పోస్టల్ స్టాంపును విడుదల చేసిన ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు

మంచి లక్షణాలున్న ప్రియుడు



భార్యకి కొసరి కొసరి వడ్డించే మగాడు కచ్చితంగా మంచి మొగుడు అవుతాడు. అందులో అస్సలు సందేహం లేదు. తన తాజా చిత్రం 'ఎం.ఎల్.ఎ'లో కళ్యాణ్‌రామ్ అదే పని చేస్తున్నాడు. ఈ చిత్రంలో తనకు భార్యగానో, లేక ప్రియురాలిగానో నటిస్తున్న కాజల్ అగర్వాల్‌కు ఎంతో ప్రేమతో తినిపిస్తున్నాడు. సమ్మర్‌లో విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రంలోని ఈ స్టిల్‌ను నిర్మాతలు ఇటీవల విడుదల చేశారు. ఈ చిత్రం ద్వారా ఉపేంద్ర మాధవన్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. 'లక్ష్మీ కళ్యాణం'తో కళ్యాణ్‌రామ్‌తో నటించడం ద్వారా హీరోయిన్‌గా పరిచయమై అంచెలంచెలుగా అగ్ర కథానాయకిగా ఎదిగిన కాజల్ పుష్కరకాలం తర్వాత మళ్లీ కళ్యాణ్‌రామ్‌తో కలిసి నటిస్తుండడం విశేషం!!



టాక్సీ కావాలా?

పెళ్లి చూపులు'తో నటుడిగా, 'అర్జున్ రెడ్డి'తో కమర్షియల్ స్టామినా ఉన్న హీరోగా పేరు తెచ్చుకొన్న విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం 'టాక్సీవాలా' ప్రస్తుతం షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటోంది. మంచి అభిరుచి గల నిర్మాణ సంస్థలుగా పేరు తెచ్చుకున్న జిఏ 2-యువి పిక్చర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

ఎస్ కె ఎన్ ఈ చిత్రంతో నిర్మాతగా పరిచయమౌతున్నారు. అంతే కాదు... రాహుల్ సంకత్యాన్ దర్శకుడిగా తెరగేంట్రం చేస్తున్నారు. అర్జున్ రెడ్డి తర్వాత విజయ్ దేవరకొండ పాపులారిటీ ఎలా పెరిగిందో తెలిసిందే. ఆ అంచనాలకు ఏ మాత్రం తీసుపోకుండా 'టాక్సీవాలా' చ్రిం రూపుదిద్దుకుంటోంది. విజయ్ కెరీర్లో మరో మైలురాయిగా నిలిచిపోయే చిత్రం మొదటి లుక్ త్వరలో విడుదల చేస్తారు!!

రజనీ @ సూపర్ స్పీడ్

సూపర్ ఛాన్స్ కొట్టేసిన కార్తీక్ సుబ్బరాజు



కాలా, 2.0' సినిమాల తర్వాత ఇక సినిమాలు చేయరేమోననే ఊహాగానాలకు తెర దించుతూ మరో సినిమాకు సంతకం చేశారు రజనీకాంత్. 'కబాలి' సినిమాతో పా రంజిత్ అనే యువ దర్శకుడిగా అవకాశమిచ్చి, అతని దర్శకత్వంలోనే 'కాలా' చిత్రం చేసిన రజనీ, ఈసారి కార్తీక్ సుబ్బరాజ్ అనే మరో కుర్ర దర్శకుడికి అవకాశమిచ్చి అందర్నీ ఆశ్చర్యపరిచారు.

'పిజ్జా' చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన కార్తీక్ సుబ్బరాజ్.. తాజాగా తీసిన 'ఇరైవి' సంచలనాలకు వేదికగా నిలిచింది. స్వయంగా రజనీకాంత్ ఈ సినిమాను ప్రశంసించారు. ఇప్పుడు ఆ చిత్ర దర్శకుడిగా సినిమా అవకాశం కూడా ఇచ్చారు.

రజనీ నటించిన 'కాలా' ఏప్రిల్ 27న విడుదలవుతోంది. మహేష్‌బాబు ఒక వారం ముందుకు వెళ్లడం, అల్లు అర్జున్ ఒక వారం వెనక్కి వెళ్లడం రజనీకి బాగా కలిసి రానుంది. ఏప్రిల్ 27న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది!!

పోస్ట్ చేస్తే చాలు పది లక్షలు



ఒకే ఒక్క కన్నుగీటుతో దేశవ్యాప్తంగా పాపులర్ అయిపోయిన ప్రియ ప్రకాష్ వారియర్.. ఇప్పుడు తన పాపులారిటీని క్యాష్ చేసుకొనే పనిలో పడింది. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ఓపెన్ చేసిన కొద్ది గంటల్లో లక్షలాదిమంది ఫాలోవర్స్‌ను సంపాదించుకొన్న ప్రియా ప్రకాష్.. ఇప్పుడు తన అకౌంట్‌లో ఏదైనా పోస్ట్ పెట్టేందుకు.. పోస్ట్‌కు పది లక్షల చొప్పున వసూలు చేస్తోందని సమాచారం. ప్రియా వసూలు చేస్తోందనడం కంటే.. ప్రియ వెంటపడి కార్పొరేట్ కంపెనీలు ప్రియకు సమర్పించుకుంటున్నాయనడం కరెక్ట్. ఇకపోతే..

ప్రియ నటిస్తున్న 'ఒరు ఆదార్ లవ్' చిత్రంలో ఆమె పాత్ర నిడివిని బాగా పెంచుతున్నారని తెలుస్తోంది.

నిజానికి ఈ చిత్రంలో ఆమెది కేవలం చిన్న రోల్ అని, కానీ ఆమెకు ఏర్పడిన ఫాలోయింగ్‌ని దృష్టిలో పెట్టుకొని క్యారెక్టర్ లెంగ్త్ బాగా పెంచుతున్నారని సమాచారం!!



యమ్-6 తో వస్తున్న మారుతి

విశ్వనాథ్ ఫిలిం ఫ్యాక్టరి, శ్రీలక్ష్మి వెంకటాద్రి క్రియేషన్స్ బేనర్స్‌పై విశ్వనాథ్ తన్నీరు, సురేష్.ఎస్ సంయుక్తంగా నిర్మిస్తోన్న చిత్రం 'యమ్6'. మారుతి, శ్రావణి, ప్రియ హీరోహీరోయిన్లుగా నటిస్తోన్న ఈ చిత్రానికి జైరామ్‌వర్మ దర్శకుడు. ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిఎఫ్‌సిసి ఛైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్ ట్రయిలర్ లాంచ్ చేశారు. నటి రాగిణి మాట్లాడుతూ...'నిర్మాత విశ్వనాథ్ గారు నాకు చాలా కాలం నుంచి తెలుసు. ఎంతో కష్టపడి పైకొచ్చిన వ్యక్తి. ట్రైలర్ బావుంది. ఈ సినిమా పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నారు' అన్నారు.

సంగీత దర్శకుడు విజయ్ బాలాజి మాట్లాడుతూ...'నేపథ్య సంగీతానికి స్కోప్ వున్న చిత్రం. ఇందులో ఒక మంచి పాట కూడా ఉంది. దర్శక నిర్మాతలు ఇచ్చిన స్వేచ్ఛతో మంచి మ్యూజిక్ చేయగలిగాను' అన్నారు. దర్శకుడు జైరామ్‌వర్మ మాట్లాడుతూ...'ఇదొక సస్పెన్స్ థ్రిలర్. కడుపుబ్బ నవ్వించే కామెడీ కూడా ఉంటుంది. అంతర్లీనంగా చిన్న సందేశం కూడా ఇచ్చే ప్రయత్నం చేశాం. విజయ్ బాలజీ ఒక పాటతో పాటు అద్భుతమైన నేపథ్య సంగీతం సమకూర్చారు. సినిమాటోగ్రఫీ కూడా బాగా కుదిరింది' అన్నారు.

నిర్మాత విశ్వనాథ్ తన్నీరు మాట్లాడుతూ....'మా హీరో మారుతికిది తొలి సినిమా అయినా ఎంతో అనుభవం ఉన్న హీరోలా చేశాడు. మా ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. హీరో మారుతి మాట్లాడుతూ...'ఇది నా తొలి సినిమా. నేను నటన నేర్చుకోలేదు. దర్శకుడు చె ప్పినట్లు ఫాలో అయ్యాను. మా నిర్మాత ఎక్కడా రాజీ పడకుండా సినిమా నిర్మించారు' అన్నారు.

ఈ క్షణమే మనది అంటున్న అనురాగ్



జనని క్రియేషన్స్ పతాకంపై అనురాగ్‌ను హీరోగా పరిచయం చేస్తూ పోకూరి లక్ష్మణాచారి నిర్మిస్తున్న చిత్రం 'ఈ క్షణమే'. సాయిదేవరామన్ దర్శకుడు. శ్వేత హీరోయిన్. రామానాయుడు స్టూడియోస్‌లో ప్రారంభమైన ఈ చిత్రం ముహూర్తపు షాట్ బి.గోపాల్ క్లాప్‌నివ్వగా, జడ్జి రామారావు కెమెరా స్విచ్చాన్ చెశారు. నిర్మాత పోకూరి లక్ష్మణాచారి మాట్లాడుతూ.. 'మా జనని బ్యానర్‌లో ఇది తొలిచిత్రం. కథే ఈ చిత్రానికి ప్రధాన బలం. హీరో అనురాగ్‌కు మంచి ఇంట్రడక్షన్ అవుతుంది' అన్నారు. హీరో అనురాగ్ మాట్లాడుతూ..'కథ బాగుంది. పది రోజుల్లో చిత్రీకరణ ప్రారంభిస్తాము. అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు' అన్నారు. దర్శకుడు రామన్ మాట్లాడుతూ..'సింగిల్ సిట్టింగ్ లో ఈ కథ ఓకె అయింది' అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంపూర్ణేష్‌బాబు, మైత్రి హాస్పిటల్ అధినేత డా. ప్రకాష్, కిలారిమనొహార్, రమణ, సాంబశివరావు గారు, పూర్ణ, శరత్ తదితరులు పాల్గొన్నారు

రఘు కుంచె సంగీతం-నిర్మాణంలో 47 డేస్



సత్యదేవ్, పూజా ఝవేరీ, రోషిణి ప్రకాష్ హీరోహీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 47 డేస్. ద మిస్టరీ అన్ ఫోల్డ్స్ అనేది ఉపశీర్షిక. రఘు కుంచె సంగీతం సమకూర్చడంతోపాటు నిర్మాతల్లో ఒకరిగా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుపుకుంటోంది.

ప్రదీప్ మద్దాలి దర్శకత్వంలో తెరకెక్కిన '47డేస్' ఓవర్సీస్ రైట్స్ మంచి రేట్ పలికినట్లు తెలుస్తోంది. త్రిశూల్ ఫిలిమ్స్ సంస్థ ఈ చిత్రాన్ని ఓవర్సీస్ లో విడుదల చేయబోతోంది.

ఈ మధ్య వస్తోన్న థ్రిల్లర్ మూవీస్ మంచి వసూళ్లు సాధిస్తున్నాయి. అందుకే ఈ మూవీ అవుట్‌పుట్ తెలిసిన 'త్రిశూల్ సినిమాస్' ఈ సినిమా హక్కులు దక్కించుకుంది. సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంగా వస్తోన్న ఈ చిత్రానికి రఘు కుంచె సంగీతం అందిస్తున్నారు.

వాలెంటైన్స్ డే సందర్భంగా పూరీ జగన్నాథ్ చేతులమీదుగా రిలీజ్ చేసిన 'క్యా కరూన్' అనే పాటకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. టైటిల్ కార్డ్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దబ్బార శశిభూషణ్ నాయుడు, రఘు కుంచె, శ్రీధర్ మక్కువ, విజయ్ శంకర్ డొంకాడ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్వరలోనే థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేసి, వేసవిలో సినిమాను విడుదల చేస్తామని దర్శకనిర్మాతలు చెబుతున్నారు!!

చర్చలు విఫలం థియేటర్స్ బంద్ తప్పేలా లేదు!

QUBE

UFO

PXD

SCRABBLE

డిజిటల్ ప్రొవైడర్స్‌తో సౌత్ ఇండియా ఫిలిం ఛాంబర్ జరుపుతున్న చర్చలు ఫలించే సూచనలు కనిపించడం లేదు. ఈ రోజు బెంగళూర్ లో జరిపిన చర్చలు విఫలమైనవి. కావున మార్చి2 వ తేదీ నుండి నిర్మాతలు ఎవరు కూడా వారికి కంటెంట్ ఇవ్వకూడదు అని నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఫిలిం ఛాంబర్ ప్రొడ్యూసర్ సెక్టార్ ఛైర్మన్ వల్లూరిపల్లి రమేష్ బాబు తెలిపారు.

ఫిలిం ఛాంబర్ ఛైర్మన్ జెమిని కిరణ్ సారధ్యంలో డిజిటల్ ప్రొవైడర్స్‌తో జరిగిన మీటింగ్‌లో నిర్మాతల న్యాయపరమైన డిమాండ్స్‌కు ఒప్పుకోకుండా ఒంటెత్తు పోకడలు పోయారని ఆయన వివరించారు. కావున ముందుగా నిర్ణయించినట్లుగా మార్చి 2 నుంచి దక్షణాదిలోని థియేటర్స్ అన్నీ నిరవధికంగా బంద్ పాటించనున్నాయని వల్లూరిపల్లి తెలిపారు!



ఎల్లువొచ్చి గోదారమ్మ ఎల్లాకిల్లా పడ్డాదమ్మో!

తెలుగులో నీతు చంద్ర చేసిన సినిమాలు మూడు నాలుగే అయినా.. ఇక్కడ ఆమెకున్న ఫ్యాన్ ఫాలోయింగ్ మాత్రం తక్కువ కాదు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందిన 'గోదావరి'లో ఆమె ఒలకబోసిన అందాలు.. ఆ సినిమా చూసినవారెవ్వరూ ఇప్పటికీ మర్చిపోరు. 'మంచి కాఫీ లాంటి సినిమా-ఆనంద్'తో అప్పటికి మాంచి ఊపు మీదున్న కమలినీ ముఖర్జీని కూడా డామినేట్ చేసేసిన నీతు చంద్రకు తెలుగులో సరైన అవకాశాలు రాలేదు. వచ్చిన ఒకటి రెండు సినిమాలు సరిగ్గా ఆడలేదు. దాంతో తెలుగులో పెద్దగా కనిపించలేకపోతున్నప్పటికీ మిగతా భాషల్లో ఈ అమ్మడు బాగానే బిజీగా ఉంది.

ఇటీవల ఈమె చేసిన ఓ ఫోటో షూట్ ఆమె ఫ్యాన్స్‌కు కనువిందు చేస్తోంది. ఛాన్స్ ఇస్తే మళ్లీ తెలుగులో నటిస్తానంటూ ఇలా తనను తాను గుర్తు చేసుకుంటూ ఉంది ఈ బెంగాలీ భామ!!

రూ. 500 కోట్లతో రామాయణం

లక్నో : చాలా కాలంగా 'రామాయణం' తెరకెక్కనుందనే వార్త వినబడుతూనే ఉంది. ఆ శుభ ముహూర్తం ఎప్పుడు వస్తుందా అని పురాణ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో దాదాపు రూ. 500 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును అద్భుతంగా తెరకెక్కించేందుకు ప్లాన్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, మధు మంతెన, నమిత్ మల్హోత్రా కలసి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. మూడు భాషల్లో 3డీ టెక్నాలజీతో ఇది రూపొందనుంది. ఉత్తర ప్రదేశ్‌లో ఈ సినిమా నిర్మాణానికి సంబంధించి ఆ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన చలనచిత్ర విభాగం 'ఫిల్మ్ బంధు'తో నిర్మాతలు తాజాగా ఓ అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నారు. యూపీ పెట్టుబడిదారుల సదస్సు-2018 వేదికగా గురువారం ఈ ఒప్పందం కుదిరింది. ఈ మేరకు నిర్మాతల్లో ఒకరైన మధు మంతెన ఓ ప్రకటన విడుదల చేశారు. మధు గతంలో 'గజినీ' చిత్రానికి నిర్మాతగా వ్యవహరించారు. రామాయణం చిత్రానికి సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.



అంతర్జాతీయ చైల్డ్ పోర్నోగ్రఫీ రాకెట్ ఆటకట్టించిన సీబీఐ

న్యూఢిల్లీ : వాట్సాప్ గ్రూపుల ద్వారా పలు దేశాల్లోని కస్టమర్లకు పంపుతున్న అంతర్జాతీయ చైల్డ్ పోర్నోగ్రఫీ ముఠా గుట్టును సీబీఐ రట్టు చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన నిఖిల్ వర్మ అనే వాట్సాప్ అడ్మిన్‌ను అరెస్ట్ చేసినట్టు సీబీఐ తెలిపింది. నిందితుడి నుంచి చిన్నారుల అశ్లీల వీడియోలు స్టోర్ చేసిన మొబైల్ ఫోన్లు, ట్యాబ్లెట్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. చిన్నారుల అశ్లీల వీడియోలను వందమంది ఉన్న వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఈ గ్రూపులో పాకిస్తాన్,అమెరికా,చైనా, శ్రీలంక సహా మరికొన్ని దేశాల వారు సభ్యులుగా ఉన్నారు. ఈ కేసులో నిఖిల్ వర్మతో పాటు నఫీజ్ రేజా, ఢిల్లీకి చెందిన జహీద్, ముంబయికి చెందిన సత్యేంద్ర ఓమ్ ప్రకాశ్ చౌహాన్,నోయిడాకు చెందిన ఆదర్శ్‌లపై కేసులు నమోదయ్యాయి. చైల్డ్ పోర్నోగ్రఫీపై ఉక్కుపాదం మోపుతున్న కేంద్రం ఇప్పటికే 3500 వెబ్‌సైట్లను మూసివేసింది. ప్రభుత్వం ఈ విషయాన్ని సుప్రీం కోర్టుకు తెలియజేసింది.

పార్టీ విధి విధానాలు ప్రకటించిన కమల్

- సీక్రెట్ విషయాన్ని బయటపెట్టిన కమల్
- రజనీకాంత్‌తో కారులో జరిగిన సమావేశం గురించి వెల్లడి
- ఇద్దరం ఓ కారులో రహస్యంగా మాట్లాడుకున్నాం
- రాజకీయాల్లో ప్రత్యర్థులుగా మారినా హుందాగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాం
- రహస్య సమావేశం గురించి వెల్లడించిన 'మక్కళ్ నీది మయ్యమ్' అధినేత

చెన్నై : కుల రాజకీయాల కంటే మనం అలవాటు పడిన రాజకీయాలు, అత్యంత భయంకరమైనవి, ప్రమాదకరమైనవని ప్రముఖ సినీ నటుడు, మక్కళ్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్‌హాసన్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన కమల్ తమ పార్టీ విధి విధానాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం రాజకీయ వ్యవస్థ ప్రమాద కరంగా మారిపోయందన్నారు. వోటరు నోటు తీసుకొని వేయడం ప్రజాస్వామ్యాన్ని రాజకీయ నాయకుడికి అమ్మడమేనని అన్నారు. ఖద్దరు వేసిన వాడే రాజకీయ నాయకుడు అనే భ్రమలో ప్రజలు ఉన్నారని, వారిని చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత పార్టీలు, నాయకులు దేశానికి అన్నం పెట్టే రైతన్నను విస్మరిస్తున్నారని, రైతు ఎలా పోతే నాకేమిటి, నాకు ముద్ద దొరికితే చాలని అనుకుంటున్నారని మండిపడ్డారు. మూడు పూటలా కడుపు నిండా తింటున్న నేతలకు తిండి ఎక్కడ నుంచి వస్తుందో తెలియకపోవడం మన దురదృష్టం అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సమాజం మురికి కూపంలా మారిపోయిందని, ఆ వాసనకు అలవాటు పడి అదే గొప్ప అని చెప్పుకుంటున్నారని విమర్శించారు. రాజకీయాలను మార్చాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందన్నారు. అందరు కలిసి రాజకీయాలను, సమాజాన్ని శుభ్రం చేయడానికి ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. కుళ్లిపోయిన రాజకీయాలలో మార్పు తెచ్చేందుకు తాను సిద్ధం అని కమల్ చెబుతూ అందరూ కలసి ముందుకు రావాలని కోరారు. మార్పు అనేది ఏ ఒక్కరితోనో రాదని, అందరు కలసి ముందుకు సాగితేనే సాధ్యం అని కమల్‌హాసన్ అభిప్రాయపడ్డారు.

రాజకీయాల్లోకి ప్రవేశించిన తమిళనాడుకు చెందిన ప్రముఖ నటుడు కమలహాసన్ రెండు రోజుల క్రితం మక్కళ్ నీది మయ్యమ్ అనే పార్టీని ప్రకటించారు. తాజాగా తమిళ మ్యాగజైన్ 'ఆనంద వికటన్'కు రాసిన ఓ వ్యాసంలో ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. రాజకీయాల్లోకి రావడానికి ముందు తాను సహనటుడు రజనీకాంత్‌తో ఓ కారులో రహస్యంగా సమావేశమైనట్టు అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలపై చర్చించామని, ఇద్దరం వేర్వేరు పార్టీలు పెట్టి ప్రత్యర్థులుగా మారినా హుందాగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. తాను హోస్ట్‌గా వ్యవహరించిన బిగ్‌బాస్ షూటింగ్ పూనమల్లిలోని ఓ ప్రైవేట్ స్టూడియోలో జరుగుతుండగా, అక్కడికి సమీపంలో రజనీకాంత్ 'కాలా' సినిమా షూటింగ్ జరుగుతోందని, అప్పుడే వెళ్లి రజనీని కలిశానని కమల్ వెల్లడించారు. 'మనం రహస్యంగా మాట్లాడుకుందామా అని రజనీని అడిగా. ఇద్దరం కలసి కారులో కూర్చుని మాట్లాడుకున్నాం. రాజకీయాల్లోకి రావాలనుకున్న నా నిర్ణయాన్ని చెప్పా' అని కమల్ వివరించారు. కమల్ నిర్ణయం విని రజనీకాంత్ ఆశ్చర్యపోయారట. రాజకీయాల్లోకి రావాలని తాను మానసికంగా సిద్ధమయ్యానని రజనీకి కమల్ చెప్పేశారట. అంతే కాదు. అప్పటికే రాజకీయాల్లోకి వస్తున్నట్టు రజనీకాంత్ ప్రకటించడంతో భవిష్యత్తులో ఇద్దరం ప్రత్యర్థులుగా మారినా హుందాగా వ్యవహరించాలని కూడా అప్పుడే నిర్ణయించుకున్నట్టు కమల్ తెలిపారు.



నాకెవరి రాజకీయ పాఠాలూ అక్కరలేదు

తన సమకాలీన నటుడు కమలహాసన్ రాజకీయ అరంగేట్రం చేసి 'మక్కళ్ నీది మయ్యమ్' పేరిట పార్టీ స్థాపించి, ప్రజల్లోకి వెళ్లిన వేళ, అదే అడుగులు వేస్తున్న సూపర్ స్టార్ రజనీకాంత్ శుక్రవారం ఉదయం తన అభిమానులతో చెన్నైలో ప్రత్యేకంగా సమావేశమై కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు ఎవరూ రాజకీయ పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. నిజాయతీ, క్రమశిక్షణే తనకు, తన కార్యకర్తలకూ బలమని చెప్పారు. గెలుపు, ఓటములను గురించి తాను ఆలోచించదలచుకోవడం లేదని, అవసలు ముఖ్యమే కాదని అన్నారు. త్వరలోనే ప్రజల్లోకి వెళ్లి, వారి సమస్యలు తెలుసుకునేందుకు అడుగులు వేయాలని రజనీకాంత్ తన అభిమానులకు పిలుపు ఇచ్చారు.

నేనెందుకు స్పందించాలి? ఆ అవసరం కూడా నాకు లేదు



న్యూఢిల్లీ : అసోం రాష్ట్రంలోకి బంగ్లాదేశ్ నుంచి ముస్లింలు అక్రమంగా ప్రవేశిస్తుండడంపై ఇటీవల ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి విదితమే. వారి కారణంగా బద్రుద్దీన్ అజ్మల్ నేతృత్వంలోని రాజకీయ పార్టీ ఆలిండియా యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్) పుంజుకుంటోందని, దీంతో బీజేపీ కన్నా వేగంగా ఆ పార్టీ ఎదుగుతోందని ఇటీవల ఆయన అన్నారు. ఈ విషయంపై స్పందించాలని రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను మీడియా అడగగా ఎవరెవరో ఏదో మాట్లాడుతుంటారని నిర్మల అంటూ, వారు చేసే వ్యాఖ్యలతో తనకేమి సంబంధం అని ప్రశ్నించారు. తాను ఎందుకు స్పందించాలని, ఆ అవసరం తనకు లేదని నిర్మల సమాధానం ఇచ్చారు.

చనిపోయిన ఎమ్మెల్యేలు దెయ్యాలై తిరుగుతున్నారట!



జైపూర్ : చనిపోయిన ఎమ్మెల్యేల ఆత్మలతో పాటు దెయ్యాలు, భూతాలు రాజస్థాన్ సచివాలయంలో తిరుగుతున్నాయట. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు. రాజస్థాన్ ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలే. ఇటీవల చనిపోయిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఆత్మలుగా మారి తిరుగుతున్నారని, చాలా మందికి కనపడ్డారని చెబుతూ, సెక్రటేరియేట్‌లోకి అడుగు పెట్టేందుకు ఎమ్మెల్యేలు భయపడుతున్నారు. వెంటనే సీఎం వసుంధరా రాజే స్పందించి, భూత వైద్యులను పిలిపించాలని, వివిధ మతాల ప్రార్థనలు జరిపించి, దెయ్యాలను తరిమివేయలేకపోతే తాము రాలేమని ఎమ్మెల్యేలు స్పష్టం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కాగా, ఈ సెక్రటేరియేట్‌ను 2001లో నూతనంగా నిర్మించారు. అంతకు ముందు ఇక్కడ శ్మశానం ఉండేదట. అందువల్లే చనిపోయిన ఎమ్మెల్యేలు దెయ్యాలై ఇక్కడ తిరుగుతున్నాయని బీజేపీ ఎమ్మెల్యే హబీబుర్ రెహ్మాన్ వ్యాఖ్యానించారు. వాటిని తరిమేందుకు ప్రత్యేక పూజలు చేయాలని తాను రాజేకు చెప్పినట్టు ఆయన తెలిపారు.

చైనా కుయుక్తి : భారత సరిహద్దు వద్ద మరో ఎత్తుగడ



చైనా సైన్యంలోకి ఇన్ఫర్మేటైజ్‌డ్ వార్‌ఫేర్

బీజింగ్ : డ్రాగన్ దేశం చైనా కుయుక్తులు మానడం లేదు. భారత్‌ను ప్రత్యక్షంగానో పరోక్షంగానో లక్ష్యంగా చేసుకుంటూనే ఉంది. ఈ సారి ఆధునికంగా మనపై పైచేయి సాధించేందుకు ప్రయత్నిస్తోంది. అమెరికా తరహాలో సమగ్ర వ్యక్తిగత సైనిక పోరాట వ్యవస్థగా పిలిచే భవిష్యత్తు ఇన్ఫర్మేటైజ్‌డ్ వార్‌ఫేర్‌ను సైన్యంలో ప్రవేశపెట్టింది. ఈ వ్యవస్థతో శిక్షణ ఇచ్చిన సైన్యంలోని ఒక శాఖను భారత సరిహద్దు వెంట మోహరించింది. ఈ మధ్య కాలంలో చైనాలో ఇన్ఫర్మేటైజ్‌డ్ వార్‌ఫేర్ పదజాలం ప్రముఖంగా వినిపిస్తోంది. అంటే యుద్ధ పరిస్థితుల్లో సమాచార సాంకేతికత, డిజిటల్, కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడం అన్న మాట. చైనా సైన్యంలో ప్రత్యేక ఆపరేషన్లు చేపట్టే వెస్ట్రన్ థియేటర్ కమాండ్‌లోని ది స్కై వూల్ఫ్ కమాండోస్‌కు క్యూటీఎస్-11 వ్యవస్థను అందించింది. ఈ వెస్ట్రన్ థియేటర్ కమాండోలే భారత్ సరిహద్దు వద్ద పహారా కాస్తుంటారు. విధులు నిర్వర్తిస్తుంటారు. పైన పేర్కొన్న క్యూటీఎస్ - 11 వ్యవస్థ అచ్చం అమెరికా సైనికులు వాడే వ్యవస్థతోనే పోలి ఉంటుందని చైనా నిపుణులు అంటున్నారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన వ్యక్తిగత యుద్ధ వ్యవస్థగా చెప్పుకునే ఈ క్యూటీఎస్-11లో ఆయుధాలతో పాటు పూర్తిగా డిజిటైజ్ చేసిన సమగ్ర వ్యక్తిగత సైనిక పోరాట వ్యవస్థ ఉంటుంది. శత్రువును గుర్తించే సామగ్రి, కమ్యూనికేషన్ సామగ్రి ఉంటుంది. ఇంకా ఈ వ్యవస్థలో అసాల్ట్ రైఫిల్, ప్రత్యర్థి మూకలను నాశనం చేయగల 20 మిల్లీ మీటర్ల గ్రెనేడ్ లాంచర్, థర్మల్ ఇమేజర్, అప్టో ఎలక్ట్రానిక్, పొజిషనింగ్ వ్యవస్థ ఉంటాయి. ఇవన్నీ ఇన్ఫర్మేటెడ్ వార్‌ఫేర్‌లో భాగమే. ఈ రోజుల్లో ప్రతి దేశం ఇలాంటి ఆయుధ వ్యవస్థలనే కోరుకుంటున్నదని అంతర్జాతీయ రక్షణ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. చైనా, అమెరికా వ్యవస్థలు ఒకేలా కనిపించినా ఉపయోగాన్ని బట్టి సామర్థ్యం బయట పడుతుందని అంటున్నారు.

రైల్వే స్టేషన్‌లో పబ్లిక్‌గా ముద్దు పెట్టాడు... చక్కగా వెళ్లిపోయాడు... సీసీ ఫుటేజ్!



ముంబయి : పోలీసులు ఎంతగా గస్తీ కాస్తున్నా, అమ్మాయిలు ఎంత అప్రమత్తంగా ఉంటున్నా, మృగాళ్లు రెచ్చిపోతూనే ఉన్నారు. ముంబయిలోని ఓ రైల్వే స్టేషన్ లో పలువురు ప్రయాణికులు చూస్తుండగానే, ఓ కామాంధుడు యువతిని పట్టుకుని ముద్దు పెట్టుకున్నాడు. ఈ దృశ్యాలు అక్కడ అమర్చిన సీటీటీవీలో రికార్డు అయ్యాయి. ఫోన్‌లో మాట్లాడుకుంటూ అమ్మాయి వెళుతుండగా, అమె వెనుకే వచ్చిన ఆ వ్యక్తి ఆమెకు బలవంతంగా ముద్దు పెట్టాడు. ఆపై అమ్మాయి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేస్తూ, అతను తనను స్టేషన్ బయటి నుంచే వెంబడిస్తూ వచ్చాడని చెప్పింది. ఆ వెంటనే అక్కడి సీసీటీవీ రికార్డులన్నీ ముందు వేసుకున్న పోలీసులు అతను ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అరెస్ట్ చేశారు. అతని పేరు కే నరేష్ జోషి (43) అని వెల్లడించారు. ఇది ఇలా ఉండగా, అతను అమ్మాయిని వేధిస్తున్న సమయంలో చుట్టు పక్కల ఎంతో మంది ఉన్నప్పటికీ, ఎవరూ స్పందించక పోవడం గమనార్హం.

'నాకు విషం పెట్టి చంపాలని చూశారు'



పాట్నా : బీహార్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం తనకు విషం పెట్టి చంపాలని చూసిందని లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు, బీహార్ అసెంబ్లీ ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్ సంచలన విమర్శలు చేశారు. తాను రాష్ట్రంలో పర్యటిస్తున్న వేళ, ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్క్యూట్ హౌస్‌లలో బస చేస్తుంటానని, అక్కడ తాను తినే ఆహారంలో విషం కలపాలన్న ప్రయత్నాలు జరిగాయని ఆయన ఆరోపించారు. తన ఫోన్లను ప్రభుత్వం ట్యాప్ చేసిందని రెండు రోజుల క్రితం ఆరోపించిన ఆయన తన యాత్రకు వస్తున్న ప్రజా స్పందనను ప్రభుత్వం తట్టుకోలేక పోతోందని కూడా వ్యాఖ్యానించారు. తనను చంపాలని చూస్తున్న విషయాన్ని తాను ప్రభుత్వంలోని తనకు విశ్వసనీయంగా ఉండే వర్గాల నుంచి తెలుసుకున్నానని తేజస్వీ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. 'ఫోన్ ట్యాపింగ్ తరువాత నాపై హత్యా ప్రయత్నాలు జరిగాయి. నా ర్యాలీలకు వస్తున్న ప్రజలను చూసిన సర్కారుకు భయం వేసి ఈ పని చేయాలని ప్రయత్నించింది' అని ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు.

భాంగ్రా డ్యాన్స్‌తో ఉర్రూతలూగించిన కెనడా ప్రధాని ట్రూడో

- ఢిల్లీలోని కెనడా హౌస్‌లో కార్యక్రమం
- ఈ సందర్భంగా భాంగ్రా స్టెప్పులేసిన ట్రూడో
- సభికుల నుంచి హర్షధ్వానాలు



న్యూఢిల్లీ : కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భాంగ్రా డ్యాన్స్‌తో అతిథులను హుషారెత్తించారు. ఢిల్లీలో గురువారం సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది. కెనడా హౌస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ట్రూడో తన సతీమణి సోఫి ట్రూడోతో కలసి హాజరయ్యారు. వేదికపైకి స్టెప్పులు వేస్తూ వచ్చారు. ఆ తరువాత కూడా మరోసారి స్టెప్పులు వేసి అక్కడ ఉన్న వారిలో ఉత్సాహం నింపారు. ఆయన డ్యాన్స్ చేసిన తీరుకు అక్కడ ఉన్న వారు తమ హర్షధ్వానాలతో అభినందించారు. కెనడా ప్రధాని ట్రూడో ఏడు రోజుల పర్యటనకు భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. ఆరో రోజైన శుక్రవారం ప్రధాని, ఇతర ప్రభుత్వ ప్రముఖులతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు.

పాకిస్తాన్‌కు మరో ఎదురుదెబ్బ



పారిస్ : ఉగ్రవాదులను అరికట్టడంలో విఫలమవుతోందని ఆరోపణలు ఎదుర్కొంటున్న పాకిస్తాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులను సమకూర్చడంతో పాటు, మనీ లాండరింగ్‌ను అడ్డుకోవడంలో విఫలమవుతున్న దేశాల జాబితాలో పాకిస్తాన్‌ను చేర్చాలని ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) నిర్ణయించింది. ఎట్టకేలకు అమెరికా చేసిన ఈ ప్రయత్నం ఫలించింది. టెర్రర్ ఫైనాన్సింగ్ గ్రే లిస్ట్‌లో పాక్‌ను చేర్చాలని ఎఫ్ఏటీఎఫ్ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది. పాక్‌ను ఈ జాబితాలో చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన చైనా, గల్ఫ్ కో ఆపరేషన్ కౌన్సిల్ తమ అభ్యంతరాలను వెనక్కి తీసుకున్న అనంతరం ఎఫ్ఏటీఎఫ్ పాక్‌ను ఈ జాబితాలో చేర్చేందుకు సిద్ధమైందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పారిస్‌లో జరిగిన ఎఫ్ఏటీఎఫ్ ప్లీనరీ సమావేశంలో పాకిస్తాన్‌ను గ్రే లిస్ట్‌లో చేర్చాలని అమెరికా మద్దతుతో తీర్మానం ప్రవేశపెట్టారు. చివరి నిమిషంలో చైనా, గల్ఫ్ దేశాలు అభ్యంతరాలను వెనక్కి తీసుకోవడంతో అమెరికా ప్రయత్నం ఫలించింది. ఈ విషయంలో పాకిస్తాన్‌కు మద్దతుగా టర్కీ నిలిచినట్లు సమాచారం. పాక్‌ను ఈ జాబితాలో చేర్చేందుకు అమెరికాతో పాటు, యూకే, జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు కూడా మద్దతు ఇచ్చాయి. ఉగ్రవాది హఫీజ్ సయీద్‌కు చెందిన జమాత్ ఉద్ దవా, ఫలాహ్- ఎ- ఇన్సానియత్ ఫౌండేషన్‌లకు సమకూరుతున్న నిధులను అడ్డుకోవడంలో పాక్ తీసుకుంటున్న చర్యలను ఎఫ్ఏటీఎఫ్ పరిశీలించింది. గ్రే లిస్ట్‌లో పాక్‌ను చేర్చకుండా ఉండేందుకు పాకిస్తాన్ రష్యా సహా పలు పాశ్చాత్య దేశాలను సంప్రదించింది కానీ, దాని ప్రయత్నాలు ఫలించలేదు. గతంలో కూడా పాకిస్తాన్ ఈ జాబితాలో ఉండగా 2015లో అందులో నుంచి తొలగించారు. ఇప్పుడు మళ్లీ ఆ జాబితాలోకి చేరుతోంది.

సునంద పుష్కర్ హత్య కేసులో కదలిక



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ నేత, కేంద్ర మాజీ మంత్రి శశి థరూర్ భార్య సునంద పుష్కర్ హత్య కేసు విషయంలో బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన పిటిషన్ శుక్రవారం సుప్రీం కోర్టు ముందుకు వచ్చింది. ఈ కేసును ఢిల్లీ పోలీసు విభాగం దర్యాప్తు చేస్తుండగా, దర్యాప్తు తీరుపై స్వామి తన పిటిషన్‌లో సందేహాలు వ్యక్తం చేశారు. కోర్టు పర్యవేక్షణలో సిట్ విచారణకు ఆదేశించాలన్న స్వామి పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టేయడంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ అమితవరాయ్‌తో కూడిన సుప్రీం కోర్టు డివిజన్ బెంచ్, ఈ పిటిషన్ విచారణకు నిలబడే అర్హతపై సంతృప్తికరమైన వివరణ ఇవ్వాలని స్వామిని కోరింది. ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. లోగడ స్వామి పిటిషన్‌ను తోసివుచ్చిన ఢిల్లీ హైకోర్టు, తమ రాజకీయ అవసరాల కోసం కోర్టులను ఇలా వాడుకోవడం సరి కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది.

వర్చువల్ రియాలిటీ ద్వారా క్రికెట్ ఆడిన రాష్ట్రపతి కోవింద్

- వీఆర్ గేర్ ధరించి క్రికెట్ ఆడిన రాష్ట్రపతి
- నవ్వులు చిందిస్తూ పక్కన ఉన్న సీఎం యోగి
- రాష్ట్రపతి కూడా ఓపెనింగ్ చేశారన్న సెహ్వాగ్



న్యూఢిల్లీ : రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ క్రికెట్ బ్యాట్ పట్టారు. ఇటీవల జరిగిన ఒక ఈ-స్పోర్ట్ ప్రొడక్ట్ లాంచింగ్ కార్యక్రమానికి కోవింద్‌తో పాటు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. ఈ ప్రొడక్ట్ (ఐబీ క్రికెట్) ద్వారా వర్చువల్ రియాలిటీలో క్రికెట్ ఆడే వీలు ఉంది. ఈ సందర్భంగా యోగి సహా పలువురు నవ్వులు చిందిస్తుండగా వీఆర్ గేర్‌ను ధరించి క్రికెట్ ఆడారు రాష్ట్రపతి. దీనికి సంబంధించిన ఫోటోను మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా పోస్ట్ చేశాడు. 'వావ్! గౌరవనీయులైన రాష్ట్రపతిగారు కూడా ఓపెనింగ్ చేస్తున్నారు. ఇప్పుడు అసలైన మజా వచ్చింది. ఐబీ క్రికెట్ ద్వారా మరెవరైనా సెహ్వాగ్ కావాలనుకుంటున్నారా?' అని సెహ్వాగ్ సరదాగా కామెంట్ పెట్టాడు.

దర్యాప్తు సంస్థలపై నిప్పులు చెరిగిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఢిల్లీ చీఫ్ సెక్రటరీపై ఆప్ ఎమ్మెల్యేలు జరిపిన దాడికి సంబంధించిన విచారణలో భాగంగా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి శుక్రవారం ఢిల్లీ పోలీసులు వెళ్లారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థలపై కేజ్రీ విరుచుకుపడ్డారు. చీఫ్ సెక్రటరీపై దాడి జరిగిందంటూ చేస్తున్న దర్యాప్తును తాను ఆహ్వానిస్తున్నానని, అయితే, ఇతర కేసుల విచారణలో కూడా ఇంతే సీరియస్‌నెస్ చూపితే బాగుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్జి లోయా హత్య కేసులో బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా హస్తం ఉందనే ఆరోపణలు ఉన్నాయని, ఆ కేసు విషయంలో కూడా ఇంతే సీరియస్‌గా పని చేయాలని మండిపడ్డారు. అప్పుడు మాత్రమే దర్యాప్తు సంస్థల పని తీరును దేశ ప్రజలు ప్రశంసిస్తారని కేజ్రీవాల్ అన్నారు.

'అలాంటి అధికారులను తన్నాల్సిందే'



న్యూఢిల్లీ : ఢిల్లీ చీఫ్ సెక్రటరీ అన్షు ప్రకాశ్‌పై దాడి ఘటన వేడి ఇంకా చల్లారక ముందే అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంఎల్ఏ నరేష్ బాల్యన్ శుక్రవారం మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అన్షు ప్రకాశ్ వంటి వారు తన్నులకు అర్హులంటూ ఆయన ఇప్పటికే ఉన్న వివాదాన్ని మరింత జటిలం చేసేశారు. ఉత్తమ్ నగర్‌లో జరిగిన ర్యాలీలో బాల్యన్ మాట్లాడుతూ, చీఫ్ సెక్రటరీకి ఏమైందో అర్థం కావడం లేదని, ఆయన తమపై అనవసరంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అందువల్లే అన్షు వంటి అధికారులను తన్నాల్సిందేనని, సామాన్యుల పనులను అడ్డుకునే వారికి ఇలాంటి శాస్తి జరగాలని ఆయన వ్యాఖ్యానించారు. మరో వైపు ఢిల్లీ చీఫ్ సెక్రటరీపై దాడి కేసులో నిందితులైన ఆప్ ఎంఎల్ఏలు అమానతుల్లా ఖాన్, ప్రకాశ్ జర్వాల్ వేసుకున్న బెయిల్ వినతిని ఢిల్లీ మెట్రోపాలిటన్ కోర్టు గురువారం తోసిపుచ్చింది. వారిద్దరినీ పోలీసు కస్టడీకి అప్పగించాల్సిన పని లేదని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ షెఫాలీ బర్నాలా స్పష్టం చేశారు. ఆ ఇద్దరు ఎంఎల్ఏలను కోర్టు 14 రోజుల జుడీషియల్ కస్టడీకి తరలించిన సంగతి తెలిసిందే.

లోక్‌పాల్‌పై కేంద్రం వాదన ఇదే

న్యూఢిల్లీ : లోక్‌పాల్ నియామక ప్రక్రియ కొనసాగుతోందని, ప్రధానితో కూడిన ఎంపిక కమిటీ మార్చి 1న సమావేశం కానున్నదని కేంద్రం శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానానికి నివేదించింది. లోక్‌పాల్ నియామకానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం ప్రారంభించిందని అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ జస్టిస్ రంజన్ గగోయ్, జస్టిస్ ఆర్ భానుమతిలతో కూడిన సుప్రీం బెంచ్‌కు వివరించారు. లోక్‌పాల్ నియామకంపై చర్చించేందుకు ప్రధాని, భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ స్పీకర్, ప్రతిపక్ష నేతలతో కూడిన ఎంపిక కమిటీ వచ్చే నెల 1న సమావేశం కానుందని తెలిపారు. దీంతో ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 6కు కోర్టు వాయిదా వేసింది. లోక్‌పాల్ నియామకంపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కేంద్రాన్ని కోరింది. గత ఏడాది ఏప్రిల్ 27న లోక్‌పాల్ నియామకంపై సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసినా కేంద్రం ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఎన్‌జీఓ కామన్ కాజ్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం బెంచ్ విచారిస్తోంది.


సినీ ప్రియులకు చేదువార్త

- 2 నుంచి కొత్త సినిమాలు బంద్
- రేటు తగ్గింపుపై డీఎస్‌పీలతో చర్చలు విఫలం
- వీపీఎఫ్ తగ్గింపునకు ససేమిరా అన్న డీఎస్‌పీలు
- డైలమాలో రిలీజ్‌కు సిద్ధంగా ఉన్న సినిమాల పరిస్థితి



బెంగళూరు : సినీ ప్రియులకు ఇది తప్పకుండా చేదు వార్తే అవుతుంది. ఎందుకంటే, డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు (డీఎస్‌పీలు) క్యూబ్, యూఎఫ్ఓ సంస్థల ప్రతినిధులతో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన సినీ నిర్మాతల జెఎసి శుక్రవారం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. ఈ సమావేశం బెంగళూరులోని ఫిలిం చాంబర్‌లో జరిగింది. చర్చలు విఫలం కావడంతో మార్చి 2 నుంచి దక్షిణాదిలో సినిమాల ప్రదర్శన నిలిపివేతకు నిర్మాతలు, పంపిణీదారులు నిర్ణయించారు. సినిమాల ప్రదర్శనకు క్యూబ్, యూఎఫ్ఓ అధిక ధరలు వసూలు చేస్తున్నాయనే అంశంపై ఈ భేటీలో చర్చించారు. ధరలు తగ్గించాలని నిర్మాతల మండలి తీసుకున్న నిర్ణయాన్ని క్యూబ్, యూఎఫ్ఓ ప్రతినిధులు అంగీకరించలేదు. దీంతో సినిమాల ప్రదర్శన నిలిపివేయాలని నిర్ణయించారు. ఇదే గనుక జరిగితే ఇప్పటికే రిలీజ్‌కు సిద్ధంగా ఉన్న సినిమాల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. టాలీవుడ్, కోలీవుడ్, శాండల్‌వుడ్, మాలీవుడ్ సినిమాలు విడుదల కాని పరిస్థితి నెలకొంది. వర్చువల్ ప్రింట్ ఫీ (వీపీఎఫ్) విషయంలో ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదరలేదు. దక్షిణాది సినిమా థియేటర్లలో ఓ ప్రాంతీయ సినిమా ప్రదర్శనకు ఒక్కో స్క్రీన్‌కు సుమారు రూ. 22500 వరకు వీపీఎఫ్‌ను డీఎస్‌పీలు వసూలు చేస్తున్నాయి. ఇది నిర్మాతలకు భారంగా మారుతోంది. అందువల్ల ఈ రేటును సగానికి తగ్గించాలనేది నిర్మాతల మండలి ప్రధాన డిమాండ్. కానీ వారి డిమాండ్‌కు డీఎస్‌పీలు తలొగ్గకపోవడంతో మార్చి 2 నుంచి దక్షిణాది సినిమాల ప్రదర్శన నిలిచిపోయే పరిస్థితి నెలకొంది.

రోబో 'సోఫియా' అభిమానానికి కరిగిపోయిన బాలీవుడ్ బాద్షా



ముంబయి : సోఫియా... నిన్నటి వరకూ హైదరాబాద్‌లో సందడి చేసిన హ్యూమనాయిడ్ రోబో. ఇక్కడ జరిగిన వరల్డ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కాన్ఫరెన్స్‌లో పాల్గొని అందరినీ ఆకర్షించిన సోఫియా తనను ప్రశ్నిస్తున్న వేళ, నీ అభిమాన నటుడు ఎవరు? అంటే టక్కున షారూఖ్ ఖాన్ అని చెప్పింది. ఇక తనపై సోఫియా చూపించిన అభిమానానికి బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఫిదా అయిపోయాడు. సోఫియా ప్రేమకు కరిగిపోయిన షారూఖ్ ఆమెపై ఆప్యాయత ప్రదర్శించాడు. 'ఇండియాకు వచ్చిన మహిళపై బహిరంగంగా ప్రేమను వ్యక్తపరుస్తున్నా. సోఫియా! నువ్వు అణువణువునా నన్ను అనుకరించావు' అని షారూఖ్ తన సోషల్ మీడియాలో వ్యాఖ్యానించాడు.


ఇంకా ముగిసిపోలేదు : పుజారా



టెస్టు క్రికెటర్‌గా ముద్ర పడిన చతేశ్వర పుజారా.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో స్థానం కోసం ఇంకా పోరాడుతూనే ఉన్నాడు. ప్రస్తుతం భారత క్రికెట్‌లో పోటీ తీవ్రంగా నెలకొన్న నేపథ్యంలో పుజారాకు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో స్థానం ప్రశ్నార్థకంగానే ఉంది. ఇప్పటివరకూ తన కెరీర్‌లో 5 వన్డేలు మాత్రమే ఆడిన పుజారా.. ఇంకా ఒక్క అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌కు కూడా ఆడలేదు. కాగా, తన పరిమిత ఓవర్ల కెరీర్‌పై పుజారా ఆశలు మాత్ర వదులుకోలేదు. ఇంకా తన పరిమిత ఓవర్ల క్రికెట్ ముగిసిపోలేదని, దాని కోసం శ్రమిస్తూనే ఉన్నానని తాజాగా పేర్కొన్నాడు. ఏదొక రోజు ఆ ఫార్మాట్ క్రికెట్‌లో తన సత్తా చాటుకుంటాననే ఆశాభావం వ్యక్తం చేశాడు. 'నేను ఇక్కడ ఒక్కటి మాత్రం చెప్పగలను. లిస్ట్-ఎ క్రికెట్‌లో 88 మ్యాచ్‌లకు 58కిపైగా యావరేజ్ సాధించా. అదే సమయంలో దేశవాళీ టీ20ల్లో 58 గేమ్‌ల్లో 105.18 స్ట్రైక్‌రేట్ కూడా నమోదు చేశాను. ఇంకా పొట్టి ఫార్మాట్‌లో చాలా క్రికెట్ ఆడే అవకాశం కూడా ఉంది. నాకు అంతర్జాతీయ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆశించిన స్థాయిలో అవకాశాలు రానందుకు చింతించడం లేదు. ఏదొక సమయంలో పరిమిత ఓవర్ల అవకాశం కూడా దక్కుతుందని బలంగా నమ్ముతున్నా.

సీరీస్ నిలుపుకునేందుకు

డూ ఆర్ డై





- ఇరుజట్లనూ ఊరిస్తున్న ఆఖరు టీ20
- కోహ్లీసేనతో సఫారీ చివరి టీ20 పోరు
- కోహ్లీ ఆడడం అనుమానం
- విశ్రాంతి కల్పించనున్న యాజమాన్యం
- రాత్రి 9.30కి మ్యాచ్ ప్రారంభం

కేప్‌టౌన్ : సీరీస్ నిలుపుకునేందుకు ఇరుజట్లకు ఈ ఆఖరు టీ20లో తప్పక గెలువాల్సిన పరిస్థితి. అందుకు ఇరుజట్లకు నేటి మ్యాచ్‌లో చావో రేవో తేల్చుకునే సమయం వచ్చేసింది. శనివారమే భారత్, దక్షిణాఫ్రికాల మధ్య చివరి టీ20 పోరు. సిరీస్ 1-1తో సమం కావడంతో కేప్‌టౌన్‌లో జరుగుతున్న మూడో మ్యాచ్ నిర్ణయాత్మకంగా మారింది. రెండో టీ20లో హెన్రిచ్ క్లాసెన్, జేపీ డుమిని ఆతిథ్య జట్టుకు విజయం అందించి సిరీస్‌ను రసవత్తరంగా మార్చేశారు. తాము ప్రత్యర్థి జట్టు నుంచి ఇలాంటి పోటీనే కోరుకుంటున్నామని కోహ్లీ అన్నాడు. ఈ నేపథ్యంలో చివరి పోరులో రెండు జట్లు నువ్వా నేనా అన్నట్టు తలపడే అవకాశాలున్నాయి. మొత్తంగా అభిమానులు పరుగుల పండగ చూడబోతున్నట్టే అనిపిస్తోంది! మ్యాచ్ గెలిస్తే కోహ్లీసేన దక్షిణాఫ్రికా గడ్డపై రెండు సిరీస్ గెలిచిన జట్టుగా చరిత్ర సృష్టించనుంది.

బౌలింగ్‌పైనే భారం

టీమిండియా బ్యాటింగ్ పరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదు. ఓపెనర్ రోహిత్ శర్మను మినహాయిస్తే టాప్ ఆర్డర్, మిడిలార్డర్ బాగానే ఉంది. ధావన్, కోహ్లీ, మనీశ్ పాండే, ధోనీ, రైనా చక్కని ఫామ్ కనబరిచారు. రెండో టీ20లో 170 పరుగులు చేస్తే ఎక్కువే అనుకున్న సమయంలో పాండే, ధోనీ వీరోచితంగా ఆడి 189 పరుగుల లక్ష్యం నిర్దేశించారు. అయితే రెండో టీ20కి ముందు వరకు దుర్భేద్యంగా కనిపించిన యజువేంద్ర చాహల్ బౌలింగ్ క్లాసెన్ దెబ్బకు ప్రశ్నార్థకంగా మారింది. రెండు టీ20ల్లో అతడు 1 వికెట్ తీసి 12.87 ఎకానమీతో 103 పరుగులిచ్చాడు. మరోసారి క్లాసెన్ అతడి బౌలింగ్ కోసం ఎదురు చూస్తున్నాడు. చాలా రోజులుగా టీమిండియా పొట్టి క్రికెట్‌లో ఒక లెఫ్టార్మ్ పేసర్‌ను ఆడిస్తోంది. అయితే ఈ సిరీస్‌లో జయదేవ్ ఉనద్కత్ ఆ బాధ్యతను నెరవేర్చడంలో విఫలమయ్యాడు. 9.78 ఎకానమీతో 75 పరుగులిచ్చి 2 వికెట్లు మాత్రమే తీశాడు. గాయం కారణంగా రెండో మ్యాచ్ ఆడని బుమ్రా మూడో టీ20కి ఆడేది అనుమానమే. అతడు ఫిట్‌గా ఉంటే మాత్రం జయదేవ్ జట్టు నుంచి తప్పుకోవాల్సి వస్తుంది. శార్దూల్ ఠాకూర్ తెలివిగా బౌలింగ్ వేసి సెంచూరియన్‌లో నాలుగు ఓవర్లకు 1/31తో నిలిచాడు. ఇక భువనేశ్వర్ సంగతి చెప్పనక్కర్లేదు. మూడో పేసర్ గా హార్దిక్ పాండ్యను భావిస్తే అక్షర్ పటేల్‌కు అవకాశం రాకపోవచ్చు.

ఆత్మవిశ్వాసంతో సఫారీలు

రెండో టీ20లో విజయంతో దక్షిణాఫ్రికా జట్టు ఆత్మవిశ్వాసంతో ఉంది. జేపీ డుమిని, హెన్రిచ్ క్లాసెన్ దూకుడుగా ఆడుతున్నారు. చాహల్ బౌలింగ్‌లో మిగతా వారు ఇబ్బంది పడ్డా, వీరిద్దరూ చక్కగా ఆడేస్తున్నారు. ఓపెనర్ జేజే స్మట్స్, డేవిడ్ మిల్లర్ ఆశించిన మేరకు రాణించలేదు. మిల్లర్‌కు జట్టు అండగా నిలిచే అవకాశా లున్నాయి. సఫారీ జట్టులో ఏ ఇద్దరు నిలిచినా 230 స్కోరైనా వారి ముందు బలదూరే. అంత విధ్వంసకరంగా ఆడగలరు. అందుకే నిర్ణయాత్మక మూడో టీ20లో టీమిండియా బౌలింగ్ చాలా కీలకంగా ఉండనుంది. ఇక బౌలింగ్ పరంగానూ ఆతిథ్య జట్టు బాగానే ఉంది.

ఆతిథ్య జట్టుకు అచ్చిరాని కేప్‌టౌన్

నిర్ణయాత్మక మూడో టీ20 జరుగుతున్న కేప్‌టౌన్ పిచ్‌లో భారత్ తొలి సారి పొట్టి క్రికెట్ ఆడుతోంది. మ్యాచ్ జరుగుతున్నా కొద్దీ పిచ్ మందకొడిగా మారే అవకాశాలున్నాయి. ఈ వికెట్ దక్షిణాఫ్రికాకు అచ్చిరాలేదు. ఇక్కడ 8 టీ20లు ఆడగా 5 మ్యాచ్‌ల్లో పరాజయం పాలైంది. 2007 టీ20 ప్రపంచకప్‌లో ఒక మ్యాచ్, 2016లో ఇంగ్లాండ్‌పై ఒక మ్యాచ్ గెలిచింది. అయితే ప్రస్తుత తరుణంలో కొత్తవారితో ఒక జట్టుగా స్థిర పడ్డ దక్షిణాఫ్రికా ఏమైనా చేయగలదు.



సురేశ్ రైనా ఆడితేనే..!

భారత క్రికెట్ జట్టులో ఏడాది తర్వాత దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌తో పునరాగమనం చేసిన సురేశ్ రైనా ఇంకా తన మార్క్ ఇన్నింగ్స్ ఆడలేదు. ఆదివారం జరిగిన తొలి టీ20లో 7 బంతుల్లోనే 2 ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 15 పరుగులు చేసిన రైనా.. బుధవారం రాత్రి ముగిసిన రెండో టీ20లో 24 బంతుల్లో 5 ఫోర్ల సాయంతో 30 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. దాంతో ఇక చివరిదైన మూడో టీ20 శనివారం కేప్‌టౌన్‌లో రైనా బ్యాట్ ఝుళిపించాల్సిన అవసరం ఏర్పడింది. తన స్థానం సుస్థిరం చేసుకోవాలంటే కనీసం ఒక గుర్తుండి పోయే ఇన్నింగ్స్ రైనా నుంచి రావాల్సి ఉంది. ఒకవైపు మనీశ్ పాండే, కేదార్ జాదవ్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ లాంటి యువ బ్యాట్స్‌మెన్‌లు జట్టులో స్థానం కోసం పోటీపడుతున్న తరుణంలో రైనా ఫామ్‌ని నిరూపించుకోలేకపోతే మరో ఛాన్స్ ఇచ్చేందుకు సెలక్టర్లు మొగ్గు చూపకపోవచ్చు.

రేపటి మ్యాచ్‌లో రైనా ఒక మంచి ఇన్నింగ్స్ ఆడితేనే.. మార్చి 6 నుంచి 18 వరకు శ్రీలంకలో జరగనున్న ముక్కోణపు టీ20 సిరీస్‌కి అతడ్ని ఎంపిక చేయాలని సెలక్టర్లు భావిస్తున్నారట. ఈ వారం చివర్లో సెలక్టర్లు జట్టుని ప్రకటించనున్నారు. సఫారీ పిచ్‌లపై కాసేపు క్రీజులో కుదురుకోగలిగితే, అటు తర్వాత భారీ షాట్లు ఆడే అవకాశం ఉంటుందని మనీశ్ పాండే, మహేంద్రసింగ్ ధోనీ నిరూపించారు. దీన్ని ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చే రైనా ఉపయోగించుకుని బ్యాట్‌తో మెరవాలి. సఫారీలతో చివరి మ్యాచ్‌లో రైనా రాణిస్తే కనుక అతనికి మరికొన్ని మ్యాచ్‌ల వరకూ ఎటువంటి ఇబ్బంది ఉండదు.

జట్లు – భారత్ : విరాట్ కోహ్లీ (సారథి), శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, సురేశ్ రైనా, మనీశ్ పాండే, దినేశ్ కార్తీక్, ఎంఎస్ ధోనీ, హార్దిక్ పాండ్య, యజువేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్, భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ కుమార్, జయదేవ్ ఉనద్కత్, శార్దూల్ ఠాకూర్.

దక్షిణాఫ్రికా : జేపీ డుమిని (సారథి), బెహార్డిన్, జూనియర్ డాలా, రీజా హెండ్రిక్స్, క్రిస్టియాన్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్, క్రిస్ మోరిస్, డేన్ ప్యాటర్‌సన్, ఆరోన్ ఫాంగిసో, ఫెలుక్‌వాయో, షంషి, జేజే స్మట్స్

ఈ రోజు రాత్రి 9:30 గంటలకు మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం.

క్రికెట్ బతకాలంటే టీ20లు కావాల్సిందే : దాదా

హర్మన్‌ప్రీత్‌లా భారీ సిక్సర్లు బాదగల వారున్నారా?



కోయంబత్తూరు : టీ20 టోర్నీలు లేకుండా ఒక ఆటగా క్రికెట్ మనలేదని టీమిండియా మాజీ సారథి సౌరభ్ గంగూలీ అన్నారు. వేర్వేరు ఫార్మాట్లు, విశ్రాంతి లేకుండా ఆటగాళ్లు క్రికెట్ ఆడటం గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు దాదా సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగానే క్రికెట్‌కు టీ20లు కచ్చితంగా కావాల్సిందే. టీ20లు లేకుండా క్రికెట్ మనుగడ సాగించలేదు అని అన్నారు. టీమిండియాకు సఫారీ పర్యటన అద్భుతంగా సాగిందని దక్షిణాఫ్రికాలో భారత ప్రదర్శన ఎలా ఉందన్న ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వన్డేల్లో కోహ్లీసేన చాలా బాగా ఆడిందని ప్రశంసించారు. శనివారం జరిగే టీ20 మ్యాచ్‌లో భారత్ గెలుస్తుందని ఆశిస్తున్నా అని పేర్కొన్నారు. అప్పటికీ ఇప్పటికీ ఆటగాళ్ల ఎంపిక ప్రక్రియ ఎలా ఉందన్న ప్రశ్నకు ఎప్పటిలాగే పారదర్శకంగా ఉందని సమాధానమిచ్చారు. భారత ఎంపిక ప్రక్రియ అత్యుత్తమ విధానం అని గంగూలీ పేర్కొన్నారు. కోచ్‌లను తొలగించడం, పదవీ కాలం తక్కువ చేయడం గురించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలా జరగబోదని ఆశిస్తున్నట్టు గంగూలీ చెప్పారు. చాలా మంది యువ ఆటగాళ్లను దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. భారత్ తరఫున మనీశ్ పాండే, హార్దిక్ పాండ్య లాంటి యువ ఆటగాళ్లు ఆడుతున్నారు. వారు వీరేంద్ర సెహ్వాగ్, హర్భజన్ సింగ్‌లా స్టార్లుగా ఎదిగేందుకు తగినంత సమయం ఇవ్వాలి. వీరూ, భజ్జీ కాలంతో పాటు ఎదిగారు. యువకులూ ఇలాగే అవుతారు అని దాదా అన్నారు. ధోనీ గురించి మాట్లాడుతూ ధోనీ వన్డేలు, టీ20ల్లో చక్కగా ఆడుతున్నాడు. మనం అతడిని తక్కువ చేయలేం. అతడు దేశానికి చేసిన సేవలను కచ్చితంగా గౌరవించాలి. అయితే మరొకరూ ఎదిగేందుకు అవకాశం ఇవ్వాలి అని అన్నారు. భారత మహిళల, పురుషుల క్రికెట్ జట్లను పోలుస్తూ పురుషులు కాస్త మెరుగ్గా ఉన్నారు అని పేర్కొన్నారు. క్రికెట్‌లో మహిళలు అద్భుతంగా రాణిస్తున్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్ కన్నా భారీ సిక్సర్లు బాదగల వారిని మీరు చూపించగలరా? అయితే పురుషులు ఇంకా మెరుగ్గా ఉన్నారు అని దాదా అభిప్రాయపడ్డారు.

విరాట్ కోహ్లీకి విశ్రాంతి?



ముంబై : వచ్చే నెలలో శ్రీలంకలో జరగనున్న ముక్కోణపు సిరీస్‌లో భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ విశ్రాంతి కోరితే మాత్రం అందుకు అంగీకారం తెలిపేందుకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ సుముఖంగా ఉంది. గత కొంతకాలంగా ఆటగాళ్లు బిజీగా ఉండటంతో పలువురికి విశ్రాంతినివ్వాలని ఇప్పటికే టీమిండియా సెలక్టర్లు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు త్వరలో జరిగే సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ఒకవేళ కెప్టెన్ విరాట్ కోహ్లీ కూడా ముక్కోణపు సిరీస్‌కు దూరంగా ఉండాలనే యోచనలో ఉంటే మాత్రం అతను కూడా విశ్రాంతి తీసుకోవచ్చని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. దక్షిణాఫ్రికాతో శనివారం జరగనున్న మూడో టీ20 మ్యాచ్‌తో ఆ సిరీస్ ముగియనుండగా, ఆపై భారత్ మార్చి 6 నుంచి శ్రీలంకలో జరగనున్న ముక్కోణపు టీ20 సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ టోర్నీలో భారత్‌తో పాటు, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు ఆడనున్నాయి. అయితే ఈ ముక్కోణపు టీ20 సిరీస్ నుంచి కెప్టెన్ విరాట్ కోహ్లీ, డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ జస్ప్రీత్ బుమ్రాకి విశ్రాంతినివ్వాలని భారత సెలక్టర్లు చర్చిస్తున్నారట. గత రెండేళ్లుగా వన్డే, టీ20ల్లో మెరుగ్గా రాణిస్తూ ఈ ఏడాది ఆరంభంలో దక్షిణాఫ్రికా పర్యటనతో టెస్టుల్లోకి కూడా జస్ప్రీత్ బుమ్రా అరంగేట్రం చేశాడు. ఐపీఎల్ తర్వాత కీలకమైన ఇంగ్లండ్ పర్యటన ఉండటంతో ముందుగా బూమ్రాకి విశ్రాంతి ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. అలాగే కెప్టెన్ విరాట్ కోహ్లీ కూడా దక్షిణాఫ్రికాతో ఇప్పటికే వరుసగా మూడు టెస్టులు, ఆరు వన్డేలు, రెండు టీ20లు విరామం లేకుండా ఆడాడు. దీంతో అతడికి కూడా విశ్రాంతినిస్తే బాగుంటుందని సెలక్టర్లు ఆలోచిస్తున్నారు. అయితే కోహ్లీ విశ్రాంతి కోరిన పక్షంలోనే అందుకు సుముఖత వ్యక్తం చేసేందుకు ఎంఎస్‌కే ప్రసాద్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ సిద్ధంగా ఉన్నట్లు సదరు అధికారి తెలిపారు. ఆదివారం ముక్కోణపు సిరీస్ కోసం భారత జట్టును సెలక్టర్లు ప్రకటించనున్నారు.

అమ్మాయిలూ అదరగొట్టాలి!



కేప్‌టౌన్ : పురుషుల జట్టుకు ఏ మాత్రం తీసిపోకుండా సఫారీ గడ్డపై భారత మహిళల జట్టు రాణిస్తోంది. ఇప్పటికే మిథాలీ రాజ్ నేతృత్వంలోని మహిళల జట్టు పరిమిత ఓవర్ల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకోగా, పొట్టి ఫార్మాట్‌లోనూ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని జట్టు సిరీస్‌ను కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. మూడో టీ20 మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో ఓడిపోవడం, నాలుగో టీ20లో వరుణుడు అడ్డుపడటంతో వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత మహిళల జట్టు కైవసం చేసుకోవాలంటే కేప్‌టౌన్‌లో శనివారం జరగనున్న మ్యాచ్‌ను గెలవాల్సిందే!

గెలిస్తే వీరిది కూడా చరిత్రే..

దక్షిణాఫ్రికా మహిళల జట్టుతో శనివారం జరగనున్న ఆఖరి టీ20లో భారత జట్టు గెలిస్తే అరుదైన రికార్డును కైవసం చేసుకునే అవకాశం ఉంటుంది. సఫారీ గడ్డపై ఒకేసారి రెండు సిరీస్‌లు గెలుచుకున్న జట్టుగా రికార్డులకెక్కుతుంది. భారత మహిళల్లో వన్డే సారథి మిథాలీరాజ్ తొలి రెండు టీ20ల్లో 54, 76 పరుగులు సాధించింది. కానీ, మూడో మ్యాచ్‌లో మాత్రం డకౌట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. ఇక ఓపెనర్ శ్రుతి మంధాన కూడా మెరుగ్గానే రాణిస్తోంది. ఇప్పటికే మూడు మ్యాచ్‌లలో వరుసగా 28, 57, 37 పరుగులు సాధించింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్, మరో బ్యాట్స్ ఉమెన్ వి.కృష్ణమూర్తి కూడా మెరుగ్గానే రాణిస్తుండటంతో అదే జోరు చివరి మ్యాచ్‌లోనూ కొనసాగిస్తే తప్పక విజయం సాధించవచ్చు. మరోవైపు స్పిన్నర్ అనూజ పాటిల్, పూనమ్ యాదవ్, పూజా వస్త్రాకర్‌లు కూడా చక్కగా ఆడుతున్నారు. వెటరన్ బౌలర్ జులన్ గోస్వామి స్థానంలో జట్టులోకి వచ్చిన 18ఏళ్ల పూజా జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తుంది. ఇక పేస్‌బౌలర్ ఇస్మాయిల్ టీ20 కెరీర్‌లో తొలిసారిగా ఐదు వికెట్లు తీసి అరుదైన ఘనత సాధించింది. ఇక చివరి టీ20లోనూ సమష్టిగా రాణిస్తే వారి గెలుపును నిలువరించడం సౌతాఫ్రికాకు సాధ్యం కాదు.

'టీ 20 ర్యాంకింగ్స్‌లో తప్పిదం జరిగింది'

International Cricket Council

దుబాయ్ : ఇటీవల టీ 20 ర్యాంకింగ్స్ విడుదల చేసే క్రమంలో ముందుగా రాత పూర్వక తప్పిదం జరిగినట్లు అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) వెల్లడించింది. టీ 20 ర్యాంకింగ్స్‌లో భాగంగా ఐసీసీ అధికారి ప్రతినిధి ఒకరు రాతపూర్వక తప్పిదం చేసినట్లు పేర్కొంది. గతవారం సదరు ఐసీసీ ప్రతినిధి టీ 20 ర్యాంకింగ్స్ గురించి క్రికెట్ డాట్ కామ్ ఏయూకి వివరాలు వెల్లడిస్తూ.. ఇంగ్లండ్, న్యూజిలాండ్‌తో జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్‌లో ఆస్ట్రేలియా చివరి వరకూ ఒక మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఉంటే ఆ జట్టు కొత్తగా వరల్డ్ నంబర్ వన్‌గా అవతరిస్తుందని ప్రకటించారు. కాగా, ఇక్కడ ఆసీస్ ఒక మ్యాచ్ కూడా ఓడిపోకుండా ట్రోఫీ సాధించినా రెండో స్థానానికే పరిమితమైంది. అయితే దీనిపై బుధవారం ఐసీసీ వివరణ ఇస్తూ.. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం పాకిస్తానే టాప్ ర్యాంకులో ఉన్నట్లు తెలిపింది. ఇక్కడ ఆసీస్ 125.65 పాయింట్లతో రెండో స్థానంలో ఉండగా, పాకిస్తాన్ 125.84 పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నట్లు పేర్కొంది. అయితే ఇక్కడ రెండు జట్లు దాదాపు 126 పాయింట్లు సాధించినప్పటికీ 0.19 తేడాతో పాకిస్తాన్ ప్రథమ స్థానంలో నిలిచిందని ఐసీసీ వెబ్‌సైట్‌లో వివరణ ఇచ్చింది. అదొక రాత పూర్వక తప్పిదంగా పేర్కొంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·